తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM

22-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 292, పేజీలు : 10+4 వెల : 6.50




## రిజర్వ్ బ్యాంక్ - ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మ్యాన్ స్కీమ్

ఫిర్యాదు చేసేందుకు

**https://cms.rbi.org.in**

సందర్శించండి

## ఆర్‌బీఐ నియంత్రిత సంస్థలపై చేసే ఫిర్యాదుల పరిష్కారానికి ఏకైక సదుపాయం

ఆర్‌బీఐ ద్వారా నియంత్రించబడే బ్యాంకులు/ఎన్‌బీఎఫ్‌సీలు/క్రెడిట్ సమాచారం కంపెనీలు/చెల్లింపు వ్యవస్థలో పాల్గొనేవారి ద్వారా 30 రోజులలోగా ఫిర్యాదుల పరిష్కారం జరగకపోయినా లేదా సంతృప్తికరమైన పరిష్కారం అందకపోయినా, వారి గురించి ఆర్‌బీఐ న్యాయాధికారికి (అంబుడ్స్‌మ్యాన్‌కి) ఫిర్యాదు చేయవచ్చు

ఫిర్యాదులను https://cms.rbi.org.in పై ఆన్‌లైన్ లేదా తపాలా ద్వారా కేంద్రీకృత స్వీకరణ మరియు ప్రవర్తనం కేంద్రం, భారతీయ రిజర్వ్ బ్యాంక్, (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), చండీగఢ్ -160017 కి నివేదించండి

మినహాయింపు జాబితాలో ఉన్న వాటిపై తప్ప, అందించబడే సేవలలో లోపాల గురించి అన్ని ఫిర్యాదులు విచారించబడతాయి

ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థలో మీ ఫిర్యాదు యొక్క స్థితిని తెలుసుకోవచ్చు (https://cms.rbi.org.in)

**14448** కి కాల్ చేయండి, మరిన్ని వివరాల కొరకు.

మా యొక్క సమయాలు: జాతీయ సెలవు రోజులలో తప్ప వారంలో పని రోజులలో:

- ఉ 8:00 నుండి రా 10:00 వరకు, ఆంగ్లం మరియు హిందీ కోసం
- ఉ 9:30 నుండి సా 5:15 వరకు, 10 ప్రాంతీయ భాషల కోసం (అస్సామీ, బెంగాలి, గుజరాతి, కన్నడ, మలయాళం, మరాఠి, ఒడియా, పంజాబీ, తమిళం మరియు తెలుగు)




జనహితానికై జారీ చేయునది

భారతీయ రిజర్వ్ బ్యాంక్

RESERVE BANK OF INDIA

www.rbi.org.in

మరిన్ని వివరాల కొరకు https://rbikehtahai.rbi.org.in సందర్శించండి/

అభిప్రాయాలను తెలియజేయడానికి rbikehtahai@rbi.org.in కి వ్రాయండి



మంగళవారం ఒడిశాలో మూడు కొత్త రైళ్లను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## మత్స్యకారుల సంక్షేమంపై సర్కార్‌కు ఏదీ చిత్తశుద్ధి?

>> పాలకులకు చిత్తశుద్ధి లేకపోవటమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. గుజరాత్, కేరళ తీరాల్లో ప్రతి 30 కి.మీకు ఒక జెట్టీ ఉండటంతో మత్స్య కారుల ఉపాధికి, వేటకు సౌలభ్యం ఏర్పడిందన్నారు. మన రాష్ట్రంలో మాత్రం జెట్టీలు నిర్మిస్తాం, హార్బర్లు కట్టిస్తాం అని మాటలు మాత్రమే ఈ ప్రభుత్వం చెబుతోందన్నారు. సిఎం అధికార నివాసానికి రూ.451 కోట్లు వెచ్చించేందుకు నిధులు విడుదల చేసే ప్రభుత్వం మత్స్యకారులకు జెట్టీలు , హార్బర్లు నిర్మాణానికి మాత్రం ఆసక్తి చూపటం లేదన్నారు. రుషికొండపై నిర్మితమవుతున్న రాజమహల్ కోసం చేస్తున్న ఖర్చుతోఒక హార్బర్‌ను నిర్మించవచ్చన్నారు.. ఏడు జెట్టీలు నిర్మాణం చేయవచ్చన్నారు. ఈ ప్రభుత్వానికి మత్స్యకారుల ఉపాధి, సంక్షేమ అనేవి ప్రాధాన్యం కాదన్నారు. రుషికొండను కొట్టేసి మహల్ నిర్మించుకోవటమే ముఖ్యం అని తేటతెల్లమవుతోందన్నారు.. మత్స్య కారులకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలులో సైతం నిబంధనల పేరుతో కోతలు వేస్తున్నారని దుయ్యబట్టారు.
వలలు, డీజిల్ రాయితీలపైనా శ్రద్ధ లేదన్నారు. ఉమ్మడి ప్రభుత్వంలో, హామీలు, శంకుస్థాపనలతో సరిపుచ్చకుండా మత్స్యకారులకు ఉపాధి కల్పనపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామన్నారు. మన మత్స్యకారులు గుజరాత్, కేరళ, మహారాష్ట్ర లాంటి చోట్లకు వలసలు వెళ్లాల్సిన అవసరం లేకుండా తీర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. తీర గ్రామాల్లో విద్య,వైద్య వసతుల మెరుగుదలపైనా, మత్స్యకార కుటుంబాల్లోని మహిళలు, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిపెడతామన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో రూ. 751 కోట్ల ఆస్తులు సీజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 21:** ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ నేషనల్ హెరాల్డ్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో సోనియాగాంధీ,రాహుల్‌గాంధీని విచారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరో కీలక విషయాన్ని వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రూ.751.90 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మంగళవారం ప్రకటించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం(పిఎంఎల్‌ఏ) కింద అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌తో పాటు దాన్ని నిర్వహిస్తోన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు తాత్కాలిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ఢిల్లీ,ముంబాయి, లక్నో నగరాల్లో రూ.661.69 కోట్ల ఆస్తులను కలిగి ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని ఈడీ వెల్లడించింది. దీంతో పాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో యంగ్ ఇండియన్ రూ.90.21 కోట్లు కలిగి ఉందని తెలిపింది.మ మరోవైపు నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా,రాహుల్‌గాంధీలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్‌కుమార్ బన్సల్‌ను ఇదివరకే విచారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. కాగా, నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేషన్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. సోనియా,రాహుల్ సహా కొందరు కాంగ్రెస్ నేతలు ప్రమోటర్లుగా ఉన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ దానికి యాజమాన్య సంస్థ.

## మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం

>> రువు వద్ద పులికాట్ సరస్సు ముఖ ద్వారాన్ని పూడిక తీసి, తెరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనుకున్నామన్నారు.ఈ కార్యక్రమం వీలును బట్టి ఈ నెలాఖరులోగానీ,వచ్చే నెలలోనో చేపడతామని పేర్కొన్నారు.అనంతరం ఆయా జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు,లబ్దిదారులతో సిఎం జగన్ వర్చువల్ విధానంలోనే మాట్లాడారు. దేశంలో మత్స్యఉత్పత్తి, మార్కెటింగ్ రంగంలో రాష్ట్రాన్ని ముందంజ నిలిపేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేశారు. ఆక్వారంగంలో అద్భుతమైన ఫలితాలను సాధించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత 54 నెలల్లో మత్స్యకారుల భరోసా కింద 2,18,153 మందిమత్స్యకారులకు రూ.4,485.98 కోట్లు వ్యయం చేసామన్నారు. మత్స్యకార భరోసా కింద 1,15,618 మందికి రూ.538.01 కోట్లు,పడవలకు డీజిల్ రాయితీపై 20,514 మంది లబ్ధిదారులకు రూ.118.27కోట్లు, వేటకు వెళ్లి మృతి చెందిన 159 మంది కుటుంబాలకు రూ.15.90కోట్లు ఆర్థిక చేయూతను అందించామన్నారు. జీఎస్‌పీసీ తవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన 16,554 కుటుంబాలకు రూ.78.22 కోట్లు, ఎన్‌జీసీ తవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన 23,458 మంది కుటుంబాలకు రూ.485.56 కోట్లు,41,850 ఆక్వా రైతులకు విద్యుత్ రూ.3,250కోట్లు రాయితీపై ఇచ్చామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత సముద్రంలో వేట నిషేధ సమయంలో రూ.10వేల భృతిని ఇస్తున్నామన్నారు.దీనివలన రూ.118కోట్లు వ్యయం చేసామన్నారు.ఫిషింగ్ హార్బర్లు,ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు విస్తృతంగా ఏర్పాటు చేసామన్నారు.సముద్రంపై వేటకు వెళ్ళే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచే వలసలను అరికట్టే లక్ష్యంతో రూ.3,793 కోట్లతో ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన 10ఫిషింగ్ హార్బర్లు,6 ఫిష్‌ల్యాండింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మత్స్యకారులకు అత్యంత ప్రయోజనాన్ని కల్పించే దిశలో రూ.3000కోట్ల వ్యయంతో ఎనిమిది ఫిషింగ్ హార్బర్ల నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఆక్వా రంగంలో విప్లవాత్మక దిశలో సంస్కరణలు తీసుకుని వస్తున్నామన్నారు. మత్స్యకారుల అభివృద్ది దిశగా ముఖ్యమంత్రి తమ ప్రభుత్వం పలుసంక్షేమ కార్యక్రమాలు ప్రణాళికయుతంగా ముందుకు తీసుకుని వెళ్తుందని తెలిపారు.మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేసారు.మత్స్యకారుల ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఇప్పటికే దేశంలో గుజరాత్‌తో సమానంతరంగా ఆక్వారంగంలో మనం ముందున్నామన్నారు.విద్యా,వైద్యంతో సహా అన్ని సంక్షేమ పథకాలను మత్స్యకారులకు అందిస్తామని తెలిపారు. ఓఎన్జీసీ పైపు లైన్ నిర్మాణం వల్ల జరుగుతున్న తవ్వకాలు వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో, అంబేద్కర్ కోనసీమ జిల్లా 16,408 మంది మత్స్యకారుల కుటుంబాలకు,కాకినాడ జిల్లాలోనూ 7,050 మంది మొత్తంగా 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నామన్నారు.నెలకు రూ.11,500 చొప్పున ఈ కార్యక్రమంలో ఓఎన్జీసీతో మాట్లాడామన్నారు.వారి తరపున ఓఎన్జీసీతో మాట్లాడి 3దశల్లో రూ.323 కోట్ల నష్టపరిహారం ఇప్పటికే ఇప్పించామన్నారు.4వ విడత ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు రూ.161కోట్ల నష్ట పరిహారం ఈ ఒక్కరోజున ఇక్కడ నుండి నేరుగా వారి ఖాతాల్లోకి జమచేసే కార్యక్రమం జరుగుతుందన్నారు.ఎక్కడ మనసు ఉంటుందో అక్కడ మార్గం ఉంటుందన్నారు.మంచి చేయాలనే తపన ఉంటే దేవుడి సహకారం ఉంటుందన్నారు.40 బోట్లు కాలిపోయాయని మన దృష్టికి వచ్చే బాధితులను ఆదుకోవాలని తపన పడ్డామన్నారు.ఇన్సూరెన్స్ లేదని తెలిసినా వెంటనే మత్స్యకారుల కుటుంబాలకు మంచి జరగాలని బోటు విలువ లెక్కగట్టమని చెప్పి 80శాతం ప్రభుత్వమే ఇచ్చేటట్లుగా వెంటనే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఈ రోజే నష్ట పరిహారం తాలూకా చెక్కులు పంపిణీ చేయాలని ఆదేశించామన్నారు.ప్రతి విషయంలో మనస్సు పెట్టి అన్ని రకాలుగా మత్స్యకారులకు తోడుగా ఉండే ప్రభుత్వం మనదన్నారు. ఓఎన్జీసీ అధికారులకు మనస్ఫూర్తిగా నా తరపున,ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలియ చేస్తూ.. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలోనే మత్స్య,పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మూసుకుని పోయిన పులికాట్ సరస్సు సముద్ర ముఖ ద్వారాన్ని రూ.94.75 కోట్ల వ్యయంతో పునరుద్ధరించేందుకు సిఎం జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. తద్వారా సరస్సుకు పూర్వవైభవం తీసుకుని రావడంతో పాటు మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించనున్నట్లు తెలిపారు.ఈ రోజు ఈ పనులు ప్రారంభించాల్సి వుందన్నారు.అయితే వర్షకారణంగా ఈ కార్యక్రమాన్ని నెలాఖరు నిర్వహిస్తామన్నారు.దేశీయ మత్స్య వినియోగాన్ని తమ ప్రభుత్వం పెంచిందన్నారు. ఫిష్ ఆంధ్రా బ్రాండ్ ద్వారా ణాణ్యమైన చేపలు,రొయ్యలు అందుబాటులోకి తీసుకుని వచ్చి దేశీయ వినియోగం పెంచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వాహబ్‌లు,వాటికి అనుసంధానంగా 4వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.ఇప్పటికే 2,184 రిటైల్ దుకాణాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఆక్వా ఉత్పత్తిలో త్వరలో గుజరాత్‌ను దాటి దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తామన్నారు. పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంగళవారం జైపూర్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, సిఎం అశోక్ గెహ్లాట్

## ఫైబర్‌నెట్ కేసులో ఆస్తుల జప్తునకు ఎసిబి కోర్టు అనుమతి

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో టెరాస్టాప్ ఆస్తుల అటాచ్‌కు విజయవాడ ఎసిబి కోర్టు మంగళవారం అనుమతినిచ్చింది. మొత్తం రూ.114 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది.టెరాస్టాప్ కంపెనీ ఆస్తుల అటాచ్‌మెంట్‌కు సంబంధించి గతంలో సిఐడి వేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టు న్యాయమూర్తి హిమబిందు తీర్పు వెలవరించారు. తుమ్మల గోపిచంద్(ఏ11) ఆయన సతీమణి తుమ్మల పవనదేవి, ఆయన ఎండీగా ఉన్న టెరాసాఫ్ట్‌వేర్ లిమిటెడ్ సంస్థల ఆస్తులు, కనుమూరి కోటేశ్వరరావు(ఏ23)తో పాటు ఆయన డైరెక్టర్‌గా ఉన్న నెప్‌టాప్స్ ఫైబర్ సోల్యూషన్స్ సంస్థ ఆస్తులు జప్తు చేయాలని సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టును అభ్యర్థించింది.గుంటూరు.విశాఖపట్టణం, హైదారాబాద్‌లలో నిందితులకు చెందిన రూ.114 కోట్లు ఆస్తులను జప్తు చేయాలని విన్నవించింది.ఈ కేసుకు సంబంధించి జరిగిన విచారణలో సీఐడీ తరపున ప్రత్యేక పీపీ వాదనలు విన్పించారు.నిధుల దుర్వినియోగ ఆరోపణ 2014 నాటిది అయితే అంతకు ముందున్న ఆస్తులను ఎలా జప్తు చేస్తారని న్యాయమూర్తి హిమబిందు ప్రశ్నించారు.అందుకు స్పందనగా దుర్వినియోగం అయిన నిధుల మొత్తాన్ని విలువ చేసే ఆస్తులను జప్తు చేసే అధికారం న్యాయస్థానానికి ఉందన్నారు. ఈ అంశంపై తీర్పును వెలువరించిన న్యాయమూర్తి ఫైబర్‌నెట్ కేసులో టెరాస్టాప్ ఆస్తుల అటాచ్‌కు అనుమతిని ఇచ్చారు.

## నేడు, రేపు తెలంగాణలో పవన్ ఎన్నికల ప్రచారం

**అమరావతి, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ప్రచారానికి బుధవారం నుంచి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ శ్రీకారం చుట్టనున్నారు. వివరాలిలా ఉన్నాయి.. భాజపా పొత్తుతో తెలంగాణ ఎన్నికల్లో జనసేన పోటీచేస్తున్న సంగతి తెలిసిందే.. ఉమ్మడి అభ్యర్థుల తరపున పవన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 22, 23 తేదీల్లో పర్యటన షెడ్యూల్‌ను పార్టీ ఖరారుచేసింది.వరంగల్, కొత్తగూడెం, సూర్యాపేట, దుబ్బాకలో జరిగే ఎన్నికల ప్రచార సభల్లో పవన్ పాల్గొనున్నారు.
ఈనెల 22న మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్‌లో జరిగే సభలో ఆయన ప్రసంగిస్తారు. 23వ తేదీ ఉదయం 11 గంటలకు కొత్తగూడెం, మధ్యాహ్నం 2 గంటలకు సూర్యాపేట అనంతరం సాయంత్రం 4 గంటలకు దుబ్బాకలో జరిగే ఎన్నికల ప్రచారసభల్లో పవన్ పాల్గొంటారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:21/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 166693
2nd Prize Rs.7000/- 49084
3rd Prize Rs.3500/-
07617 16524 30080 57914 66315
66973 68639 72367 81071 97847
4th Prize Rs.200/-
0000 0244 1437 1903 3076 3095 3376
5595 6111 6760
5th Prize Rs.100/-
0921 1541 2726 3699 5156 6695 7109
7238 9133 9655
6th Prize Rs.50/-
0351 1399 2556 3385 6036 7585 8867
0353 1467 2561 3618 6115 7675 8919
0397 1648 2576 3858 6293 7678 9354
0488 1693 2662 3872 6516 7720 9397
0530 1724 2669 3956 6545 7972 9486
0601 1737 2782 4099 6701 7977 9490
0756 1754 2783 4135 6719 7989 9552
0888 1823 2909 4670 6776 8072 9666
0902 1837 2916 4705 6787 8115 9677
0947 1987 3024 4834 6838 8238 9925
1161 2193 3041 4939 6933 8294
1335 2274 3059 5237 7141 8301
1363 2276 3249 5452 7243 8666
1384 2322 3326 5707 7462 8738
1393 2479 3336 5767 7575 8824

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 213564
2nd Prize Rs.7000/- 38761
3rd Prize Rs.3500/-
13321 28351 33295 33809 39933
43687 44592 45740 52760 62386
4th Prize Rs.200/-
2411 6733 6947 7151 7699 7919 9298
9354 9494 9886
5th Prize Rs.100/-
0098 0727 1093 3720 3823 4427 6434
7672 7807 9051
6th Prize Rs.50/-
0065 1511 2649 4536 5780 7137 9229
0236 1523 2882 4550 5940 7221 9304
0286 1605 3006 4559 6111 7398 9506
0463 1767 3080 4588 6181 7631 9527
0555 1796 3299 4591 6229 7707 9634
0606 1808 3520 4646 6351 7817 9696
0748 1948 3554 4730 6509 7905 9813
0808 1995 3641 4834 6576 7997 9858
0839 2053 3693 4961 6632 8126 9961
0970 2165 3873 4991 6667 8137 9974
0985 2234 3934 5026 6811 8242
1013 2502 3967 5090 6905 8366
1210 2589 3981 5235 6932 8528
1331 2591 4058 5356 7094 8552
1446 2644 4530 5464 7124 8959

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:21/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 328475
2nd Prize Rs.7000/- 96927
3rd Prize Rs.3500/-
11140 11871 18089 31304 37605
54483 67214 71875 85958 94475
4th Prize Rs.200/-
0438 0957 2773 4690 6341 7190 7523
8248 9143 9325
5th Prize Rs.100/-
0482 1268 1874 2908 3087 3169 3658
4358 4593 9867
6th Prize Rs.50/-
0083 1861 3165 4507 5928 7612 9122
0195 1878 3197 4622 6182 7709 9146
0233 2000 3252 4663 6267 7887 9307
0251 2004 3266 4695 6270 7952 9359
0365 2028 3427 4792 6272 8005 9418
0622 2557 3490 4795 6466 8039 9450
0638 2682 3672 4881 6534 8088 9586
0653 2729 3674 5125 6565 8120 9753
0743 2735 3725 5141 6573 8439 9793
1386 2740 3744 5283 6607 8523 9850
1410 2923 3997 5547 6826 8639
1489 2935 4076 5663 6886 8797
1511 2988 4236 5705 6994 8939
1583 3057 4334 5730 7450 8955
1757 3146 4492 5876 7532 8979

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 856842
2nd Prize Rs.7000/- 57251
3rd Prize Rs.3500/-
20600 33859 34186 38501 44079
51106 61913 67892 69319 70505
4th Prize Rs.200/-
1019 1040 2762 3632 4617 4897 5527
6830 9327 9793
5th Prize Rs.100/-
0181 0857 2233 3272 4714 5312 7701
8154 8497 9851
6th Prize Rs.50/-
0332 2212 3571 4997 6102 7356 8915
0633 2234 3615 5034 6416 7392 8972
0682 2239 3624 5221 6488 7418 9178
0733 2302 3666 5298 6528 7626 9203
0861 2313 3751 5317 6610 7996 9344
1039 2412 3869 5389 6853 8196 9594
1153 2438 3933 5424 6881 8259 9651
1155 2490 4047 5437 6972 8321 9687
1246 2569 4167 5473 6979 8377 9707
1385 2664 4333 5707 7040 8512 9715
1501 2733 4376 5730 7051 8514
1559 2773 4496 5738 7076 8526
1646 3451 4548 5753 7084 8577
1941 3527 4581 5874 7124 8630
2200 3529 4929 6022 7235 8790

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:21/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 563649
2nd Prize Rs.7000/- 23051
3rd Prize Rs.3500/-
01365 05751 23691 45592 50504
51934 55463 79168 82444 99610
4th Prize Rs.200/-
1463 2430 3121 3503 3754 5233 6145
7001 7654 8784
5th Prize Rs.100/-
1890 2457 4987 5621 5702 6018 6974
8237 8646 8812
6th Prize Rs.50/-
0090 1677 2764 4681 6008 7479 9158
0250 1734 2769 4690 6300 7766 9237
0398 1750 2869 4697 6336 7806 9298
0437 1788 3173 4832 6387 7852 9312
0472 1848 3373 4983 6459 8072 9348
0481 1960 3396 5020 6485 8192 9568
0560 1981 3406 5028 6637 8197 9691
0626 2132 3890 5087 6774 8250 9704
0796 2186 3978 5210 6863 8318 9831
1058 2265 4224 5375 6941 8459 9974
1212 2321 4248 5451 6992 8466
1317 2402 4469 5537 7063 8598
1402 2494 4529 5748 7180 8702
1418 2581 4591 5749 7337 8737
1541 2753 4629 5920 7371 8751

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 187141
2nd Prize Rs.7000/- 99640
3rd Prize Rs.3500/-
01989 07046 26168 27898 29839
39559 42010 43778 55020 97661
4th Prize Rs.200/-
0557 2280 2334 3390 4229 6147 7275
7865 8358 9097
5th Prize Rs.100/-
0338 0673 1680 1976 3874 4421 5304
6047 6563 7555
6th Prize Rs.50/-
0060 1262 2377 4208 5429 7438 8834
0115 1279 2470 4380 5447 7493 8884
0174 1414 2507 4419 5521 7542 9086
0194 1441 2895 4508 5525 7601 9158
0218 1552 3130 4514 5672 7673 9276
0279 1554 3201 4542 6023 7964 9380
0323 1710 3210 4779 6052 8004 9558
0349 1742 3453 4815 6369 8041 9620
0358 1753 3500 4837 6784 8077 9718
0397 1769 3610 4867 6819 8176 9911
0548 1806 3747 5053 6893 8190
0632 1995 3760 5093 6918 8255
0767 2075 3957 5200 7047 8338
1236 2111 4110 5343 7083 8377
1251 2149 4194 5398 7122 8824

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:21/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 539186
2nd Prize Rs.7000/- 31986
3rd Prize Rs.3500/-
00771 13565 17481 26361 49396
53653 72348 74659 79146 98931
4th Prize Rs.200/-
1714 2390 4026 4159 4738 4783 6224
6669 6780 8653
5th Prize Rs.100/-
1938 2181 3938 5186 5366 5491 8028
8639 8873 8876
6th Prize Rs.50/-
0011 2292 3912 5326 7019 8410 9083
0062 2339 3914 5379 7094 8429 9093
0218 2467 4111 5601 7116 8624 9134
0402 2468 4147 5654 7195 8655 9163
0504 2511 4268 5687 7258 8696 9197
0669 2518 4401 6062 7371 8728 9288
0802 2539 4424 6143 7454 8733 9325
0872 2542 4474 6459 7463 8819 9535
0891 2840 4590 6588 7526 8836 9567
1012 2918 4638 6700 7626 8851 9877
1053 3070 4696 6743 7674 8882
1434 3376 4828 6830 7881 8894
1536 3542 4865 6888 8070 8909
2128 3559 4974 6920 8080 8939
2219 3900 5183 6995 8320 9009

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 379557
2nd Prize Rs.7000/- 54166
3rd Prize Rs.3500/-
25203 30479 30690 33906 34623
44085 50995 51121 88611 88684
4th Prize Rs.200/-
5298 5773 6025 7275 7852 8515 8824
8911 9218 9779
5th Prize Rs.100/-
0236 1490 2717 3825 4494 5656 6482
6529 8092 8477
6th Prize Rs.50/-
0043 2255 3974 5135 6558 8244 9193
0428 2368 4034 5344 6563 8377 9228
0579 2389 4056 5833 6593 8509 9339
0620 2439 4141 5850 6821 8522 9427
0828 2573 4170 5934 6890 8624 9429
0940 2728 4719 6049 6959 8666 9579
1013 2729 4746 6066 7077 8732 9582
1109 2895 4873 6080 7107 8811 9593
1131 3202 4909 6126 7220 8937 9798
1188 3363 4973 6175 7347 8974 9919
1321 3721 5015 6247 7604 9017
1392 3768 5043 6447 7625 9022
1943 3803 5061 6488 7853 9053
1997 3836 5070 6521 8034 9063
2236 3880 5090 6532 8235 9104

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:21/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 739769
2nd Prize Rs.7000/- 45738
3rd Prize Rs.3500/-
03329 03454 13959 22879 26882
32064 41339 50231 78495 84533
4th Prize Rs.200/-
0741 0780 1882 1947 3800 6783 7065
7945 8337 8453
5th Prize Rs.100/-
0412 0694 1316 1763 2231 3869 5717
6916 8863 9697
6th Prize Rs.50/-
0066 1984 3332 4713 6134 7655 8908
0148 2015 3348 4980 6153 7701 8910
0455 2066 3430 5135 6247 7708 9085
0572 2100 3485 5310 6265 7791 9088
0608 2108 3507 5354 6323 7928 9221
0763 2161 3583 5585 6346 7952 9355
0859 2207 3641 5598 6355 8119 9488
0943 2420 3881 5780 6553 8395 9507
1039 2551 3902 5929 6615 8450 9672
1083 2647 4071 5946 6774 8493 9837
1210 2851 4075 5965 6943 8511
1400 2948 4332 6024 7056 8528
1503 3012 4358 6028 7151 8628
1532 3040 4424 6076 7217 8790
1566 3206 4464 6115 7450 8832

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 265471
2nd Prize Rs.7000/- 67429
3rd Prize Rs.3500/-
04660 05043 07866 09273 14703
15324 16082 45544 49478 60004
4th Prize Rs.200/-
0365 1027 3556 4395 5568 5676 5922
6196 6303 7812
5th Prize Rs.100/-
0433 0622 0957 1332 4326 5496 6531
8517 8829 9701
6th Prize Rs.50/-
0035 1572 2573 4178 5911 7660 9240
0093 1635 2595 4282 5919 7684 9488
0143 1877 2830 4285 6159 7728 9546
0295 1892 2864 4870 6231 7839 9580
0435 1980 3024 4936 6232 7843 9645
0574 2047 3205 4950 6454 7921 9647
0652 2067 3256 4993 6474 7964 9729
0761 2118 3317 5180 6570 8257 9837
0943 2337 3358 5213 6713 8682 9855
0980 2375 3360 5250 6794 8738 9895
1175 2377 3398 5294 6796 8918
1224 2455 3541 5423 6951 8963
1322 2513 3565 5610 7127 9071
1366 2515 3836 5691 7260 9207
1524 2555 4131 5811 7367 9231

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:21/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 657557
2nd Prize Rs.7000/- 79815
3rd Prize Rs.3500/-
15236 29785 45962 47294 57490
68063 72257 85572 89365 96501
4th Prize Rs.200/-
1545 3481 3642 5196 5956 6488 6511
6801 8574 8699
5th Prize Rs.100/-
0292 1088 1842 3031 4138 5559 5739
6140 6160 6438
6th Prize Rs.50/-
0064 1930 2988 4134 5959 7570 9182
0173 1940 3228 4202 5984 7828 9482
0297 1985 3246 4229 6002 8012 9634
0415 1986 3265 4339 6311 8048 9688
0416 1989 3326 4353 6690 8126 9811
0530 1993 3461 4380 6827 8157 9824
0606 2024 3659 4567 6939 8221 9871
0961 2149 3661 4591 6941 8327 9875
1003 2161 3744 4650 6959 8604 9965
1087 2363 3838 5056 7027 8702 9976
1248 2477 4048 5144 7103 8749
1405 2611 4050 5462 7211 8763
1437 2688 4079 5616 7227 8766
1560 2820 4095 5837 7387 8807
1724 2871 4115 5935 7426 9038

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 424986
2nd Prize Rs.7000/- 12232
3rd Prize Rs.3500/-
14784 26983 35746 47127 57852
63474 73471 88523 95789 97528
4th Prize Rs.200/-
0639 1806 1937 2182 2222 4980 5269
5893 9020 9825
5th Prize Rs.100/-
1337 1472 1620 1656 3291 6421 6538
7810 7972 9235
6th Prize Rs.50/-
0002 1291 3371 4850 6095 7768 9078
0005 1306 3382 4923 6124 7829 9144
0138 1343 3443 4981 6315 7949 9229
0507 1381 3534 5005 6424 7959 9292
0608 1538 3594 5275 6456 8042 9330
0691 1650 3595 5360 6549 8052 9363
0730 1845 3612 5381 6654 8189 9418
0838 2113 3967 5450 6686 8240 9518
0936 2323 4223 5470 6786 8313 9775
1049 2548 4239 5471 7002 8442 9861
1088 2633 4257 5678 7093 8539
1184 2729 4286 5785 7100 8598
1220 2737 4452 5898 7524 8778
1230 2846 4688 5917 7544 8866
1275 3184 4751 6092 7708 9043

## వైకుంఠద్వార దర్శనంలో తప్పని కష్టాలు!

>> 25వేల టిక్కెట్లు మహాలఘుదర్శనంకోసమే దేశవిదేశాల్లోని భక్తులు ముందుగానే పొందారు. వీరితోబాటు 10వేల రూపాయలు దర్శనాలు శ్రీవాణి బ్రేక్ దర్శనాలు ముందుగానే ఆన్‌లైన్‌లో రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన జారీచేసేశారు. వీరికి మహాలఘులోనే వైకుంఠద్వార దర్శనాలు కల్పించనున్నారు.ఇప్పటికే పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి రోజుకు 27వేలమంది భక్తులకు అవకాశం కల్పించారు. ఇదేగాక రాజ్యాంగహోదాలో ఉన్న ప్రముఖులు నేరుగా వస్తేనే విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. సుప్రీంకోర్టు, రాష్ట్రాల హైకోర్టులన్యాయమూర్తులు, ఐఎఎస్,ఐపిఎస్ ఉన్నతాధికారులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,టిటిడి బోర్డు సభ్యులు ఆ రెండు రోజులు డిసెంబర్ 23,24వతేదీల్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశితో బాటు అన్ని రోజుల్లో తరలివచ్చే అవకాశం ఉంది. మిగిలిన సామాన్యభక్తులు తమయాత్రకు అనుగుణంగా ఆపదిరోజులకు సంబంధించి ఆఫ్‌లైన్‌లో రోజుకు 50వేల టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లు లెక్కన 4.25లక్షలు విడుదల చేయనున్నారు. ఈ టోకెన్లను తిరుపతిలోని 9చోట్ల వందకౌంటర్లలో భక్తులకు డిసెంబర్ 22వతేదీ నుండి నిరంతరాయంగా జారీచేస్తారు. ఈ వైకుంఠద్వార దర్శనాలకు తమిళనాడు,కర్నాటక, మహారాష్ట్ర,కేరళ రాష్ట్రాలనుండేగాక తెలుగురాష్ట్రాలనుండి కూడా భక్తులు ముందుగానే తిరుపతికి చేరుకోవాల్సిన పరిస్థితి వుంటుంది. ఇక్కడకు చేరుకున్న సామాన్యభక్తులు ఆ పదిరోజుల్లో ఏదోఒకరోజు టైమ్‌స్లాట్ టోకెన్ పొందితే తిరుపతిలోనే బసచేయకతప్పదు. దీనివల్ల సామాన్యభక్తులకు కష్టాలు ఎదురవుతాయి. ఇప్పటికే టిటిడిలో బోర్డు సభ్యులు, అధికారగణం కూడా తమతమ స్థాయిలో ఈ దర్శనాలకు సంబంధించి జాబితా సిద్ధం చేసుకున్నారు. ఆ పదిరోజులు టోకెన్, టిక్కెట్ లేని భక్తులకు ఆలయంలోపలకు చేరుకునే అవకాశం కూడా ఉండదు. మరీ ఈ టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకోలేని సామాన్య భక్తుల పరిస్థితి ఏంటనేది కూడా టిటిడి వర్గాలు ఆలోచనలో పడ్డాయి.

## స్టూడెంట్ల బాహాబాహీ

>> వర్గాలకు చెందిన ఇరువురు విద్యార్థులకు గాయాలు అయ్యాయి. ఈ వివాదం మరింత ఉద్రిక్తతకు దారి తీయడంతో ఇరు వర్గాలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు.

**ఘటనపై డిఎస్పీ సమగ్ర విచారణ**

ఒంగోలు రిమ్స్ కళాశాల మెడికల్ విద్యార్థుల ఘర్షణపై ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామిరెడ్డి సమగ్ర విచారణ చేపట్టారు. ఘర్షణకు బాధ్యులైన విద్యార్థులను పిలిపించి విచారించారు. సోదరభావంతో మెలగాల్సిన విద్యార్థులు ఘర్షణకు దిగి వీధిరౌడిల్లా వ్యవహరించడం ఏమిటంటూ విద్యార్థులను హెచ్చరించారు. ఈ వివాదానికి బాధ్యులైన విద్యార్థులపై ప్రిన్సిపాల్ వెంకటరమణ చర్యలు తీసుకున్నారు. హాస్టల్ వ్యవహారంలో ఇరువురు విద్యార్థుల మధ్య తలెత్తిన వివాదం ఉద్రిక్తలకు దారి తీయడం, విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులకు దిగడం జరిగింది. ఈ వ్యవహారంపై మరింత సమగ్ర విచారణ చేసి బాధ్యులైన విద్యార్థులపై సత్వరమే చర్యలు తీసుకొని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల కోరుతున్నారు. కళాశాల యాజమాన్యం తొలుత గట్టి చర్యలు తీసుకుని ఉంటే ఈ వ్యవహారం ఇంత వరకు దారి తీసేది కాదని వారు పేర్కొన్నారు. మరో సంవత్సర కాలం తరువాత వైద్య వృత్తి చేపట్టనున్నట్లు ఈ విద్యార్థులు ఈ దాడులకు పాల్పడి కేసులు నమోదు కావడం బాధాకరమని పలు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల మధ్య నెలకొన్న వివాదాన్ని చక్కదిద్ది తిరిగి మంచి వాతావరణాన్ని నెలకొల్పేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## 'సుప్రీం'కు సిఐడి

>> బెయిల్‌ను ఇచ్చింది.

**జడ్జిల దూషణ కేసులలో విచారణ రెండు వారాలకు వాయిదా వేసిన హైకోర్టు**

స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబుకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను విధించింది.ఈ ఆదేశాలను ఇచ్చిన న్యాయమూర్తి హిమబింధు పైన, హైకోర్టులో చంద్రబాబు కేసుల్లో ప్రతికూల ఆదేశాలు ఇచ్చిన న్యాయమూర్తిపైన తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులకు చెందిన సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలను,చిత్రాలను కొందరు పోస్టు చేసారు.వీటిపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమైంది.ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం చంద్రబాబు అరెస్ట్, రిమాండ్, బెయిల్ తిరస్కరణ అనంతరం జడ్జిలను దూషించారంటూ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

**మద్యం కేసులో విచారణ నేటికి వాయిదా**

చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్న మద్యం కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరుపై విచారణను ఈ నెల22కు వాయిదా వేసింది.ఈ కేసులో మరో నిందితునిగా చంద్రబాబు హాయంలో ఎక్సైజ్‌శాఖా మంత్రిగా ఉన్న కొల్లు రవీంద్ర ఉన్నారు.ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ కుడా బుధవారానికి వాయిదా పడింది.ఈ కేసులో చంద్రబాబు,రవీంద్రల తరపున న్యాయవాది నాగముత్తు వాదనలు విన్పించారు.ఈ కేసులో చంద్రబాబు,రవీంద్రను అన్యాయంగా ఇరికించారని ఆయన వాదనల్లో ఆరోపించారు. మద్యం కంపెనీలకు అప్పటి ప్రభుత్వ అనుమతులన్ని పారదర్శకంగా జరిగాయన్నారు.ఆ నాడు ఈ అంశాన్ని అప్పటి ప్రతిపక్షంగా ఉన్న నేటి అధికార పార్టీ ఎటువంటి అభ్యంతరం తెలపలేదని హైకోర్టుకు వివరించారు.ఈ కేసులో సీఐడీ న్యాయవాది తన వాదనలను విన్పిస్తారు.

### వారం - వర్జ్యం

తేది : 22-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
దశమి రా.11.04, పూర్వాభాద్ర
సా.6.37, వ.రా.3.40-5.11,
దు.ఉ.11.30-12.15, అనురాధ కార్తె
శుభసమయం ఉ.6.15-6.45,
రాహుకాలం మ.12.00-1.30 వరకు

### వార్తాఫలం

**మేషం :** నిర్మాణ వ్యవహారాలలో ప్రత్యక్ష పర్యవేక్షణకు ప్రాముఖ్యతనిస్తారు. ఆధిక్యం కలిగి ఉంటారు.

**వృషభం :** విదేశాలలో స్థిరపడిన ఆత్మీయ వర్గం యొక్క సహాయ సహకారాలు లభిస్తాయి.

**మిథునం :** నూతన వ్యాపారానికి ఏర్పడిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి. ముఖ్యమైన రహస్యాలు తెలుసుకుంటారు.

**కర్కాటకం :** నిరాధారమైనటువంటి పుకార్లను ఏమాత్రం నమ్మరు. ఖర్చులు అదుపులో ఉంటాయి.

**సింహం :** లక్ష్య సాధన దిశగా పట్టుదలతో ముందుకు సాగుతారు. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**కన్య :** ముఖ్యమైన విషయాలను ఇతరులకు అప్పగిస్తారు. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి అనుకూలం.

**తుల :** స్వల్పమైన ఒడిదుడుకులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి పనులను చక్కబెట్టుకోగలుగుతారు.

**వృశ్చికం :** సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. వృత్తి ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధిస్తారు.

**ధనుస్సు :** న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతారు. వస్తువుల మరమ్మత్తుల సూచన.

**మకరం :** ఇతరుల బాధ్యతను కూడా మీరే నిర్వహించవలసి వస్తుంది. వాహన యోగం.

**కుంభం :** ఎదుటివారి లోపాలను ఎత్తి చూపి, మీలోని లోపాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తారు.

**మీనం :** స్వలాభం లేకుండా ఏపనీ చేయరు. పరిస్థితులు అందుకు కారణం అవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


మహిళ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
22-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 292, పేజీలు : 10+4 వెల : 6.50

నేషనల్ హెరాల్డ్ కేసులో రూ. 751 కోట్ల ఆస్తులు సీజ్ 2లో

విభజన చట్టంలోని అంశాల అమలుపై కేంద్రం సమీక్ష 7లో

## చంద్రబాబుకు బెయిలుపై 'సుప్రీం'కు సిఐడి



**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఎపి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై సిఐడి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బెయిల్‌మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సిఐడి సుప్రీంలో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభ కోణం కేసులో చంద్రబాబు కీలక నింది తునిగా ఉన్నారు.52 రెండు రోజుల పాటు ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు.ఆయనకు హైకోర్టు పూర్తిగా ఆరోగ్య కారణాలపై నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ఈ నెల28వరకు ఇచ్చింది.ఈ క్రమంలో ఆయనకు సోమవారం ఏపీ హైకోర్టు పూర్తి స్థాయి బెయిల్ ఇచ్చింది.

చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ సందర్భంలో ఇచ్చిన షరతులు మాత్రం ఈ నెల28 వరకు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది.ఈ నెల 29 తరువాత ఆయన రాజకీయ సమావే శాలు, ర్యాలీల్లో పాల్గొన వచ్చునని తెలిపింది. ఇందుకు చంద్రబాబు అనారోగ్య కారణాలను ఆయన తరపు న్యాయవాదులు లేవనెత్తిన కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంది.ఈ క్రమంలో హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసింది. పిటిషన్‌ను భారత అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది.

**ఐఆర్ఆర్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ 23కి వాయిదా**

ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌లో అవకతవకల అభియోగాలు ఎదుర్కొంటున్న విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ ఈనెల 23కి వాయిదా పడింది.రాజధాని రింగ్‌రోడ్డు(ఐఐఆర్) కేసులో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుపై సిఐడి తీవ్ర అభియోగాలు చేసింది.దాంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈకేసులో వాదనలు విన్పించడానికి, కొన్ని డాక్యుమెంట్లు సమర్పించడానికి కొంత వ్యవధి కావాలని సిఐడి న్యాయవాదులు హైకోర్టును అభ్యర్ధించారు.

దీంతో హైకోర్టు కేసు విచారణను ఈ నెల23కి వాయిదా వేసింది. సిఐడి అభియోగించిన పలుకేసుల్లో నిందితునిగా చంద్రబాబు ఉన్నారు. స్కిల్ స్కామ్ కేసులో విజయవాడ ఏసీబీ కోర్టు ఆయన రిమాండ్ విధించింది. అనంతర పరిణామాల్లో ఆయనకు హైకోర్టు షరతులతోకూడిన మధ్యంతర బెయిల్‌ఇచ్చింది.ఈ క్రమంలో సోమవారం ఆయన హైకోర్టు సాధారణ ≫2

ఫైబర్‌నెట్ కేసులో ఆస్తుల జప్తునకు ఎసిబి కోర్టు అనుమతి 2లో

# మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం

### జీవనోపాధి కోల్పోయిన 24,458 మత్స్యకార కుటుంబాలకు రూ. 161.86 కోట్లు జమ

### రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వాహబ్‌లు, 4 వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు: సిఎం జగన్

### ప్రపంచ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం




మంగళవారం విజయవాడలో మత్స్యకారకుటుంబాలకు డిబిటి ద్వారా రూ.161.86కోట్లు జమచేసిన సిఎం. చిత్రంలో మంత్రి సీదిరి అప్పలరాజు ఉన్నారు.

**విజయవాడ, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పరిపూర్ణ సహకారం అందిస్తోందని సిఎం జగన్ స్పష్టం చేసారు.వారి జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఓఎన్జీసీ పైపులైన్ వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంనుంచి వారి ఖాతాలకు నిధులు విడుదల చేసారు.ముందుగా ఆయన ప్రపంచ మత్సకారుల దినోత్సవం సందర్భంగా సిఎం జగన్ వారికి శుభాకాంక్షలుతెలిపారు. వర్చువల్ విధానంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలోని 24,458 మంది కుటుంబాలకు రూ.161.86 కోట్లను సిఎం జగన్ విడుదల చేసారు.ఈ కార్యక్రమాన్ని సూళ్లూరుపేటలోనే జరుపుకోవాలని అనుకున్నామన్నారు. వర్షాల తాకిడి వల్ల అక్కడికి చేరుకొనే పరిస్థితి లేక పోస్ట్‌ఫోన్ చేసుకున్నాం, మనం ఇవ్వాలనుకున్న చేయాలనుకున్న ఆర్థిక సాయం ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఓఎన్జీసి పైపులైన ద్వారా నష్టపోతున్న మత్స్యకారులందరికి ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. తిరుపతిజిల్లా వాకాడు మండలం రాయద ≫2

## వివిధ దేవాలయాల్లో 59 మంది గ్రేడ్-3 ఇఒలు

### నియమిస్తున్నట్లు ప్రకటించిన దేవాదాయ మంత్రి సత్యనారాయణ

### రాష్ట్రంలో టిడిపికి భవిష్యత్తు లేదు: మంత్రి




**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో ఎపిపిఎస్సీ ద్వారా 59 మంది గ్రేడ్-3 ఈవోల నియామకం చేపట్టినట్లు ఎపి ఉపముఖ్యమంత్రి (దేవాదాయ, ధర్మాదాయ మంత్రిత్వశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఇప్పటికే వీరిలో 54 మందికి అలాట్‌మెంట్ ఇచా ్చమన్నారు.రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు లేదన్నారు.ఆ పార్టీ జనసేనతో కలిసి తమ పార్టీపై పోటీ చేసినా, గెలవలేదని స్పష్టం చేసారు.

మంగళవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి విషయంలో తమ పార్టీ ఒక నిర్దిష్ట కార్యాచరణతో పనిచేస్తుందన్నారు. రూ.549 సిజిఎఫ్ నిధులతో దేవాలయాల పునరుద్దరణ చేస్తున్నామన్నారు. కొత్త వాటిని నిర్మిస్తున్నామన్నారు.త్వరలో రాష్ట్రంలోని 8వేల దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం కింద ఆలయానికి రూ.5వేలు ఇస్తామన్నానరు.తిరుపతిలో హాథీరామ్ మఠానికి చెందిన మహాంత్ అర్జున్‌దాస్‌ను తొలిగిస్తూ ధార్మిక పరిషత్ నిర్ణయించింది.ఆయనపై 16 అభియోగాలు రుజువు అయ్యాయని తెలిపారు.త్రిమెన్ కమిటీ ఇచ్చిన నివేదిక సిఫార్సు మేరకు అర్జున్ మహాంత్‌ను తొలిగిస్తూ ధార్మిక పరిషత్ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందన్నారు.ఆయన స్థానంలో రమేష్‌నాయుడు అనే వ్యక్తిని మఠం బాధ్యులుగా నియమించామన్నారు. రాష్ట్రంలో గత మూడు నెలలుగా చోటు చేసుకున్న పరిణామాలు గమనిస్తే చంద్రబాబుకు ప్రజల్లో ఎటువంటి గుర్తింపు ఉందో తెలుస్తుందన్నారు.

అక్రమాలకు పాల్పడి, తప్పులు రుజువై జైలుకు వెళ్లిన చంద్రబాబు చివరికి ఆరోగ్యాన్ని సాకుగా పెట్టుకుని బెయిల్ పొందాడన్నారు.అనేక రోగాలున్నట్లు వైద్యులు ద్వారా ఎటువంటి వైద్య పరీక్షల నివేదికలు సృష్టించుకొన్నాడో ప్రజలందరికి తెలుసునన్నారు.

ఆయనకు బెయిలు రాగానే కొన్ని ప్రసార మాధ్యమాలు న్యాయమూర్తులు అనని వ్యాఖ్యలనురాసి, ఆయన నీతిమంతుడని నిరూపించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.ఇక టిడిపి-జనసేన నడుమ పొత్తుకుదిరినా అంతర్గతకుమ్ములాటలు ముదురుతున్నాయన్నారు.వచ్చే ఎన్నికల్లో తమ పార్టీనే గెలుస్తుందన్నారు.మళ్ళీ సీఎం జగన్‌నే అన్నారు.



## మత్స్యకారుల సంక్షేమంపై సర్కార్‌కు ఏదీ చిత్తశుద్ధి?

### ఉమ్మడి ప్రభుత్వం రాగానే ప్రణాళికాబద్ధంగా అడుగులు : పవన్

**అమరావతి, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** కడలినీ, కాయకష్టాన్ని నమ్ముకుని ఆటుపోట్లతో జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ శుభాకాంక్షలు అని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడి సంపూర్ణ ఆనందంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ఆ దిశగా అడుగులు వేస్తామన్నారు. మెరైన్ ఫిషింగ్‌కు తగ్గట్టు సుదీర్ఘ తీరం ఉన్న మన రాష్ట్రంలో, ఇన్ ల్యాండ్ ఫిషింగ్‌కు అనువుగా ఎన్నో జల వనరులు ఉన్నాయన్నారు. కానీ మన మత్స్యకారులకు తగిన జీవనోపాధి లేకపోవటంతో ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారన్నారు. మత్స్యకారుల సంక్షేమ, ఉపాధి కల్పనపై రాష్ట్ర ≫2

## గ్రామీణ రహదార్లకు మహర్దశ

### రూ. 1045 కోట్ల పిఎంజిఎస్‌వై నిధులు మంజూరు

**రాజంపేట అర్బన్, నవంబరు 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామీణ రహదారులకు మోక్షం లభించనుంది. పంచాయతిరాజ్‌శాఖ ద్వారా నిర్మించిన రోడ్లు అస్తవ్యస్థంగా మారాయి. ఈ రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖకు పంపింది. ఈ మేరకు రాష్ట్రంలో పిఎంజిఎస్‌వై ద్వారా గ్రామీణ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు మంగళవారం పంచాయతిరాజ్‌శాఖ ఇంజనీరింగ్ చీఫ్ టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. 1045 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామీణ రహదారులను నిర్మించనున్నారు. ఈనెల 15న రాష్ట్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి పరిపాలనపరమైన ఉత్తర్వులు జారీ చేయగా తాజాగా ఇంజనీరింగ్ చీఫ్ రోడ్ల పనులకు సంబంధించి టెండరు నోటిఫికేషన్‌ను ప్రకటించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో 916.22 కిలోమీటర్ల పొడవైన 115 రహదారులను నిర్మించనున్నారు. ఈ రోడ్ల నిర్మాణానికి 576.15 కోట్లు నిధులు ఖర్చు చేస్తారు.

అలాగే కడప జిల్లాలోని పాపఘ్ని నదిపై 22 కోట్ల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని పలునదులు, వంకలు, వాగులపై హైలెవల్ వంతెనలను 72 చోట్ల నిర్మించనున్నారు. ఈ బ్రిడ్జిల నిర్మాణానికి 469 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు టెండరు ఉత్తర్వులు జారీ అయ్యాయి.



## వైకుంఠద్వార దర్శనంలో తప్పని కష్టాలు!

### తిరుపతిలో 9చోట్ల ఆఫ్‌లైన్ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు

### డిసెంబరు 22నుండి మంజూరు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసంలో ఎంతో విశిష్టమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో తెరచుకునే 'వైకుంఠద్వార దర్శనాలకు' సామాన్యభక్తులకు కష్టాలు తప్పవా?!అనే విమర్శలు మొదలయ్యాయి. వైష్ణవాలయాలలో ఎంతో పవిత్రమైన ముక్తి మార్గం వైకుంఠద్వారం దర్శనం కోసం లక్షలాదిమంది సామాన్యభక్తులు విశ్వాసంతో ఆలయాలకు చేరుకుంటారు. ఆ రోజుల్లో సామాన్య భక్తులు చేరుకుంటే వారికి సౌకర్యాలు, సదుపాయాలు కల్పన తలకుమించిన భారంగానే ఉంటుంది. ఈ ఏడాది ముందుగానే తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల ఆలయంలో డిసెంబర్ 23వతేదీ నుండి 2024 జనవరి 1వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఇప్పటికే 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు 2.25 లక్షలు టిక్కెట్లు ఆన్‌లైన్‌లోవిడుదల చేయడంతో బుక్‌అయ్యాయి. రోజుకు సరా సరి ≫2

## ఒంగోలు రిమ్స్‌లో స్టూడెంట్ల బాహాబాహీ



తరగతి గదిలోనే కొట్టుకుంటున్న విద్యార్థులు

### రెండు వర్గాల మధ్య యుద్ధకాండ

### ఒకరిపై ఒకరు ఫిర్యాదు

### ఘటనపై విచారణకు అధికారులు ఆదేశం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యవిద్యార్థుల పిడిగుద్దుల యుద్ధం కొనసాగింది. తరగతి గదిలోని ఇరు వర్గాలు బాహాబాహీకి దిగి తీవ్ర స్థాయిలో వివాదానికి తెరతీశారు. దేవాలయం లాంటి తరగతి గదిలోనే వీధిరౌడిల్లా వ్యవహరించి ఘర్షణకు దిగారు. ఒక్కసారిగా చోటు చేసుకున్న ఉద్రిక్త వాతావరణంతో ఏం జరుగుతుందోనన్న భయానక వాతావరణంలో విద్యార్థులు పరుగులు తీశారు. వివరాల్లోకి వెళ్తే.. గతంలో రెండు వర్గాల మధ్య ఇదే రీతిలో ఘర్షణ చోటు చేసుకోవడంతో ప్రిన్సిపాల్ వెంకటరమణ సమగ్ర విచారణ చేసి ఒక వర్గం విద్యార్థులను హాస్టల్ నుంచి పంపించి వేశారు. మెడికల్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రెండు వర్గాలుగా విడిపోయి హాస్టల్ మెస్ విషయంలో కొంతమంది కాంట్రాక్టర్ ద్వారా నడపాలని, మరికొంత మంది విద్యార్థుల ద్వారా నడపాలని పంతానికి దిగారు. కొంతమంది మద్యం తాగి వచ్చి తరచు వివాదాలు దిగుతున్నందున ఆగష్టు నెలలో ఈ విషయంపై సమగ్ర విచారణచేసి ప్రిన్సిపాల్ కొంత మంది విద్యార్థులపై చర్యలు తీసుకోవడం జరిగింది. తరచు ఘర్షణలకు దిగుతున్న కొంత మంది మూడో సంవత్సరం విద్యార్థులను హాస్టల్ నుంచి బయటకు పంపించివేశారు. ప్రవేటు హాస్టల్‌లో ఉంటూ ఆ వర్గం విద్యార్థులు క్లాసులకు హాజరవుతూ ఉన్నారు. ప్రభుత్వ హాస్టల్‌లో లేకుండా బయటకు పంపించేందుకు కారణమైన కొంత మంది విద్యార్థులపై అక్కసు పెంచుకున్నారు.

ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్న సమయంలో సెమినార్ జరుగుతుండగా ఇద్దరు విద్యార్థులు ఒకరిపై ఒకరు హేళన చేసుకోవడం జరిగింది. ఈ విషయం మరింత ఘర్షణకు దారి తీసింది. కళాశాల అధ్యాపకులు క్లాస్ నుంచి వెళ్లిపోయిన తరువాత తరగతి గదిలోనే ఒకరిపై ఒకరు కాళ్లు చేతులతో దాడి చేసుకున్నారు. ఈవ్యవహారం ప్రిన్సిపాల్‌కుతెలియడంతో ఇరు వర్గాలను పిలిపించి చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు. ఆ గొడవలో ఇరు ≫2

ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం 5లో




అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ఆసియా ఫుట్‌బాల్ కన్ఫెడరేషన్ ప్రత్యేక అవార్డు అందుకున్న దృశ్యం

## అనంతపురం స్పోర్ట్స్ అకాడెమీకి ఎఎఫ్‌సి అవార్డు

### కౌలాలంపూర్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్న అకాడెమీ

**అనంతపురం, నవంబరు 21 ప్రభాతవార్త బ్యూరో :** రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ యొక్క అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ (ఎఎస్‌ఎ), ఆసియా ఫుట్‌బాల్ కన్ఫిడరేషన్ ద్వారా క్షేత్రస్థాయి ప్రత్యేక అవార్డు-2023ను నవంబరు 21న అందుకుంది. కౌలాలంపూర్‌లో నవంబర్ 21న నుంచి 23వ తేది వరకు జరుగుతున్న 3వ ఎఎఫ్‌సికాన్ఫరెన్స్‌లో నిర్వహించబడిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈఅవార్డును అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు అందుకున్నారు. 2000 సంవత్సరంలో అనంతపురంలో ప్రారంభమైన అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, క్షేత్రస్థాయి ఫుట్‌బాల్ అభివృద్ధిలో విశేషకృషి చేసినందుకుగాను ఉత్తమ క్షేత్రస్థాయి ప్రాజెక్టుగా ఈగుర్తింపును అందుకుంది. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలోని ఫుట్‌బాల్ ప్రోగ్రామ్‌కు ఆసియా ఫుట్‌బాల్ కన్ఫి డరేషన్ నుంచి ఉత్తమ క్షేత్రస్థాయి ఫుట్‌బాల్‌ప్రాజెక్టు కేటగిరి కింద ఈ ప్రత్యేక గుర్తింపును పొందడం చాలా సంతోషం. ఈ అవార్డు ప్రధానం చేసిన ఆసియా ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్, అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్యలకు కృతజ్ఞతలుఅని అవార్డు అందు కున్న ఏఎస్ఏ డైరెక్టర్ సాయికృష్ణ పుల్లూరు అన్నారు.

వార్త

అశ్రద్ధ చేయబడిన తోట కలుపుతో నిండినట్లే, అశ్రద్ధ చేయబడిన సామర్థ్యం వాడి నశిస్తుంది.

- ఎథెల్ ఆర్ ఏజ్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం!

భాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాట పడుతున్నారు. తమకు ఎంతటి నష్టంజరిగినా ఎవరు ఎంతగా మోసగించినా తమలోతాము కుళ్లికుళ్లి మనసులోనే బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారేతప్ప తమను దగా చేసినవారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ ఖర్మకు తామే బాధపడుతూ మౌనరోదనతో ఇంటిమొఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలుతెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అంతేకాదు ఓట్లకోసం తమ దగ్గరికి వస్తున్న వివిధ పార్టీల నాయకులను నిలదీస్తున్నారు. గతంలో ఈ సంప్రదాయం కొంతవరకుఉన్నా ఇప్పుడు పెరిగిందనేచెప్పొచ్చు. ప్రచారాలకు వస్తున్న నాయకులను కొన్ని గ్రామాల్లో నిలదీస్తున్నారు. గతఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రస్తావించి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నిస్తున్నారు. సమస్యల ఊబిలో కూరుకుపోతున్న రైతన్నల నుండి నేతలు నిరసనలు ఎదుర్కొంటున్నారు. ఆరుగాలం అష్టకష్టాలుపడి పండించి తెచ్చినపంటలను అమ్ముకోవడంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. దేశవ్యాప్తంగా చూసినా అధికశాతం మార్కెట్‌యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యంపొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. అందుకే విత్తేదగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. ఇప్పుడు తెలంగాణలో రబీసీజన్ ఆరంభంకాబోతున్నది. పంటకు విత్తనాలు మూలం. యేటా ఎందరో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. మరోకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని, పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటల వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నా ఈ నకిలీవిత్తనాలవ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితిలో లేరు. యేడాదియేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారం దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. రైతుల అవసరాలను, డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని ఈ నకిలీవిత్తనాలు భారీఎత్తున సరఫరాచేస్తున్నారు. ప్రతియేడాది సీజన్ ఆరంభంలో అధికారులు చేస్తున్న దాడుల్లో వేలాదికోట్ల రూపాయలువిలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. కేంద్రప్రభుత్వం అనుమతి లేకుండా పర్యావరణానికివిఘాతం కలిగించే హెర్బిసైట్ టాలరెంట్ (హెచ్‌టి)విత్తనాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. ఈ విత్తనాలు విత్తిన రైతు లు కలుపును నియంత్రించేందుకు గ్లైఫోసెట్ అనేఅత్యంత విషపూరిత రసాయనాన్నిపిచికారీ చేస్తారు. ఇది చల్లిన ప్రాంతంలో హెచ్‌టి పత్తి మొక్కలు తప్ప మిగతా అన్నిమొక్కలు చనిపోతాయి. ఈ రసాయనాన్ని వాడితే పర్యావరణం దెబ్బతిని మానవజీవనానికి విఘాతం కలుగుతుందనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం ఈ విత్తనాలను అనుమ తించడం లేదు. అయినా లేబుళ్లను మార్చి రకరకాల పేర్లతో కొన్ని ప్రైవేట్ కంపెనీలు రైతులకు అమ్ముకుంటున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీవిత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులులాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా కోట్లాది రూపాయల విలువైన కూరగాయల విత్తనాలు ఇతరరాష్ట్రాల నుంచి తెలుగురాష్ట్రాలకు తెప్పించుకొని అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు ఇవ్వకుండా ఆధారాలులేకుండా చూసుకుంటున్నారు. ఈ వ్యాపారం ఇక్కడా అక్కడాఅనికాదు. తెలుగురాష్ట్రాల్లో బాహాటంగా జరుగుతున్నా అధికారులకు స్పష్టంగాతెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రబీ సీజన్‌కు సంబంధించిన సాగు ప్రారంభం కావడంతో పెద్దఎత్తున ఈ నకిలీ, నాసిరకం విత్తనాలు చేరుకున్నట్లు సమాచారం. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈ నకిలీవ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అసలు ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయ అధికారులన్నా పాలకులు చేస్తున్న హెచ్చరికలన్నా ఆ వ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నా లోపభూయిష్టమైన విత్తన చట్టమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఆ చట్టం రైతుల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని, దానిస్థానంలో పటిష్టమైన కొత్తచట్టం తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. విదేశాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసం చేసిన దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగా చైనా లాంటి దేశాల్లో నకిలీ విత్తనాలు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయిన వారిసంఖ్య తక్కువేమీ కాదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. వారికున్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన అవసరం ఉంది.



గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశలేనివాడు మనిషిగా మనలేడు.

పింట్రో



చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం.

స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## దిగజారుతున్న రాజకీయాలు!

**తెలంగాణ** ఎన్నికల తీరుతెన్నులు ఈ రోజుల్లో చూస్తుంటే రాజకీయాలు ఇంత దిగజారిపోతాయని ఊహించలేదు. ఎవరు ఏపార్టీనుండి ఎప్పుడు బయటికిపోతారో, ఎప్పుడు ఇతర పార్టీలో రాత్రికిరాత్రి చేరతారో అంతా రాజకీయ మాయలాగుంది. ఏ పార్టీకి నైతిక, రాజకీయ విలువలు లేవు. అంతా వ్యాపారం. పదవీ వ్యామోహం, మోసపూరిత ఆలోచనలు అధికార పార్టీవారు నయానా భయానా అధికార అండదండలతో అందరిని దగ్గరికి రప్పించుకుంటుంది. ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే పదవి తప్పకుండా ఇస్తామని ఆశలు పెడుతూ ఇతర పార్టీ వారిని ఆకర్షిస్తుంది. ఇకపోతే ప్రజలు కూడా తెలివి మీరి డబ్బుకు దాసోహం. రాజకీయ సమావేశాలు ఎక్కడ చూసినా విపరీత జనం. అన్ని పార్టీల వారికి అంతులేని జనం. ప్రజలు కండువాలు మార్చి దినసరి డబ్బుతో అందరిని తృప్తి పరుస్తున్నారు. రోజు కూలి కంటే ఎక్కువ డబ్బు వస్తుందని ప్రజలు విపరీతంగా సమావేశాలకు హాజరవుతున్నారు. డబ్బు, ఉచిత భోజనం, మద్యం. ఇంకా ఏమి కావాలి? గొప్ప అవకాశం ప్రజలకు. మరి పోలీసు వారు పట్టుకునే డబ్బు, మద్యం ఎవరిది? ఎక్కడి నుండి వచ్చింది. కేవలం ఎన్నికలకు సంబంధం లేని డబ్బును, నగలను పట్టుకొని ఘనకార్యం సాధించినట్లు ఎన్నికల సంఘం ప్రగల్భాలు.

**-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా**

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

ప్రతీ నెలా మూడో శుక్రవారం ఆర్టీఐడేగా పరిగణించి, దరఖాస్తులను అప్పీళ్లను సత్వరమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నట్టు ఆంధ్రప్రదేశ్ సమాచారం కమిషనర్ ఇటీవల మీడియాతో చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సమాచార హక్కు చట్టం అమలు అవుతున్నదీ లేనిదీ అలాగే ఆర్టీఐ డే సెక్షన్ 4(1)బి అమలు, మొదలగు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు ఇబ్బడి ముబ్బడిగా ఆకస్మిక తనిఖీలు జరపాలి.

**-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా**

## పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి

**నేటి** విద్యార్థిలోకం పుస్తక పఠనంపై నిర్లక్ష్యం వహిస్తోంది. పుస్తక పఠనం వల్ల ఎన్నోతెలియని విషయాలు తెలుస్తాయి. ప్రతీ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ గ్రంథాలయాలు విధిగా ఉండాలి. ఒక పీరియడ్ పుస్తక పఠనపీరియడ్‌గా ఉండాలి. విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలుచదువుకొనేలా ఉపాధ్యాయులు చూడాలి.

**- వి.కనకమ్మ, విశాఖపట్నం**

## వాట్సాప్ గ్రూపుల ప్రయోజనం

**జాతి,** మత విభేదాలు, ప్రాంతీయాభిమానాలు విస్మరించి అందరూ ఒకే మానవజాతికి చెందినవారమని, అందరూ భారతీయులని భావించాలనే ప్రబోధాలు సర్వత్రా వినబడతాయి. నాయకులు వేదికపై ఉపన్యాసాలు ఇస్తూనే ఉంటారు. సంకుచిత భావాలు ఉండరాదని వాట్సాప్ గ్రూపులలో కులమత సంఘాలు, రాజకీయ పార్టీల సంఘాలు పుట్టడం మంచి శుభపరిణామమే! జాతి సమైక్యతను కోరేవారు ఈ గ్రూపులలో ఉన్నారు. అయితే తమ అభివృద్ధికి పాటుపడినట్లే తమ వాట్సాప్ గ్రూపు అభివృద్ధికి కూడా అన్ని విధాలా కృషి చేయాలి. అప్పుడే మంచి ఫలితాలను చూడగలం. సమాజంలో జరిగే అన్ని మంచి విషయాలనుగ్రూపులోని వారందరికీ తెలియచేసి, సభ్యులను చైతన్యపరచాలి. ఈవాట్సాప్ గ్రూపులద్వారా ఇతరులతోవిరోధం పెట్టుకోకుండా స్నేహాన్ని పెంపొందించుకోవడం ఎంతో అవసరం.

**-కాయల నాగేంద్ర, హైదరాబాద్**

## కాంగ్రెస్ సత్తా చాటేనా?

**ఇప్పుడే** కాదు గతంలోనూ కాంగ్రెస్‌పార్టీ అపజయాలను చవిచూసింది. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ఎన్నికలలో అయితే మరింత దారుణ పరాజయాన్ని ఎదుర్కొంది. అయితే ఈ పరాజయం ఉత్తరభారతంలోనే కావటం గమనార్హం. దక్షిణ భారతంలో మాత్రం ఘన విజయం సాధించి అందరిని విస్మయానికి గరి చేసింది. తెలుగు ప్రజల ఆదరాభిమానాలతో 42/42 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది కాంగ్రెస్‌పార్టీ. 1980లో జరిగిన ఎన్నికలలో మరోసారి తెలుగుప్రజల ప్రేమాభినాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగింది. 1991 తర్వాత ఎన్నికలలో గెలిచిఅధికారాన్ని అందుకోలేకపోయినా అత్యధికలోక్‌సభ స్థానాలను గెలుచుకుని తెలుగునాట తనకు తిరుగులేదని నిరూపించుకుంది. అలానే ఈ మధ్య కర్ణాటక శాసనసభ ఎన్నికలలో అద్భుత విజయాన్ని అందుకుంది. తమకు మంచిచేసినవారిని ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని ఫలితాలు రుజువు చేస్తున్నాయి.

**-మిథునం, హైదరాబాద్**

## సింహం నవ్వుతుంది

తమ నాయకుడు సింహం అని సింహంలా బతుకుతున్నారని, సింహాన్ని ఎవరూ ఏమీ చేయలేరని, సింహంతో పోలుస్తూ మాట్లాడుతుంటారు. సింహం ఒక జంతువు. అడవిలో ఉండేది. క్రూరమైనది. జాలి, దయ, లేనిది. జింకలు, దుప్పిలు, గుర్రాలను చంపి తినేది. మనుషులని ఒక జంతువులా అదీ క్రూర జంతువుతో పోల్చడమేంటి? అంతకన్నా తమ నాయకుడు హుందాగా, ఎవరికి తలవంచకుండా గొప్పగా బతుకుతున్నారని అంటే బావుంటుంది.

**-బి.పెంటయ్య, హైదరాబాద్**

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ప్రధాన పార్టీలకు గల్ఫ్ గుబులు!

**గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్‌ఎస్‌కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది. ఎవరిని వరిస్తుందో చూడాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమీలేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. గల్ఫ్‌బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఆయా నియోజకవర్గాలలో సంబంధిత అభ్యర్థులు సైతం గల్ఫ్ బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు.**



రామ కిష్టయ్య సంగనభట్ల

గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ ప్రవాసి కార్మికులు, గత పదేళ్లలో గల్ఫ్ నుంచి తిరిగి వచ్చి గ్రామాలలో నివసిస్తున్న మరో 15 లక్షల మంది గల్ఫ్ రిటనీలు, వారి కుటుంబ సభ్యులు నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభావం చూపనున్నారు. ఒక ప్రవాసికి తన కుటుంబంలో ముగ్గురు, నలుగురు సభ్యులు ఉంటారనుకుంటే ఒక కోటి గల్ఫ్ ఓటు బ్యాంకు ఉన్నట్లే. ప్రధాన పార్టీల గెలుపు, ఓటములను ప్రభావితం చేయగలిగిన పరిస్థితి. తమ హక్కులు, సంక్షేమం కోసం గల్ఫ్‌కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై చేస్తున్న పోరాటం ఇప్పుడు రాజకీయ మార్గాన్ని ఎంచుకున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్, అధికారం కోసం అర్రులు చాస్తూ వేచి ఉన్న కాంగ్రెస్‌పార్టీలకు ఈ ఎన్నికల్లో గల్ఫ్ గండం పొంచి ఉంది. 1980 దశకంలో ఢిల్లీ కేంద్రంగా గల్ఫ్ గురించి తనకు ఎదురైన చేదు అనుభవాలను మరిచిపోలేని కెసిఆర్ గల్ఫ్ కార్మికుల అంశంపై కోపం, పగ పెంచుకున్నట్లు ఆయన సమకాలీకులు చెబుతుంటారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తానని మాట తప్పడం, గల్ఫ్‌బోర్డు, ఎన్నారై పాలసీ అంశాన్ని మూలకు పడేయడం ఉత్తర తెలంగాణలో బిఆర్‌ఎస్‌ను ఆత్మరక్షణలోకి నెట్టివేసింది. తమ అభ్యర్థులను ఎలాగైనా గట్టెక్కించేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ఇటీవల డిచ్‌పల్లి సభలో తెల్లరేషన్ కార్డుదారులకు ఇవ్వనున్న రూ. 5లక్షల బీమా పథకాన్ని గల్ఫ్ కార్మికులకు కూడా వర్తింపచేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారు. భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తూ, దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న గల్ఫ్ కార్మికులు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా తమ గల్ఫ్ సంఘాల నేతలను ప్రత్యక్ష రాజకీయాల్లోకి దించారు. సిరిసిల్ల నుంచి గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షులు దొనికెని క్రిష్ణ ఇండిపెండెంట్‌గా టీవీ రిమోట్ గుర్తుతో మంత్రి కెటిఆర్‌తో తలపడుతున్నారు. నేతాజీ స్థాపించిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ టికెట్లపై సింహం





గుర్తుతో నాలుగు నియోజకవర్గాల్లో గల్ఫ్ లీడర్స్ రంగంలో ఉన్నారు. గల్ఫ్ జెఎసి ఛైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ (వేములవాడ) గల్ఫ్ కార్మికులు, చెరుకు రైతులు, బీడీ కార్మికుల ఉమ్మడి అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్‌రావు (కోరుట్ల), ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల (నిర్మల్), గల్ఫ్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి బూత్కూరి కాంత (ధర్మపురి) నుంచి పోటీలో ఉన్నారు. ఐదు స్థానాల్లో పోటీలో ఉన్న గల్ఫ్ సంఘాల నాయకులకు ఓటు వేసి గెలిపించాలని సౌదీ అరేబియా, యూఏఈ (దుబాయి), ఒమాన్ (మస్కట్), కువైట్, ఖతార్, బహరేన్, ఆరు అరబ్ దేశాలతో పాటు సింగపూర్, మలేసియా తదితర దేశాల నుంచి గ్రామాలలోని తమ కుటుంబ సభ్యులకు పెద్దఎత్తున వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, జూమ్, బోటిమ్, ఐఎంఓ లాంటి యాప్‌లతో ఆడియో, వీడియో, కాల్స్ చేస్తున్నారు. రాజకీయ యుద్ధానికి స్మార్ట్‌ఫోన్లు ఆయుధాలుగా మారాయి. గల్ఫ్‌దేశాలలో నివసిస్తున్న వారు, గల్ఫ్ రిటనీలు కలిసి విలేజ్ డయాస్పోరా (గ్రామ ప్రవాసి) వాట్సాప్ గ్రూపుల ద్వారా రాజకీయంగా సంఘటితమవుతున్నారు. వివిధ దేశాలలో నివసిస్తున్న వలస కార్మికులు ప్రత్యక్షంగా ఒకరినొకరు కలుసుకోవడం వీలు కానందున వాట్సాప్ గ్రూపులను రాజకీయ వేదికలుగా ఉపయోగించుకుంటున్నారు. గల్ఫ్ వలసలు అధికంగా ఉన్న ముథోల్, ఖానాపూర్ (ఎస్టీ) చొప్పదండి (ఎస్సీ) బాల్కొండ, ఆర్మూర్, జగిత్యాల, ఎల్లారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్‌లతోపాటు గల్ఫ్ వలసలు ఒక మోస్తరుగా ఉన్న ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూరు (ఎస్సీ), నిజామాబాద్ అర్బన్, బోధన్, పెద్దపల్లి, దేవరకద్ర, మక్తల్, మెదక్, సిద్ధిపేట, దుబ్బాక, నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, పరిగిలలో గల్ఫ్ ఓటుబ్యాంకు ఎవరి వైపు మొగ్గుచూపుతుంది అనే చర్చ నడుస్తోంది. ఈ నియోజకవర్గాల్లో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో లేనందున గల్ఫ్ సంఘాలు ఎలాంటి పిలుపు ఇస్తారో అని కాంగ్రెస్, బిజెపిలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్‌ఎస్‌కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది. ఎవరిని వరిస్తుందో చూడాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమీ లేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఆయా నియోజకవర్గాలలో సంబంధిత అభ్యర్థులు సైతం గల్ఫ్ బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. ●

# 'సోషల్ ఫార్మసీ'ని అభివృద్ధి చేయాలి..



డాక్టర్ రాపోలు సత్యనారాయణ

చికిత్సా బృందంలో మెడికల్ ప్రాక్టిషనర్‌లకు యోగ్యులైన సహచరులు ఫార్మసిస్ట్‌లు. అవసరమైన ఔషధాలు సమకూర్చి, ఔషధాలకు సంబంధించిన సమగ్ర సమాచారం అందించేది ఫార్మసిస్ట్‌లు. ముడి ద్రవ్యాలు మొదలుకొని వితరణ వరకు ఉత్పత్తి అన్ని దశలు, నిలువ విధానం, ఔషధాల నాణ్యత, పనితనం, మోతాదు ప్రమాణం, పార్శ్వ ప్రభావాలు, పరస్పర చర్యలు వంటి అనేక విషయాలలో వారు విజ్ఞానం కలిగి ఉంటారు. ఔషధ చికిత్సలో తప్పులు దొర్లితే దుష్పరిణామాలు వాటిల్లి, రోగికి హాని జరగవచ్చు. రోగి భద్రతయే చికిత్స బృందానికి ప్రథమ ప్రాధాన్యత. 50 శాతం రోగులు మందులను ప్రిస్క్రిప్షన్‌లో రాసినట్లు వాడుకోరు. 60 శాతం మంది చెప్పిన సూచనలను తప్పుగా అర్థం చేసుకొంటున్నారు. వైద్యశాలలో 50 శాతం ఔషధ చికిత్స తప్పిదాలు రోగులు తాము ఇంతకుముందు వాడుతున్న మందుల వివరాలు తెలుపనందున జరుగుతున్నాయి. ప్రిస్క్రిప్షన్‌ను సమీక్ష చేయడం ద్వారా 66 శాతం చికిత్సాపరమైన దోషాలు తగ్గినట్లు జర్నల్ ఆఫ్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (2003) తెలిపింది. ఔషధ దుష్పరిణామాలు, ఔషధ అంతచర్యలు గణనీయంగా తగ్గినట్లు బ్రిటిష్ జర్నల్ ఆఫ్ క్లినికల్ ఫార్మకాలజీ (201న) రాసింది. ఔషధ చికిత్సను సమన్వయం చేసినందువల్ల వ్యత్యాసాలను 84 శాతం సవరించగలిగినట్లు అమెరికన్ జర్నల్ ఆఫ్ హెల్త్ సిస్టమ్ ఫార్మసీ ( 2007) నివేదించింది. ఔషధ చికిత్స నిర్వహణ వల్ల ఔషధ అనుపాలన, చికిత్సా ఫలితాలు మెరుగుపడినట్లు జర్నల్ ఆఫ్ మానేజ్డ్ కేర్ అండ్ స్పెషాలిటీ (2019) గుర్తించింది. సహయోగిత్వ ఆరోగ్య రక్షణ బృందాల వల్ల ఔషధీయ తప్పిదాలు తగ్గి, చికిత్సా ఫలితాలు మెరుగుపడ్డాయని జర్నల్ ఆఫ్ ఇంటర్ ప్రొఫెషనల్ కేర్ (2013) చెప్పింది. ఇదంతా ఫార్మసిస్ట్ పరిధిలోని వ్యవహారం. రోగి భద్రత దృష్ట్యా అంతర్జాతీయంగా ఫార్మస్యూటికల్ కేర్‌కు ప్రాధాన్యత పెరిగింది. మనదేశంలో ఆరోగ్యరంగ వ్యవస్థలు ఫార్మసిస్ట్‌ల విస్తృత పరిజ్ఞానాన్ని వినియోగించుకోకుండా ఔషధాలు సమకూర్చే వరకు పరిమితం చేస్తున్నాయి. విషాదం ఏమిటంటే అది కూడా చాలా వరకు అనర్హుల చేతిలో జరుగుతున్నది. అందువల్ల రోగులకు జరుగుతున్న నష్టం అపారం. అందుకే ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఎ) 62వ జాతీయ ఫార్మసీ సప్తాహం సందర్భంగా ' జాయిన్ ఫార్మసిస్ట్స్ టు ఎన్స్యూర్ పేషంట్ సేఫ్టీ' అనే నినాదాన్ని ఎంపిక చేసింది. ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ దేశంలోని ఫార్మసిస్ట్‌లు అందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ. ఐపిఎ 1939లో ఏర్పాటు అయింది. ఫార్మ




సిస్ట్‌ల పక్షాన ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నది. సరైన మార్గదర్శనం చేస్తున్నది. వ్యవస్థలకు అవగాహన కల్పిస్తున్నది. ప్రజలను చైతన్యం చేస్తున్నది. ప్రభుత్వం 1940లో డ్రగ్స్ చట్టం, 1948లో ఫార్మసీ చట్టం తెచ్చింది. డ్రగ్స్ చట్టం ప్రకారం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఫార్మసీ చట్టం ప్రకారం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడ్డాయి. దేశంలో ఫార్మసిస్ట్‌ల సంఖ్య చాలినంత లేనందువల్ల వృత్తి చాలా వరకు అన్యాక్రాంతం అయింది. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) ఫార్మసిస్ట్‌ల సంఖ్య పెంచటమే పరిష్కారమని భావించింది. ఆ దిశగా కృషి చేసి సఫలీకృతం అయింది. ఫార్మసీ కళాశాలు నెలకొల్పడానికి అనుమతులు ఇచ్చి ప్రోత్సహించింది. ఇప్పుడు పరిశ్రమకు కావలసిన బి ఫార్మ్, ఎం ఫార్మ్ పట్టభద్రులు లభిస్తున్నారు. కమ్యూనిటీ ఫార్మసీ (మెడికల్ షాప్స్) వైపు ఉన్న విద్యార్హతలు ఉన్నవారు అంతగా ఆసక్తి కనపరచనందున డి ఫార్మ్‌ను కొనసాగిస్తున్నది. హాస్పిటల్ ఫార్మసీ సేవల ప్రమాణాలు పెంచడానికి ఫార్మ్ డి కోర్సు ప్రారంభించింది. ప్రభుత్వ అధినేతలు, ఉన్నత అధికారుల అవగాహన రాహిత్యం, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నేషనల్ మెడికల్ కౌన్సిల్ అభిజాత్యం వల్ల ప్రజలు ఫార్మసిస్ట్‌ల సేవలను సద్వినియోగం చేసుకోలేని దుస్థితి దాపురించింది. కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల సవరణ, కొన్నింటి రద్దుకు పూనుకొన్నది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం సవరణ వల్ల మరింత సరళీకరణ జరిగి ఫార్మసీ వృత్తి పలుచబడింది. ఫార్మసీ చట్టంచేసి 75ఏళ్లు అయినా సరిగా అమలుకు నోచుకోలేదు. తాజాగా దానిని రద్దు చేయడానికి నేషనల్ ఫార్మసీ కమిషన్ బిల్ తెరమీదికి తెచ్చింది. ఫార్మసీ విద్యావంతులలో నిరుద్యోగం సమస్యగా మారింది. ఈ దశలో ఐపిఎ ఆరోగ్యరంగ నిపుణులు, ప్రభుత్వం, పౌరసమాజం పరిష్కారమార్గాలు వెతుకవలసి ఉన్నది. ముఖ్యంగా ఫార్మసిస్ట్‌లు క్రియాశీలకంగా ఉండాలి. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం అన్ని వైద్య కళాశాలలు, వైద్యశాలలో హాస్పిటల్ అండ్ క్లినికల్ ఫార్మసీ డిపార్ట్‌మెంట్స్ నెలకొల్పాలి. ఫార్మసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేసి ఔషధ వ్యవహారాలు అన్ని దాని పరిధిలో చేర్చాలి. ఔషధాలు ఉన్నా అన్ని చోట్లా ఫార్మసిస్ట్‌లను నియమించాలి. స్వయం ఉపాధి కోరుకొనే వారికి సహకరించాలి. వినియోగదారుల సంఘాలు ఔషధ వితరణ విధిగా ఫార్మసిస్ట్‌ద్వారా జరిగేటట్లు దృష్టి సారించాలి. కమ్యూనిటీ ఫార్మసీ యజమానులు అదనపు ఫార్మసిస్ట్‌లను నియమించుకొని క్లయింట్‌లకు నాణ్యమైన సేవలు అందించాలి. ఫార్మసిస్ట్‌లు స్వయంఉపాధి మార్గాలు అన్వేషించాలి. స్టార్ట్ అప్ పరిశ్రమలు పెట్టాలి. మోడల్ ఫార్మసీలు ప్రారంభించి ప్రజలకు ఔషధాల వినియోగంపై కౌన్సిలింగ్, ఆరోగ్య విద్య, వ్యాధుల గుర్తింపు, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ, వ్యాక్సినేషన్ వంటి సేవలు అందుబాటులోనికి తేవాలి. సోషియల్ ఫార్మసీవైపు ఫార్మసిస్ట్‌లు ఇంతవరకు రాలేదు. కెరీర్‌గా ఎన్నుకొనతగిన మంచి భవిష్యత్తు ఉన్నరంగంసోసియల్ ఫార్మసీ. ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించి సోషియల్ ఫార్మసిస్ట్‌లు ప్రజలమన్నన పొందగలరు. ●

# ఎన్నికల హామీలకు ఓటర్లు మొగ్గుచూపేనా?

గుర్రం రాంమోహన్ రెడ్డి

ప్రధాన రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలకు భౌతికంగా ఓట్లు పడుతాయా అన్న వేల ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన ఆకర్షణీయమైన వాగ్దానాలకు హామీలకు ఓటర్లు ఎలా మొగ్గు చూపుతారన్న భావన సహంగా అందరిలో కలుగుతోంది. నిర్దిష్టమైన, నిర్ణాయాత్మకమైన కార్యాచరణ లేకుండా ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేసేందుకే ఎన్నికల ప్రణాళికరూపొందించి ప్రచారంనిర్వహిస్తూ ప్రజలముందు ఉంచిన ప్రధాన రాజకీయ పార్టీలు తమవైపు ఓటర్లు మొగ్గు చూపుతారన్న భావనతో ఉన్నాయి. బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి ఇతర రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలు ప్రజలు ఎలా అర్థం చేసుకుంటున్నారు. అమలు అవుతాయా? ఎన్నికల్లో గెలిస్తే ఎప్పటిలాగా అమలు చేస్తారన్న ఆలోచన ప్రజల్లో నెలకొంది. ఆయా పార్టీలు ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలపట్ల ఓటర్లు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు వేల కోట్లు ఖర్చు అవుతుంది. కాగా ఈనెల 30వ తేదీ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, బిఎస్‌బి, సిపియం పార్టీలు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలకు వేలకోట్లు కావల్సివస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన కొత్త పథకాలు అమలు చేయాలంటే ఆర్థిక వనరులు ఎక్కడ నుంచి తెస్తారు? ఎలా నిధులు సమకూర్చుకుంటాయో అన్నఅంశాన్ని రాజకీయ పక్షాలు మచ్చుకైనా వెల్లడించలేదు. ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలకు బిఆర్‌యస్, ప్రభుత్వం నెలనెలా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఒక్క రైతుబంధు పథకం అమలుకోసం లక్ష కోట్లపైగా వెచ్చించింది. ఆసరా పెన్షన్ కోసం యేడాదికి దాదాపు 10వేల కోట్లుపైగా ఖర్చు చేస్తోంది. నెలనెలకు పెన్షన్ల కోసం 900 కోట్ల రూపాయలు అవసరం అవుతోంది. రైతుబీమా కోసం ప్రభుత్వం దాదాపు 600 కోట్లు ప్రిమియం చెల్లిస్తోంది. షాదీ ముబారా, కళ్యాణలక్ష్మీ, కెసిఆర్ కిట్టు పథకంకింద ఆడశిశువు పుడితేరూ.13వేలు, మగశిశువు పుడితే 12వేల రూపాయలు ప్రభుత్వంచెల్లిస్తోంది. ప్రభుత్వ నిర్వహణ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు, పథకాలు అమలు కోసం ప్రతినెలా20వేల కోట్ల నుంచి 25వేల కోట్లరూపాయలు అవసరం అవుతోంది. ఇప్పటికే రూపాయలు నాలుగు లక్షలకోట్లు అప్పులు అయ్యాయి. కాగా కొత్తగా వికలాంగులకు ఆరువేలు, పెన్షన్లు ఆసరా పెన్షన్లు కింద ఐదువేల రూపాయలు, గ్యాస్ సిలిండర్ రూ.400, రైతుబంధు పథకంకింద ఎకరానికి రూ.16వేలు, ఆరోగ్య పథకానికి రూ.15 లక్షలు ఇలా బిఆర్‌ఎస్ ఎన్నికల ప్రణాళికలో కొత్తగా ఇచ్చిన 11పథకాలు అమలు చేయాలంటే అధిక ఆర్థికభారం పడక తప్పదు. ఇప్పటికే ఎఫ్‌ఆర్‌బిఎం తెలంగాణ ప్రభుత్వం చేస్తుంది. పాత కొత్తపథకాలకు కలిపి వేలకోట్లు రూపాయలు ఖర్చుచేయాల్సి ఉంటుంది. కొత్తపథకాలు అమలు చేస్తుందా? ఓట్ల కోసం అన్ని ఓటర్లు పెదవివిరుస్తున్నారు. బిఆర్‌ఎస్ హామీల వర్షం కురిపించగా తాము ఏమన్నా తక్కువ కాదన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల





ప్రణాళికల్లో పలు హామీలు వాగ్దానాలు ఇచ్చింది. కొత్తగా ఏ ప్రభుత్వంవచ్చినా పథకాలు అమలు చేయాలంటే తలనొప్పే. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఓటర్లకు వివరిస్తున్నా ఓట్లు పడతాయా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ. 2,500, గ్యాస్ సిలిండర్ రూ.500, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకంకింద ఇంటి స్థలం ఉంటే రూ.5 లక్షలు, రైతు భరోసా, కూలీలకు యేడాదికి రూ.12వేలు, వరిపంటకు రూ.500 బోనస్, యువత కోసం కింద ప్రతివిద్యార్థికి రూ.5లక్షలు, చేయూత కింద ప్రతినెలా పెన్షన్ రూ.4000, రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కావాలంటే వేల కోట్లు అవసరం అవుతోంది. ఇవికాక మైనార్టీల సంక్షేమం కోసం రూ.4000వేల కోట్లు, బి.సి డిక్లరేషన్ ప్రకటించి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇస్తామని అదనంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. భారతీయ జనతాపార్టీ హామీల పరంపరం కురిపించింది. సిపిఐ కూడా అనేక హామీలను ఇచ్చింది. ఆచితూచి ఎన్నికల ప్రణాళికలో హామీలు వాగ్దానాలను ఆపార్టీ ఇచ్చింది. అర్హులైన పేద కుటుంబాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యవైద్యంఉచితం, కేరళ తరహాలో 13రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా పంపిణీ, పేద కుటుంబాలకు సగం ధరకు గ్యాస్ సిలెండర్లు, సొంత స్థలం ఉన్నవారికి రూ.10 లక్షలు, కనీస వేతనం రూ.26వేలు ఇస్తామని సిపిఐ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది. సిపిఎం సైతం రైతులకు, వ్యవసాయ కూలీలకు అసఘంటిత శ్రామికులకు, ఇళ్ల నిర్మాణం కోసం రైతులకు పరిహారం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వంటి పలుపథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికల్లో విజయదుంధుభి మోగించడానికి ఆయా పార్టీలు ఎన్నికల ప్రణాళికల హామీల వర్షం కురిపించాయి. కాని కింది వర్గాలను ఎలా ఆదుకుంటారు. సామాజిక సమన్యాయం ఎలా కల్పిస్తామన్న అంశాలతో భరోసా ఇవ్వలేకపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్నిట్లో వెనుకబడి బతుకుబండి లాగుతున్న సామాజిక వర్గాల ఆర్థికఅభ్యున్నతి సంక్షేమం కోసం ఏంచేస్తారో ఆయా పార్టీలు స్పష్టంగా ప్రకటించలేకపోయాయి. ఎస్సీ జాబితాలోని 50 సామాజిక వర్గాలు, బిసి జాబితాలోని 106 సామాజిక వర్గాలు, ఎస్టీ జాబితాలోని 30సామాజిక వర్గాల సంక్షేమంకోసం, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేకహామీలు ఆయా రాజకీయ పార్టీలు ఇవ్వలేదని కొన్నివర్గాలు బాహాటంగా వ్యక్తంచేస్తున్నాయి. అసంఘటిత శ్రామిక వర్గం, శ్రామిక మహిళలు, గుత్తికోయలు, కోయాలు, గొండులు, ఆదివాసీలు, రెల్లీబెండ్ల, బ్యాగరకీ, కాటికాపరులు, చిందులు, వంటి సామాజిక వర్గాల ఊసేలేదని ఆయా పార్టీలపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిరుద్యోగులకు చేయూత ఉద్యోగాలు, ఉపాధికల్పన ఎప్పటిలాగే ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారు అన్న అంశాలపై ఆయా పార్టీలకు స్పష్టత లోపించిందని ఓటర్లు ముఖ్యంగా యువ ఓటర్లు నిరసనగళం వినిపిస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలు, వాగ్దానాలకు ఓటర్లు ఎలా ప్రభావితం అవుతారు. ఏ పార్టీకి బాసటగా నిలుస్తారు. ఓటర్ల ఆలోచన మనోగతం ఎలా ఉంటుందో నిజంగా అంతుబట్టని ప్రశ్న. ఉదయం ఒకపార్టీ జెండా, మధ్యాహ్నం మరో పార్టీ జెండా, సాయంత్రం ఇంకొకపార్టీ జెండా మోస్తూ జై కొడుతున్న ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో అని ఆయా రాజకీయ పార్టీలకు వెలుగునీడలా భయం వెంటాడుతుంది.

# ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం



గాజా,నవంబరు 21 : ఉత్తర గాజాలో ఆసుపత్రులను హమాస్ తమ స్థావరాలుగా ఉపయోగించుకుంటోందని ఆరోపిస్తోన్న ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. ఈ సమయంలో సంధి గురించి హమాస్ అధిపతి స్పందించారు. ఇజ్రాయెల్ -హమాస్ మధ్య భీకర పోరు నేపథ్యంలో రెండింటి మధ్య సంధి కుదిర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి సంబంధించి త్వరలో ఒప్పందం కుదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, హమాస్ అధిపతి ఇస్మాయిల్ హనియే నుంచి వెలువడిన ప్రకటనలే ఇందుకు నిదర్శనం. అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడి జరిపిన హమాస్ మిలిటెంట్లు రెండు వందల మందికి పైగా తమచెరలో బంధించారు. వారి విడుదల కోసం ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోపక్క వారిని విడిచిపెట్టేవరకూ దాడులు ఆపమంటూ గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో సంధి ప్రయత్నాలు తుదిదశకు చేరుకుంటున్నట్లు అమెరికా వెల్లడించింది. 'గతంలో కంటే దగ్గరగా ఉన్నాం' అని ఒప్పందాన్ని ఉద్దేశించి అగ్రదేశం స్పందించింది. ఈ నేపథ్యంలోనే హమాస్ అధిపతి ఇస్మాయిల్ హనియే నుంచి కూడా ఇదే తరహా స్పందన వెలువడింది.'ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం' అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాజావైపు నుంచి హమాస్ రెండు రాకెట్లను ప్రయోగించిందని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఆ రాకెట్లను తమ రక్షణ వ్యవస్థ అడ్డుకుందని తెలిపింది. ఈక్రమంలో ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల్లో ఎయిర్ రైడ్ సైరన్లు వినిపించాయి.

## హమాస్ అధిపతి హనియే

మరోపక్క ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు.. బందీల కుటుంబాలతో మాట్లాడారు. 'బందీలను విడిపించే వరకు మేం వెనక్కితగ్గం. అది ప్రభుత్వం బాధ్యత.వారి విడుదల పవిత్రమైన, అత్యున్నత మిషన్' అని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. గాజాలో మానవతా సాయం నిమిత్తం యుద్ధంలో స్వల్ప విరామాల కోసం అంతర్జాతీయ సమాజం చేస్తోన్న ప్రయత్నాలను ఐరాసలో భారత్ స్వాగతించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ దానిని వ్యతిరేకిస్తుందని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి, శాంతియుత పరిస్థితులు నెలకొనే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చింది. అలాగే బందీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

**గాజా పాలనాబాధ్యతలు పాలస్తీనా అథారిటీకే!: బైడెన్ వ్యాఖ్య**

ఇన్నాళ్లూ గాజాస్ట్రిప్‌లో హమాస్ పాలన ఉండేది. కానీ.. యుద్ధం మొదలైన తర్వాతి నుంచి హమాస్ కథ కంచికి చేరడంతో, గాజా పరిస్థితి ఏమిటి? అనేది చర్చనీయాంశంగా మారింది. మొదట్లో.. ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్ని బట్టి చూస్తే, అదే ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంటుందేమోనని అంతా అనుకున్నారు. గతంలోనూ గాజాను పాలించిన చరిత్ర ఇజ్రాయెల్‌కు ఉంది కాబట్టి, ఈ యుద్ధం తర్వాత అది తిరిగి ఆ ప్రాంతాన్ని పాలించినా ఆశ్చర్యపోనక్కరలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే.. తమకు గాజాను పాలించే ఆసక్తి ఏమాత్రంలేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తేల్చి చెప్పారు. మరి.. అలాంటప్పుడు గాజా పాలనా పగ్గాలు ఎవరికి దక్కుతాయి? అనే మిస్టరీగా మారింది.

తాజాగా ఈ మిస్టరీకి తెరదించుతూ.. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వెస్ట్‌బ్యాంక్‌ను పాలిస్తున్న పాలస్తీనా అథారిటీనే అంతిమంగా గాజా పగ్గాలు చేపట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు. తాము శాంతి కోసం తపిస్తున్నామని.. గాజా, వెస్ట్‌బ్యాంక్‌ను ఒకే పాలన ఛత్రం కిందకు తీసుకురావాలని అన్నారు. అలా జరిగితే.. రెండు దేశాల మధ్య సమస్యకు పరిష్కారంపై ముందడుగు వేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. పాలస్తీనా అథారిటీని మరింత బలోపేతం చేయాలన్నారు. అయితే.. గాజా నుంచి పాలస్తీనా వాసుల్ని బలవంతంగా పంపించకూడదని సూచించారు. దురాక్రమణలు మళ్లీఉండకూదని.. పరోక్షంగా ఇజ్రాయెల్ ఆ ప్రాంతాన్ని ఆక్రమించకూడదని తెలిపారు. గాజాలో ఎలాంటిఅవాంతరాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు. అయితే.. బెంజిమన్ మాత్రం జోబైడెన్ వ్యాఖ్యలతో ఏకీభవించలేదు. యుద్ధం ముగించిన తర్వాత గాజాను పాలించే సామర్థ్యం పాలస్తీనా అథారిటీకి లేదని ఆయన తేల్చి చెప్పారు.



# జమిలితో అందరికీ ప్రయోజనమే

## - రామ్‌నాథ్ కోవింద్

రాయ్‌బరేలి,నవంబరు 21 : ఒకే దేశం-ఒకే ఎన్నికలతో ఆదా అయ్యే డబ్బును దేశంలో అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయొచ్చని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. దాని వల్ల అందరికీ ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలు దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశమని మాజీ రాష్ట్రపతి రామ్‌థ్ కోవింద్ అన్నారు. దేశానికి మేలు చేసే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఒకే ఎన్నికకు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో ఓప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడి యాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒకే దేశం -ఒకే ఎన్నికకు ఆయన మద్దతు తెలిపారు. ఏ పార్టీకైనా వీటితో ప్రయోజనమేనని అన్నారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీకి రామ్‌నాథ్‌కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఒకే దేశం -ఒకే ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి, దానికి నన్ను ఛైర్మన్‌గా నియమించింది. ఈ కమిటీ జమిలి ఎన్నికలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి సూచనలుచేస్తుంది. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నాం. ఏదో ఒక సమయంలో అన్ని పార్టీలు జమిలి ఎన్నికలకు మద్దతు తెలిపాయి.

ఇది దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశం. దేశ ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు ఒకేదేశం -ఒకే ఎన్నికపై అధ్య యనానికి కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరులో కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి మాజీ రాష్ట్రపతి కోవింద్ ఛైర్మన్‌గా వ్యవరిస్తుండగా .. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాంనబీ అజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైరనమన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్ సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ సభ్యులుగా ఉన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ఎదురయ్యే సవాళ్ళు, ఈ ఎన్నికల వల్ల ప్రయోజనాలను,ఇతర సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలించి నివేదిక ఇవ్వనుంది.

# బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు

పాట్నా, నవంబర్ 21: బీహార్‌లో మాధేపురా డిఎం కారు ఢీకొని ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. కాగా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఫుల్‌పరాస్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో నమోదయింది. డిఎం కారు మాధేపురా వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సమయంలో వాహనం అదుపు తప్పింది. దీంతో రోడ్డు పక్కన పనిచేస్తున్న కూలీలను కారు ఢీకొట్టింది. వారిలో ఓ కూలీ, మహిళ, చిన్నారి అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన అనంతరం డిఎం డ్రైవర్ కారు వదిలి పారిపోయాడు. దీంతో ఆగ్రహించి స్థానికులు కారును ధ్వంసంచేశారు. ప్రమాదం జరిగిన వెంటనే డిఎం సిబ్బంది బైక్‌పై పారిపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వాహనం మొదట మహిళను ఆమెబిడ్డను ఢీకొట్టిందని, తరువాత అక్కడే పనిచేస్తున్న కార్మికులను ఢీకొట్టిందని అక్కడి వారు చెప్పారు. కూలీలు రాజస్థాన్ వాసులని, గాయపడిన వారిని చికిత్స కోసం దర్భంగా మెడికల్ కాలేజీ, ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చనిపోయిన వారిలో 27 యేళ్ల గురియాదేవి, ఆమె 7 యేళ్లకూతురు, డిఎంసిహెచ్ కార్మికుడు రాజస్థాన్‌కు చెందిన అశోక్‌సింగ్‌గా గుర్తించారు. ప్రమాదానికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలని, బాధితులకు తగిన పరిహారం ఇవ్వాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

# బ్రిక్స్ ప్లస్ సదస్సుకు ప్రధాని గైర్హాజరు..

# ఆ స్థానంలో విదేశాంగమంత్రి



న్యూఢిల్లీ,నవంబరు 21 : ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన బ్రిక్స్ ప్లస్ సమావేశానికి హాజరు కాకూడదని మోడీ నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఈ వివాదంలో ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌కు భారత్ మద్దతు ప్రకటించినా గాజాలో అమాయకులు మరణాన్ని కూడా వ్యతిరేకిస్తోంది. నేడు జరుగనున్న సదస్సుకు నరేంద్ర మోడీ గైర్హాజరవుతున్నారు. ఈ సదస్సులో ఇజ్రాయెల్ -హమాస్ యుద్ధంపై చర్చించనున్నారు. ప్రధాని తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ విషయాన్ని అధికారులు ధ్రువీకరించారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం, ఇతర పనులు ఉండటంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోడీ నిరాకరించారు.

ఈ కార్యక్రమంలో రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాధినేతలు పాల్గొంటున్నారు. మరోవైపు భారత్ నుంచి ఇజ్రాయెల్-హమాస్ యుద్ధ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. బ్రిక్స్ ప్లస్ గ్రూపులోని దేశాలతో పోలిస్తే భారత్ ఈ వివాదంపై భిన్నంగా స్పందిస్తోంది. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ బాంబింగ్‌నుగైర్హాజరైంది. ఇక బ్రిక్స్‌లోని రష్యా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు బహిరంగంగానే ఇజ్రాయెల్‌ను తప్పుపట్టాయి. దక్షిణాఫ్రికా టెల్‌ఆవీవ్ నుంచి తన రాయబారిని వెనక్కి పిలిపించింది. మరోవైపు ఇజ్రాయెల్ బాంబింగ్ ఆపాలని ఐరాసా భద్రతా మండలి తీర్మానం కోసం ఒత్తిడి చేసేందకు ఈ సమావేశం జరుగనుంది. ఇక గాజా మానవతా సాయం నిమిత్తం యుద్ధంలో స్వల్ప విరామం కోసం అంతర్జాతీ సమాజం చేస్తున్న ప్రయత్నాలు ఐరాసాలో నేడు భారత్ స్వాగతించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా న్యూఢిల్లీ వ్యతిరేకిస్తుందని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి,శాంతియుత పరిస్థతులు నెలకొనే దిశగా కృషి చేయాలని పిలుపు నిచ్చింది. అలాగే బందీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాడ్ చేసింది. ఈసంక్షోభంలో కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చేందుకు ఇజ్రాయెల్-హమాస్ మరింత దగ్గరవుతున్నాయి. ఈ విషయాన్ని అమెరికా అధికారిక వర్గాలు ధ్రువీకరించాయి. హమాస్ రాజకీయ విభాగానికి అధికారి హనియే కూడా ఈ డీల్‌కు అంత్యత దగ్గర్లో ఉన్నామని ప్రకటించారు.

# రామ మందిర ప్రారంభోత్సవం వేళ..

# అయోధ్యలో 'టెంట్ సిటీ'లు



లక్నో,నవంబరు 21 : అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి భారీ ఎత్తున తరలివచ్చే భక్తులు వసతి సౌకర్యార్థం 'టెంట్ సిటీ'లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మిస్తోన్న రామందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. వచ్చే ఏడాది జనవరి 22న నిర్వహించు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి ఎలాంటి తాత్కాలిక వసతి కల్పించేందుకుగానూ డేరాలతో 'టెంట్ సిటీ' లుఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, అయోధ్య అభివృద్ధి ప్రాదికార సంస్థల ఆధ్వర్యంలో ఇక్కడి మాజా గుప్తర్ ఘాట్,బాగ్ బీజేసీ, బ్రహ్మకుండ్ తదితర చోట్ల తాత్కాలిక టెంట్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 'మాజా గుప్తర్ ఘాట్ వద్ద 20 ఎకరాల్లో 25 వేలమందికి, బ్రహ్మకుండ్ వద్ద 30వేల మందికి,బాగ్ బీజేపీ వద్ద 25వేల మందికి వసతి కల్పిస్తాం. కార్ సేవక్ పురం, మణిరాం దాస్ కంటోన్మెంట్ తదితర చోట్ల కూడా ఇటువంటి వసతి ఏర్పాటు చేస్తాం అని వివరించారు. శీతాకాలంలో ఈ వేడుక నిర్వహిస్తు నేపథ్యంలో ..చలి బారి నుండి భక్తులకు ఉపశమనం కల్పించే విధంగా ఈ టెంట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పరుపులు, దుప్పట్లుఏర్పాట్లు కూడా జరుగుతున్నాయన్నారు. ఆహార నిల్వల ఏర్పాట్లు, వైద్య శిబిరాల వంటివి ఉంటాయని చెప్పారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలకు అనుగుణంగా ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. రామమందిర ప్రారంభోత్సవానికి సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీకి ఇప్పటికే ఆహ్వానం అందిన విషయం తెలిసిందే.

# అయోధ్యలో పూజారి పదవికి దరఖాస్తులు

## 20 పోస్టులకు 3 వేల అప్లికేషన్లు

లక్నో, నవంబరు 21: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంలో అర్చకుల పోస్టులకు భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. 20 పోస్టులకు దాదాపు 3 వేల దరఖాస్తులు వచ్చాయని రామమందిర తీర్థ క్షేత్ర ట్రస్టు వెల్లడించింది. వీరిలో 200 మందిని మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసి ఇంటర్వ్యూలు నిర్వహించి అంతిమంగా 20 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేస్తామని ట్రస్టు ప్రతినిధులు వెల్లడించారు. ఈ పోస్టులకు మెరిట్ ఆధారంగా ఎంపిక చేసిన 200 మందికి అయోధ్యలోని విహెచ్‌పి ప్రధాన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను పూజారులుగా నియమిస్తారు. అలాగే వీరికి ఆరునెలల శిక్షణ అనంతరం వివిధ పోస్టుల్లో నియమిస్తారు. అయితే ఈ పోస్టులకు ఎంపిక కాని అభ్యర్థులకు సైతం ట్రెనింగ్ ఇచ్చిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు ట్రస్టు కోశాధికారి గోవింద్ దేవ్ గిరి తెలిపారు. భవిష్యత్తులో అర్చక పోస్టుల ఖాళీలు ఏర్పడిన వారికే ఛాన్స్ ఉంటుందని పేర్కొన్నారు.

# టెక్సాస్‌లో నైట్‌క్లబ్‌పై విరుచుకుపడిన మెరైన్స్

టెక్సాస్, నవంబరు 21: అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో ఉన్న ఆస్టిన్ నైట్‌క్లబ్‌లో ఘర్షణ చోటుచేసుకున్నది. మెరైన్ దళాలు, సాధారణ పౌరుల మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత రెండు గ్రూపులు ఘర్షణకు దిగాయి. సిక్త్ స్ట్రీట్‌లో ఉన్న వూడూ రూమ్ నైట్‌క్లబ్ వద్ద ఓ మెరైన్ ఫోన్‌ను తీసి ఓ మహిళ రోడ్డుపై విసిరేసింది. దీంతో వాగ్వాదం చోటుచేసుకుంది.

ఆ సమయంలో వైట్ హుడీ దుస్తులు వేసుకున్న ఓ వ్యక్తి.. మెరైన్స్‌పై పంచ్‌లు విసిరాడు. దీంతో రెండు గ్రూపుల్లోని వ్యక్తులు ఒకరిపై ఒకరు విరుచుకుపడ్డారు. ఓ వ్యక్తిని కిందపడేసి మరీ మెరైన్స్ దాడి చేశారు. ఆ తర్వాత స్థానిక పోలీసులు వచ్చి ఆ గొడవను పరిష్కరించే ప్రయత్నం చేశారు.

# 26/11 ముంబయి పేలుళ్లకు 15యేళ్లు

## 'లష్కరే'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన ఇజ్రాయెల్



న్యూఢిల్లీ,నవంబరు 21 : పాక్ కేంద్రంగా పని చేస్తున్న లష్కరే తోయిబాను ఉగ్రవాద సంస్థ జాబితాలో ఇజ్రాయెల్ అధికారికంగా ప్రకటించింది. ముంబయి పేలుళ్లకు 15 యేళ్ల పూర్తికావొస్తున్న వేళ.. ఇజ్రయెల్ ఈ నిర్ణయం తీసుకుంది. భారత వాణిజ్య రాజధాని ముంబయిలో భీకర ఉగ్రదాడి జరిగి 15యేళ్లు కావస్తోంది. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రభుత్వ కీలకనిర్ణయం తీసుకుంది. ఈ మారణహోమానికి కారణమైన 'లష్కరే తోయిబా'ను ఉగ్ర సంస్థగా అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. లష్కరే తోయిబాను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చుతున్నాం. దీనికోసం భారత ప్రభుత్వం నుంచి ఎలాంటి అభ్యర్థన రాకపోయినప్పటికీ ..ఇజ్రాయెల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం అవసరమైన అధికారిక ప్రక్రియను పూర్తిచేశాం. లష్కరే తోయిబా ఓ భయానక ఉగ్రసంస్థ. భారత పౌరులతోపాటు వందలాది మందిని పొట్టన బెట్టుకుంది. 2008 నవంబర్ 26 ఈ ఉగ్రసంస్థ చేపట్టిన క్రూరమైన దాడి తాలుకూ భయాలు ఇంకా మన గుండెలోలన ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. అని ఇజ్రాయెల్‌ఎంబసీ తమ ప్రకటనలో పేర్కొంది. తమ దేశంలో నరమేధానికి పాల్పడిన హమాస్‌ను అంతమొందించేందుకు గాజాలో ఇజ్రాయెల్ భీకర పోరు సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో హమాస్‌ను ఉగ్ర సంస్థగా ప్రకటించాలని ఇటీవల ఇజ్రాయెల్ రాయబారి భారత్‌నుకోరారు. ఆ తర్వాత కొన్నాళ్లకే .. లష్కరే తోయిబాను ఉగ్రసంస్థగా ప్రకటిస్తూ ఇజ్రాయెల్ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్తాన్ కేంద్రంగా పని చేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు.. నవంబర్ 26, 2008 సాయంత్రం కొబా సముద్రతీరం నుంచి ముంబయిలోకి చొరబడ్డారు. ఆ తర్వాత బృందాలుగా విడిపోయి ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్నినస్ రైల్వేస్టేషన్, తాజ్ హోటల్, నారిమన్ లైట్‌హౌస్.. ఇలా వరుసగా 12చోట్ల ఏకధాటిగా బాంబుల మోత మోగించారు. దాదాపు 60గంటలపాఉట సాగిన మారణ హోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో18 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మృతుల్లో భారతీయులతోపాటు 14 దేశాలకు చెందిన పౌరులు ఉన్నారు. ఇందులో నలుగురు ఇజ్రాయెల్ దేశస్థులున్నారు.


# చరిత్ర పుస్తకాల్లో రామాయణ, భారత పాఠాలు

## ఎన్‌సిఇఆర్‌టి కీలక సిఫార్సులు

లక్నో,నవంబరు 21 : సాంఘిక శాస్త్రంలోని చరిత్ర అంశాన్ని నాలుగు భాగాలుగా విభజించాలని ఎన్‌సిఇఆర్‌టి సిఫార్సులు చేసినట్లు తెలుస్తోంది. ఇందులో క్లాసిక్ పీరియడ్ కింద రామాయణ, మహాభారతాలను భోధించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. పాఠశాల పాఠ్యపుస్తకాల్లో మార్పులు చేర్పుల విషయంలో నేషనల్ కౌన్సిల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ కమిటీ కీలక సిఫార్సు చేసింది. చరిత్ర పుస్తకాల్లో రామాయణం మహాభారతం వంటి ఇతిహాసాలను పాఠ్యాంశాలుగా చేర్చాలని ఈ కమిటీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఇతిహాసాలను పాఠ్యాంశాలుగా ఈ కమిటీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు తరగతి గదుల్లోని గోడలపై రాజ్యాంగ పీఠికను స్థానిక భాషల్లో రాయాలని ఎన్‌సీ ఈ ఆర్‌టీ కమిటీ సూచించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సాంఘికశాస్త్రానికి సంబంధించి ఎన్‌సిఇఆర్‌టి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ.. ఈ సబ్జెక్టులోని పాఠ్యాంశాల్లో పలు మార్పులను ప్రతిపాదించినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. 'ప్రస్తుతం సాంఘిక శాస్త్రంలో ఉన్న చరిత్రను ప్రాచీన,మధ్య ఆధునిక యుగాలు'గా విభజించారు. అయితే, మన చరిత్రను నాలుగు భాగాలుగా విభజించాలని ప్యానెల్ సిఫార్సు చేసింది. క్లాసిక్ పీరియడ్‌లో రామాయణం, మహాభారతం..ఇలా నాలుగు భాగాలుగా వర్గీకరించి చరిత్రను బోధించాలి. క్లాసిక్ పీరియడ్‌లో రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు,పురాణాలు చేర్చాలి. రాముడంటే ఎవరు? ఆయన ఉద్దేశాలు ఏంటి? అనేది విద్యార్థులు తెలుసుకోవాలి. ఇతిహాసాలు గురించి విద్యార్థులు కొంతవరకైన తెలుసుకోగలగాలి' అని ఈ కమిటీ ఛైర్మన్ సీఐ ఐజాక్ వెల్లడించారు.చరిత్ర పుస్తకాల్లో భారతీయు రాజుల పాలనకు మరింత ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది. సుభాష్ చంద్రబోస్‌వంటి స్వాతంత్ర్య సమరయోధుల గురించి పాఠాల్లో చేర్చాలని పేర్కొంది.

# సింగపూర్‌లో దోషిగా తేలిన భారతీయ జైలు వార్డెన్

సింగపూర్, నవంబరు 21: సింగపూర్‌లో ఉన్న భారతీయ సంతతికి చెందిన జైలు వార్డెన్ ఓ కేసులో దోషిగా తేలారు. ఖైదీని మరో జైలుకు తరలించేందుకు అతను ఓ ఖైదీ నుంచి రూ. 83 లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో 56 యేళ్ల కోబి కృష్ణ అయ్యవూ అనే వ్యక్తిపై విచారణ చేపట్టారు. జైలు వ్యవస్థకు చెందిన సిస్టమ్‌కు యాక్టివేట్ చేసేందుకు అతడు తన తోటి ఉద్యోగుల్ని రెచ్చగొట్టినట్లు తేలింది. జనవరిలో దోషి కృష్ణకు చెందిన తుది తీర్పును జడ్జి వెలువరించనున్నారు. కోబిపై మొత్తం పది నేరాభియోగాలు నమోదు అయ్యాయి. ఖైదీ చాంగ్ కెంగ్ చయ్ నుంచి అతను లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2015 సెప్టెంబరు నుంచి 2016 మార్చి వరకు అతను లంచం తీసుకున్నాడు. కారు లోను ఇన్‌స్టాల్‌మెంట్, ఇంటి నిర్మాణం, బర్త్‌డే సెలబ్రేషన్స్ కోసం అతను ఆ లంచాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. చాంగ్ అనే ఖైదీకి 2005లో 20 యేళ్ల జైలుశిక్ష పడింది. గర్ల్‌ఫ్రెండ్ కుమారుడిని వేధించిన కేసులో అతను శిక్ష అనుభవిస్తున్నాడు.



# దేశం దాటి వచ్చినా.. ఉలికిపాటే!

## ఉక్రెయిన్ శరణార్థుల ఆవేదన

జెరూసలెం,నవంబరు 21 : ఉక్రేయిన్‌పై రష్యా దండయాత్ర నేపథ్యంలో వేల మంది ఇజ్రాయెల్‌కు తరలి వెళ్లారు. కాగా ప్రస్తుతం అక్కడ కూడా యుద్ధం కొనసాగుతుండటంతో మరోసారి బాంబుల మోత నడుమే జీవనం సాగిస్తున్నారు.ఉక్రేయిన్‌పై రష్యా చేసిన దండయాత్ర లక్షల మందిని నిరాశ్రయుల్ని చేసింది. రష్యా సేనలు-ఉక్రెయిన్ బలగాల మధ్య భీకర పోరుతో ఉక్రేయిన్‌లోని అనేక నగరాలు సర్వనాశనమయ్యాయి. బాంబుల మోతతోదద్దరిల్లిన సరిహద్దు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు .. తీవ్ర గాయాల నడుమే పొరుగు దేశాలకు తరలిపోయారు.

ఈ క్రమంలో ఉక్రెయిన్ నుంచి ఇజ్రాయెల్‌కు శరణుకోరుతూ వచ్చినవేల మందికి మరోయుద్ధం ముప్పుగా మారింది. ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల మోత మునుపటి చేదు జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేస్తున్నాయని ఉక్రెయిన్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలుపెట్టింది.ఆ సమయంలో దాదాపు 45వేల మంది ఉక్రెయిన్ పౌరులు ఇజ్రాయెల్‌కు శరణార్థులుగా వచ్చినట్లు అక్కడి సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ పేర్కొంది. ఇలా ఇజ్రాయెల్‌కు వచ్చిన వారిలో ఎక్కువగా గాజాకు కొన్ని కి.మీ. దూరంలోనే ఉన్నఆష్కెలాన్ నగరంలో నివసిస్తున్నారు. వారు మునుపటి దాడివారిలో మరోసారి కలవరం రేపింది. అనంతరం గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న ప్రతిదాడులతో వారుంటున్న ప్రాంతమంతా దద్దరిల్లుతుండటం నిత్యకృత్యంగా మారింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం.358/ఎటిఒ/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 17.11.2023
కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం పరిధిలోని 1 పని చేయుటకుగాను అంచనా విలువ: రూ.18.30 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. టెండరు తీసుకొను ఆఖరి తేదీ: 30.11.2023, మ.3 గం.వరకు. వివరాలను www.ape-procurement.gov.in. లో పొందగలరు. ఫోన్: 8074658111.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం.
DIPR.No. 11707/CL/Advt/1/1/2022-23 తేదీ: 21.11.2023

# సీఎం జగన్ ను కలిసిన నూజివీడు ఎమ్మెల్యే



ప్రభాతవార్త నూజివీడు : నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ని మంగళవారం తాడేపల్లిలో ముఖ్యమంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి ఇటీవల నూజివీడు లో అసైన్డు, లంక భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కార్యక్రమం విజయవంతం కావడం, నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి పలు హామీలు ఇచ్చి, వాటిని నెరవేర్చే దిశగా కృషి చేయడంపై సీఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు కృత్జ్ఞతలు తెలిపారు. నిరుపేద రైతులకు భూములపై శాశ్వత హక్కులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఒక చారిత్రతకమైన అంశమని, ఇందువల్ల నూజివీడు నియోజకవర్గంలోని ఎంతో మంది నిరుపేదలకు లబ్ధి కలుగుతుందని వారి తరపున ముఖ్యమంత్రికి కృత్జ్ఞతలు తెలియజేశానని ఎమ్మెల్యే చెప్పారు. నూజివీడు నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి అందించిన హామీలపై నియోజకవర్గ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రికి వివరించానని ఎమ్మెల్యే ప్రతాప్ తెలిపారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ప్రపంచ మత్స్య దినోత్సవం లో నాయకర్



ప్రభాతవార్త నరసాపురం : ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, పీఏసీ సభ్యులు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ మరియు రాష్ట్ర జనసేన – టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులు బొమ్మిడి నాయకర్ విజయనగరం జిల్లా మత్స్యకార గ్రామాల్లో పర్యటించి వారికి మత్స్యదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారి సమస్యలు అడిగి తెలుసుకుని జనసేన పార్టీ తరపున భరోసా ఇచ్చారు . అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస యశశ్వి మరియు విజయనగరం జిల్లా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



# ఎంవీఐ కార్యాలయ భవన శంకుస్థాపనకు దశాబ్ధ కాలం

- కార్యాలయం మంజూరైన మూడు దశాబ్దాలు
- కార్యాలయ పరిధిలో ఇరువురు ఎండీలు, ముగ్గులు ఎంఎల్ఎలు
- ఈ భవనం నిర్మాణం ఎప్పటికి జరిగెనో...?

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రెవెన్యూ డివిజన్ కేంద్రంగా, మన్యెపాల్లిగా ఉన్న జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రవాణా శాఖ ఆధ్వర్యంలో రవాణా శాఖ యూనిట్ కార్యాలయం 1993లో మంజూరై మూడు దశాబ్దాల కాలమైంది. కార్యాలయానికి సొంత భవనం నిర్మాణానికి శంకుస్థాపన జరిగి దశాబ్ద కాలమైంది. గత మూడు దశాబ్దాలలో యూనిట్ కార్యాలయం స్థానే ఎంవీఐ కార్యాలయంగా అప్‌గ్రేడ్ అయింది. ఇటీవల జరిగిన జిల్లాల విభజనలో ఈ కార్యాలయం ప్రాంతీయ రవాణా శాఖాధికారి వారి కార్యాలయంగా జులై 2022లో అప్‌గ్రేడ్ అయింది. గత మూడు దశాబ్దాల కాలంలో యూనిట్ కార్యాలయం, ఆర్టీవో కార్యాలయంగా అప్‌గ్రేడ్ అయినా, నేటికీ సొంత భవనానికి నోచుకోకుండా అద్దె భవనంలోనే కొనసాగుతుంది. ఈ భవన నిర్మాణానికి నాటి ప్రభుత్వం 2013వ సంవత్సరంలో స్థానిక బైపాస్ రోడ్డు పక్కనే రెండెకరాల స్థలాన్ని మంజూరు చేసింది. ఈ కార్యాలయ భవన నిర్మాణానికి 2013 నవంబరు 19న





తేదిన నాటి ఏలూరు ఎం.పీ కేంద్ర జౌళి శాఖ మంత్రి కావూరి సాంబశివరావు పలువురు ప్రముఖుల సమక్షంలో శంకుస్థాపన కూడా చేశారు. ప్రస్తుతం కార్యాలయానికి కేటాయించిన స్థలం పెద్ద పెద్ద క్వారీ గోతులతో శిలాఫలకంతో దర్శనమిస్తోంది. అద్దె నిమిత్తం గత మూడు దశాబ్దాల కాలంలో పలు చోట్లకు కార్యాలయం మారి లక్షలాది రూపాయలు అద్దె చెల్లించడం కూడా జరిగింది. ప్రస్తుతం ఈ ఆర్టీవో కార్యాలయం పరిధిలో పది మండలాలు ఉన్నాయి. జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెం, ద్వారకాతిరుమల, జీలుగుమిల్లి, కామవరపుకోట, కొయ్యలగూడెం, టి.నర్సాపురం, పోలవరం, కుకునూరు, వేలేరుపాడు మండలాలు ఉన్నాయి. గతంలో యూనిట్ కార్యాలయం ప్రారంభించిన సమయంలో గోపాలపురం మండలం కూడా ఉండేది. గత ఏడాది జిల్లాల విభజన అనంతరం గోపాలపురం మ ండలాన్ని కొవ్వూరు యూనిట్‌లోకి మార్చగా, దానిస్థానే ద్వారకాతిరుమల మండలాన్ని జంగారెడ్డిగూడెం ఆర్టీవో కార్యాలయంలోకి చేర్చారు. దీంతో పది మండలాలతో నూతనంగా ఆర్టీవో కార్యాలయం 2022లో ఇక్కడ ఏర్పడింది. ఈ కార్యాలయంలో మోటారు వాహనదారులకు, ప్రజలకు 86 సేవలు అందిస్తున్నారు. వాహనాల బదిలీలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఎల్ఎల్ఆర్‌లు వంటివి ఇక్కడ ప్రస్తుతం జరుగుతున్నాయి. ఈ కార్యాలయంలో ఆర్టీవోతో పాటు ఒక ఎంవీఐ, ఒక అసిస్టెంట్ ఎంవీఐ, సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రమైన ఏలూరులో ఆర్టీసీ కార్యాలయం ఉండగా, జంగారెడ్డిగూడెంలో మాత్రమే ఆర్టీవో కార్యాలయం ఉన్నందటం విశేషం. నూజివీడులో యూనిట్ కార్యాలయం మాత్రమే ఉంది. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో 2014లో ఆనాటి తెలంగాణా ప్రాంతంలోని కుకునూరు, వేలేరుపాడు మండలాలు జంగారెడ్డిగూడెంలోకి చేర్చారు. తిరిగి ఈ రెండు కూడా తెలంగాణాలోకి వెళ్ళడం జరిగింది. అనంతరం జరిగిన పరిణామాలతో 2017లో తిరిగి ఈ రెండు మండలాలను యథావిధిగా జంగారెడ్డిగూడెంకే మార్చడం జరిగింది. ప్రస్తుతమున్న ఈ ఆర్టీవో కార్యాలయంలో సుమారు 50వేలకు పైగా వివిధ మోటారు వాహనాలు, 100వరకు స్కూలు బస్సులు ఉన్నాయి. ప్రస్తుతం ఈ కార్యాలయంలో ఎల్ఎల్ఆర్, ఎఫ్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్‌లు మాత్రమే ఇస్తున్నారు. మిగిలిన సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే వినియోగదారులు పొందుతున్నారు. శంకుస్థాపనలోనే మిగిలిన ఈ శిలాఫలకం గురించి జంగారెడ్డిగూడెం ఆర్టీవో అప్సర్ మధానిని ప్రభాతవార్త ప్రతినిధి మంగళవారం వివరణ కోరగా, ఆయన మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన సమయంలోనే రాష్ట్ర రవాణా శాఖ వారు భవన నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేశారని, అనంతరం భవన నిర్మాణాల వ్యయం పెరగడంతో తిరిగి ఆర్ అండ్ బీ వారితో ఎస్టిమేట్లు వేయించగా, రూ.1.60కోట్లు అంచనాతో టీటీసీ వారు ప్రభుత్వానికి రివైజ్ అస్టిమేట్లు వేసి పంపించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో డీటీసీ శాంతికుమారి ప్రస్తుతమున్న ఆర్టీవో కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది. ఆర్టీవో కార్యాలయ పరిధిలో ఇరువురు ఎం.పీలు కోటగిరి శ్రీధర్ (ఏలూరు), మార్గాని భరత్‌రామ్ (రాజమహేంద్రవరం) ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నమట్ల ఎలీజా, తెల్లం బాలరాజు, తలారి వెంకట్రావు ఉన్నారు. వీరైనా సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి ఈ భవన నిర్మాణం గురించి వివరించి, త్వరితగతిన సొంత భవన నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటారని ప్రజలు కోరుతున్నారు. దశాబ్ద కాలం క్రితం శంకుస్థాపన చేసిన శిలాఫలకానికి మోక్షమెప్పుడో...?

# సహకార సంఘాలను పటిష్టం చేయాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబర్ 21 ప్రభాతవార్త :జిల్లాలోని సహకార సంఘాల అభివృద్ధికి సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన పశ్చిమగోదావరి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డి సి డి సి ) రెండవ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లాలో సహకార నిర్వహణను పటిష్టం చేయడానికి ప్రణాళిక అమలును పరిశీలించేందుకు చర్చించడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పిఎసిఎస్ లు అభివృద్ధి చెందడానికి అవసరమైన వ్యాపార మార్గాలను గుర్తించడం జరిగిందన్నారు. అన్ని పిఎసిఎస్ లలో కంప్యూటరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. 18 మహిళ డైరీ సహకార సంఘాలు సొసైటీలు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. ప్రధానమంత్రి జన జెషిధ్ కేంద్రాల స్థాపనకు చర్యలు తీసుకోవడం జరిగిందని, వాటిలో మొయ్యేరు, వెంప, ఇరగవరం, ఆకివీడు, ఎండగండి పిఎసిఎస్ లు స్టోర్ కోట్స్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. పానీ సమితి (గ్రామీణ పైప్ నీరు, ఓ %అ%ఎం ) కోసం ఐదు పిఎసిఎస్ లను గుర్తించడం జరిగిందన్నారు. ఫేజ్-2 ఎంపీ ఎఫ్ సి గోడౌన్ల నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి జిల్లా కోఆపరేటివ్ అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డిసిసిబి ఏజీఎం శంకర్ నారాయణ, నాబార్డ్ డిడి అనిల్ కాంత్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ వి ఎస్ ప్రసాద్ , జిల్లా మత్స్యశాఖ అధికారి కె.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మత్యాకారులకు మరింత ప్రోత్సాహకాలు అందిస్తాం :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబర్ 21 ప్రభాతవార్త :మత్స్యకారులకు అవసరమైన మరింత ప్రోత్సాహం అందిస్తామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఓపెన్ ఆడిటోరియం లో ప్రపంచ మత్స్య దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వధకాలను మత్స్యకార కుటుంబాలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతమై ప్రతి ఒక్కరూ మరింత అభివృద్ధి చెందాలన్నారు. చేపలు తినడం వల్ల మీ ద్వారా అందరికీ ఆరోగ్యాన్ని అందిస్తున్నారని కితాబు ఇచ్చారు. కొత్త సాంకేతికను ఉపయోగించుకుని చేపలను నాణ్యతగా సాగు చేసుకోవాలని, వాటికి మార్కెట్ ధర కూడా బాగుంటుందన్నారు. రైతులు ముందుకు వస్తే మరిన్ని మినీ ఫిష్ జెట్ లెట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీని ద్వారా మంచి లబ్ధి పొందవచ్చున్నారు. మత్స్యకారులు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం పథకాలను నేరుగా అర్హులైన లబ్ధిదారుల ఖాతాలోకి డి బి టి ద్వారా ఎటువంటి అడ్డంకులు లేకుండా జమ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. మత్స్యకార సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించి కార్పొరేషన్ సొసైటీ, నాబార్డ్ ద్వారా రుణాలు మంజూరు చేయించి వీరిని ఎక్కువమందికి మత్స్యకారులకు వ్యాపారం చేసుకునేందుకు ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఆరు నైపుణ్యం శిక్షణ కేంద్రాలు ఉండగా నరసాపురం మండలం పీఎం లంక గ్రామంలో అత్యాధునిక వసతులు, మెరుగైన ఫ్యాకల్టీ, ఎక్కువ సామర్థ్యంతో ఉందన్నారు. పిల్లలు చదువులు మధ్యలో మానేసిన వారు వృత్తి నైపుణ్య శిక్షణ తరగతుల్లో కోర్సులు తీసుకొని వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకునేందుకు ఒక మంచి మార్గమని ఆమె అన్నారు. పీఎం లంకలో అక్కా రంగానికి సంబంధించిన కోర్సులు కూడా ఉన్నాయని ఆమె తెలిపారు. ఇక్కడ అత్యాధునిక పద్ధతుల్లో మత్స్య సంపదను పొందేందుకు సంబంధించిన కోర్సులను కూడా ఇస్తారని ఆమె అన్నారు. మత్స్యకారులు తమ ఆరోగ్యంపై, విద్యపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. మత్స్యకారులు తమ పిల్లలను బాగా చదివించుకోవాలని, బాల్యవివాహాలు చేయవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రాణం పై బెరుకు లేకుండా, తెగింపుతో వేటకు వెళ్లే మత్స్యకారుల కుటుంబంలో ఉన్న పిల్లలు చదివిస్తే వారు మంచి ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఆమె అన్నారు. మీ ప్రాంతాలకు చెందిన దేవు అబ్దుల్‌కలాం, పూజ ఐఏఎస్ లను స్పూర్తిగా తీసుకొని తమ పిల్లలను చదివించాలన్నారు. నరసాపురం మండలంలో ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి విద్యార్థులు చదువుకునేందుకు వస్తారని, వారిని చూసి ఈ ప్రాంతంలో ఉన్న పిల్లలు చదువుకునేందుకు ఎక్కువ ఉత్సాహం చూపిస్తారని ఆమె అన్నారు. ఎన్నో జిల్లాలు హార్బర్ కోసం పోటీ పడితే స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవతో హార్బర్ ను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు అంబ్రాజు వల్లారావు మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల లబ్ధిదారులకు 60 శాతం, సాధారణ సామాజిక వర్గానికి చెందిన వారికి 40 శాతం సబ్సిడీతో వాహనాలను అందించడం జరుగుతుందని, ఈ సందర్భంగా సాధారణ సామాజిక వర్గానికి చెందిన మున్గురు లబ్ధిదారులకు రూ.20 లక్షలు విలువ కలిగిన మినీ ఫిష్ కంటైనర్ వాహనాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అనంతరం చిన్న తరహా చేపల మార్కెట్ నిర్వహిస్తున్న లబ్ధిదారులకు మెమెంటో లను అందించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ వి ఎస్ ప్రసాద్, జెడ్పీటీసి తిరుమాని బాపూజీ, జిల్లా మత్స్యకార సంఘం ఉపాధ్యక్షులు నాగిడి భానుమూర్తి, కాసవరపు శ్రీనివాసు, జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ లు కొప్పనాతి నరసింహస్వామి, తిరుమాని సీతామహాలక్ష్మి, మైల వెంకట సుబ్బారావు, వాతాది పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర విజయవంతానికి కృషి చేయండి

## -నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించిన కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ఉమా నందూరి



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర చేయాలని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ఉమా నందూరి అధికారులతో అన్నారు. జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం వీక్షిత్ భారత్ వెంకటేష్ తో కలిసి ఈ కార్యక్రమ నిర్వహణకు జిల్లాకు జాయింట్ సెక్రటరీ ఉమా నందూరి అధికారులతో ఆధ్వర్యంలో వివిధ శాఖల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైనప్పటికీ ఇప్పటివరకు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందని లబ్ధిదారులను గుర్తించి వారికి లబ్ధిచేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర పేరిట ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలను ప్రోత్సహించేందుకు వీక్షిత్ భారత్ సంకల్పయాత్రను భారత ప్రధాని ఈనెల 15న ప్రారంభించడం జరిగిందన్నారు. విజయవంతానికి అధికారులంతా చక్కటి సమన్వయంతో ప్రత్యేక కృషి సెక్రటరీ ఉమా నందూరి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సంకల్పయాత్ర నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న ప్రత్యేక పర్యవేక్షకులుగా నియమితులైన కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ

# దివ్యాంగుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం మెరుగైన సేవలు : కలెక్టర్ వెంకటేష్

## -దృష్టిలోపం మరియు వినికిడి లోపం విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లు అందజేత

ప్రభాతవార్త-ఏలూరు : దృష్టిలోపం మరియు వినికిడి లోపం కలిగిన విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష సహిత విద్యావిభాగం నుండి ఉచిత ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం స్థానిక అశోక్ నగర్ లోని అశోక వర్ధన స్పెషల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో దృష్టిలోపం మరియు వినికిడి లోపం కలిగిన విద్యార్థిని, విద్యార్థులకు మరియు ఐఇఆర్ పి లకు ట్యాబ్ లు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ దృష్టిలోపం మరియు వినికిడి లోపం కలిగిన వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం భరోసా కల్పిస్తూ వారి విద్యాప్రమాణాలను మెరుగుపరిచి వివిధ రంగాల్లో వారికి ఉపాధికల్పన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ట్యాబ్ లలో ప్రత్యేకమైన యాప్ ను పొందుపరచడం జరిగిందని దీనిద్వారా విద్యార్థిని, విద్యార్థులకు సాంకేతికపరమైన అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ట్యాబ్ లో అమర్చిన ప్రత్యేకమైన యాప్ వివరాలను అడిగి తెలుసుకొని విద్యార్థిని, విద్యార్థులకు యాప్ వివరాలను సంబంధిత అధికారులతో తెలియజేయించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామ్ సుందర్ మాట్లాడుతూ జిల్లాలోని సమగ్ర శిక్ష విభాగం ఆధ్వర్యంలో 28 భవిత కేంద్రాల విద్యార్థుల 545 మందికి గాను 110 ట్యాబ్ లు, అలాగే 55 ఐఆర్ పిలకు 63 ట్యాబ్ లు



పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఇ కో-ఆర్డినేటర్ బి. భాస్కరరాజు, సెక్టోరల్ అధికారులు, ఎంఎలు, సిఎంఓజీసీడీ, ఎంఈఓఏ‌లు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావు మృతి

నిడమర్రు, నవంబరు 21, ప్రభాతవార్త : నిడమర్రు మాజీ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నాయకుడు అంబళ్ళ వెంకటేశ్వరరావు సోమవారం రాత్రి మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయాన్ని టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వరరావు మృతి జీర్ణించుకోలేనిదని పేర్కొన్నారు. ఎంపీపీ పదవి కోసం అధికార పార్టీపై వెరవకుండా పోరాడి పదవి దక్కించుకున్న వ్యక్తి వెంకటేశ్వరరావు అని శ్లాఘించారు. ఆయన రాజకీయాల్లో పార్టీలకతీతంగా పనిచేసి, అందరినీ కలుపుకుని పోవడం ఆయన సహృదయానికి నిదర్శనమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన



ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. టీడీపీ మండల, గ్రామ టీడీపీ కుటుంబ సభ్యులు వెంకటేశ్వరరావు భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

నిడమర్రు, నవంబరు 21, ప్రభాతవార్త : అంగన్‌వాడీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు, ఉపాధ్యక్షుడు నారపల్లి రమణారావు డిమాండ్‌చేశారు. భీమడోలు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద మంగళవారం నిడమర్రు, భీమడోలు మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు నెలకు రూ.26వేలు వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలుచేయాలని, సంక్షేమ పథకాలు ప్రతీ అంగన్‌వాడీ కార్యకర్తకు ఇవ్వాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకుంటే డిసెంబరు 8వ తేది నుంచి సమ్మెకు సన్నద్ధమవుతామని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు స్వర్ణకుమారి, రాజమణి హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో చల్లామణి, సుజాత, ఝాన్సీ, ప్రేమావతి, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యార్థులకు ప్రశంసలు

పెనుమంట్ర, నవంబర్-21, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రంథాలయం, రోటరీ క్లబ్ మానవతా సంస్థ ఆధ్వర్యములోని బాలల దినోత్సవం సందర్భముగా నిర్వహించిన వివిధ పోటీలలో వివేకానంద పాఠశాల విద్యార్థులు అత్యధిక బహుమతులు సాధించి పలువురు ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భముగా అభినందన సభ నిర్వహించి విజేతలయిన విద్యార్థులకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్స్ గుడిమెట్ల రామారెడ్డి, కొనాల శ్రీనివాస రెడ్డి, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## లింగంపల్లి మండలంలో యువతకు క్రికెట్ కిట్ పంపిణీ

లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 21: లింగపాలెం మండలంలో ధర్మాజీగూడెం, టి సి హెచ్ ఆర్ పాలెం, మట్టం గూడెం , పంచాయతీ, సుందర్రావుపేట,సింగ గూడెం,, గోకవరంగ్రామంలో, యువతకి క్రికెట్ కిట్ , వాలీబాల్ కిట్టు లుఅందజేయడం అయినది,గత 15 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న తపన ఫౌండేషన్ చైర్మన్ శ్రీ గారపాటి సీతారామాంజనేయ చౌదరి యువతకు క్రికెట్ కిట్లు , వాలీబాల్ కిట్లు అందచెసినమీకు లింగపాలెం మండలం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు, ఈ కార్యక్రమంలో తపన ఫౌండేషన్ తరపున నరుకుల్ల అజయ్ గారు, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా కార్యవర్గసభ్యులు,చక్రధర్ రావు గారు భారతీయ జనతా పార్టీ లింగపాలెం మండల అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్, లింగపాలెం మండల ప్రధాన కార్యదర్శి%గా%,



విపాల్గొన్నారు,నాగేశ్వరావు, మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు తాతిన సత్యనారాయణ టిడిపి లింగపాలెం మండల తెలుగు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా నాగ రాజేంద్ర గారు లింగపాలెం మండలం తపన ఫౌండేషన్ ప్రతినిధి మరీదు గంగ బాబు తదితరులు పాల్గొన్నారు

## ఫిష్ ఆంధ్ర డైలీ అవుట్ లెట్ ప్రారంభం

పెనుమంట్ర, నవంబర్-21, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంట్రలో ఫిష్ ఆంధ్ర డైలీ అవుట్ లేటను మండల పరిషత్ అధ్యక్షులు కర్రీ నారాయణరెడ్డి (వాసు రెడ్డి) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం లో రూ.10.00 లక్షల వ్యయం తో ఏర్పాటు చేసిన యూనిట్ ను ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. సముద్రం, చెరువు, కాలువ, రిజర్వాయర్లలో సేకరించిన మత్స్య సంపద ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఇలాంటి అవుట్ లెట్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అభివృద్ధి అధికారి జి



శ్రీనివాసరావు, ఏఎంసి చైర్మన్ వెలగల వెంకటరమణ, స్థానిక సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, ఉప సర్పంచ్ భూపతి రాజు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : కొయ్యలగూడెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో మంగళవారం పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొన్నారు. కొయ్యలగూడెంలో రూ.6లక్షలతో నూతనంగా నిర్మించిని ఫిష్ ఆంధ్ర షాపును, సరిపల్లిలో రూ.22లక్షలతో నిర్మించిన స్కూలు భవనాన్ని, బయ్యన్నగూడెంలో రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని రూ.42.60లక్షలతో నిర్మించిన రెండు వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు. జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, వైసీపీ మండల కన్వీనర్ గొడ్డాటి నాగేశ్వరరావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, ఏఎంసీ వైస్‌చైర్మన్ తానిగడప రామకృష్ణ, సచివాలయ కన్వీనర్ నూకల రాము, వైస్ సర్పంచ్ సంకు కొండ తదితరులు పాల్గొన్నారు.



## పాలకోడేరు అనధికారికంగా నిర్మిస్తున్న సెల్ టవర్

### సెల్ టవర్ నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని ఎంపీడీవో నాగేంద్ర కుమార్ డిమాండ్

పాలకోడేరు ,: ప్రభాత వార్త : మండల కేంద్రమైన పాలకోడేరు అనధికారిక నిర్మాణాలకు పునాదిగా మారు తోంది. ఇక్కడ పనిచేస్తున్న అధికారులు చూసీచూనట్టు వ్యవహరిస్తుండటం ఎక్కడికక్కడే అనధికారిక నిర్మాణాలు , సెల్ టవర్ల ఏర్పాటు బహిరంగ రహస్యంగానే కొనసాగుతున్నాయి. నెలరోజుల క్రితం ఇదే గ్రామంలో భారీ స్థాయిలో ఓ సెల్ టవర్ నిర్మాణం పనులు జరిగాయి. అనుమతులు లేకుండా జరిగిన ఈ పనులను నిలుపుదల చేయాలని డిపిఓ ఆదేశాలు జారీచేసిన అమలుకాని పరిస్థితి నెలకొంది. అసలు గ్రామంలో సెల్ టవర్ నిర్మాణం జరగాలంటే ముందుగా పంచాయతీ పాలకవర్గ బోర్డు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని కానీ తమ ఎవరికీ సమాచారం ఇవ్వకుండా సెల్ టవర్ నిర్మించేస్తున్నారని పాలకవర్గ సభ్యులు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులపై ప్రతాపం చూపించే వారిపై కనీసం చర్యలు ఎందుకు చేపట్టలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొందరి అధికారుల సహకారంతోటే పాలకోడేరులో ఇష్టానుసారంగా అనధికారిక నిర్మాణాలు యధావిధిగా సాగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలోనే.. ఇప్పటికే పాలకోడేరు గ్రామంలో అనధికారిక సెల్ టవర్లు ఉండగా తాజాగా మరో టవర్ నిర్మాణం చేపట్టారు. వారం రోజుల క్రితం చేపట్టిన ఈ సెల్ టవర్ నిర్మాణం పాలకోడేరు ఎంపీడీవో కార్యాలయానికి, తాసిల్దార్ కార్యాలయానికి, పోలీస్ స్టేషన్కు సమీపంలోనే ఉంది. నిత్యం మండల స్థాయి అధికారులు ఉండే ప్రాంతానికి 200 మీటర్ల దూరంలోని సెల్ టవర్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులను ఎంపీడీవో నాగేంద్ర కుమార్ పంచాయతీ కార్యదర్శి వెంకట్ రాజు లు మంగళవారం పరిశీలించారు నిర్మాణదారులతో మాట్లాడి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టకూడదని హెచ్చరించారు. వెంటనే పనులను నిలుపుదల చేయాలని సూచించి వెళ్లారు. అయితే ఈ సూచనలు హెచ్చరికలు ఏమాత్రం అమలు అవుతాయో వేచి చూడాల్సి ఉంది.




వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...
ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

ప.గో.జిల్లా గోదావరి జిల్లా...
భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## "బొరగం"ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పుస్తకాలు పంపిణీ



జీలుగుమిల్లి, నవంబర్-20,ప్రభాతవార్త: మండలంలోని మడకంవారి గూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మంగళవారం బొరగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా 150 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ బొరగం దుర్గాప్రసాద్ దొర మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశ్చిమ ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో ఇటీవల కాలంలో విద్యార్థులకు, గిరిజన నిరుద్యోగ యువతీ ,యువకులకు ,వాలీబాల్ కిట్లు, క్రికెట్ బ్యాట్లు, తదితర సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సహాయ సహకారాలు చేయడం తమ ధ్యేయం అని దొర వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు రాధా, ఎం. ధర్మరాజు, పి రమేష్, జి మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్ల నిరాహార దీక్ష

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద మంగళవారం సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరాన్ని సీఐటీయు టౌన్ కార్యదర్శి సుభాషిణి ప్రారంభించారు. సీఐటీయు నాయకులు పసల సూర్యారావు, టీడీపీ నాయకులు సాయిల సత్యనారాయణ, బొబ్బర రాజ్‌పాల్, డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు, సీపీఐం నాయకులు ఎం.జీవరత్నం, జి.సూర్యకిరణ్ శిబిరాన్ని సందర్శించారు.

### నిస్సహాయ స్థితిలోని వృద్ధ జంటలను ఆదుకోవాలి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : వృద్ధాప్యంలో ఆదరించే వారు లేక అనారోగ్యంతో బాధపడుతున్న దంపతులను మనసున్న దాతలు ఆదుకోవాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ (సీహెచ్ఆర్) కోరారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు ఎదురుగా చిటికెన సత్యనారాయణ - సీతమ్మ దంపతులకు తన వంతుగా సీహెచ్ఆర్ రూ.2వేలు ఆర్థిక సాయం అందజేశారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఏపీయుడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పలువురు దంపతులకు ఆర్థిక సాయంతో పాటు సరుకులు, బియ్యాన్ని అందజేశారు.

## జంగారెడ్డిగూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ఏడవ సచివాలయం పరిధి 20వ వార్డులో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ వార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, కౌన్సిలర్ కఠారి వాసు, ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, కౌన్సిలర్లు ఉగ్గం దుర్గాప్రసాద్, నేకూరి కిషోర్, ఎల్వీఆర్, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, గెద్దాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 4 వ వార్డ్ లో జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం

అత్తిలి - నవంబర్ 20( ప్రభాత వార్త ): రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తించి రాబోయే కాలంలో జగన్ నే తిరిగి ముఖ్యమంత్రి గా చెయ్యాలని తణుకు పట్టణ వైసీపీ అధ్యక్షుడు మంగెన సూర్య కోరారు. తణుకు 4 వ వార్డులో జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇందుగపల్లి బలరాం షేక్ బాజీ , పెదపాటి సుబ్రహ్మణ్యం అనపర్తి జయరాజు , కంతేటి సత్యనారాయణ గంధ్రపు తిరుమల తేజ , మనుబర్తి లలిత తదితరులు పాల్గొన్నారు.



### నేటి నుండి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి కల్యాణోత్సవాలు

అత్తిలి - నవంబర్ 21( ప్రభాత వార్త ): అత్తిలి విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనంలో బుధ వారం నుండి విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి కల్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘాధ్యక్షుడు పట్నాల బాబు తెలిపారు. బల్లంకి శ్రీనివాస్ దుర్గా గాయత్రీ దంపతులచే కలశ స్థాపన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 23 న పూజా కార్యక్రమం , 24 న పట్నాల నాగ రాజేష్ సరోజ దంపతులచే కళ్యాణం 25, 26 న పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.

## 25న ఆర్డీవో కార్యాలయ భవనానికి మంత్రి ప్రారంభం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించిన ఆర్డీవో కార్యాలయ భవనాన్ని ఈ నెల 25వ తేదిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రారంభించనున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా తెలిపారు. మంగళవారం నూతన ఆర్డీవో కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఎలీజా పరిశీలించి, ప్రారంభోత్సవానికి త్వరగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎమ్మెల్యేతో పాటు ఆర్డీవో కుంభా అద్దయ్య, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, క్రిస్టియన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పందు జగదీష్, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారథి, ఏసుబాబు, మున్సిపల్ కౌన్సిలర్



నేకూరి కిషోర్, పంది రాజా, వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు గంజి వినోద్, తల్లాడ సంజయ్‌గౌడ్, హౌసింగ్, రెవెన్యూ అధికారులు, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయం అందించిన తపన ఫౌండేషన్

ఏలూరు, నవంబర్ 21, ప్రభాతవార్త : దెందులూరు మండలం రామారావుగూడెం గ్రామంలో ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తాటాకు ఇల్లు దగ్ధమై కట్టుబట్టలతో నిరాశ్రయులైన దుగ్గిరాల పద్మరాజు కుటుంబానికి తపన ఫౌండేషన్ అండగా నిలిచింది. అగ్ని ప్రమాదం విషయం తెలిసి తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి స్పందించి మంగళవారం తపన ఫౌండేషన్ ప్రతినిధులు, బిజెపి నేతలను రామారావుగూడెం గ్రామానికి పంపారు. దుగ్గిరాల పద్మరాజు కుటుంబ సభ్యులను బిజెపి దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి చైతన్య పరామర్శించి తపన ఫౌండేషన్ తరపున 10 వేల నగదును పద్మరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో



దెందులూరు మండలం అధ్యక్షులు మందూరి బుజ్జి గోపాల్, తపన ఫౌండేషన్ ప్రతినిధులు జంగా వెంకట నారాయణ రావు, శివ గణేష్, దాసరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకుడు డా. సాక రాజు వైకాపాకు రాజీనామా



పెనుమంట్ర, నవంబర్-21, ప్రభాతవార్త: మండలంలోని నెగ్గిపూడి గ్రామానికి చెందిన సమాజ సేవకులు, డా.సాకా రాజు వైకాపాకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన రోజునే అప్పటి ఆచంట నియోజకవర్గం కన్వీనర్ కండిబోయిన శ్రీనివాస్ సమక్షంలో 200 మంది కార్యకర్తలతో పార్టీ కండువా కప్పుకుని నిరంతర శ్రామికునిగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించానని అన్నారు. జగన్ అంటే అమితమైన అభిమానంతో ముఖ్యమంత్రి అవ్వాలని నాలుగు సంవత్సరాల పాటు గడ్డం పెంచుకుని 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం రోజున నా గడ్డాన్ని చల్లని గోదావరి మా సన్నిధిలో మొక్కు తీర్చుకున్నానని అన్నారు. అలాగే పార్టీలో జాయిన్ అయిన తరువాత ఎంపీకి, ఎమ్మెల్యేకి జడ్పిటిసి కి, ఎంపిటీసీకి, సర్పంచుల ఎన్నికలకు తన సంపూర్ణ మద్దతు తెలియజేసానని అన్నారు. వారి వారి విజయానికి నాంది పలికానని, జీవనోపాధిని పక్కనపెట్టి పార్టీ కోసం నాయకుల కోసం ఎంతో శ్రమించానని అన్నారు. ఏనాడూ పార్టీలోని తాను పదవులను నేను ఆశించలేదని అన్నారు. పార్టీ కార్యకర్తగా జగన్ అభిమానిగా ఇన్నేళ్లు పార్టీకి సేవలు అందిస్తూ పార్టీలో కొనసాగానని, కొంతమంది నాయకుల తీరు నచ్చలేదు అని, అందుకే పార్టీ సభ్యత్వానికి, బూత్ కన్వీనర్ కి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇకనుండి పార్టీ కార్యకలాపాలకు తనకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఎప్పటికీ న్యూట్రల్ గానే ఉంటానని తెలిపారు.

## బాబుపై ఆధారాలు లేని ఆరోపణలు తగవు - తోట సీతారామలక్ష్మి.

భీమవరం నవంబర్ 21 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం జనసేనపార్టీల ఆధ్వర్యంలో భీమవరం టిడిపి కార్యాలయములో చంద్రబాబుకు బెయిల్ మంజూరైన సందర్భముగా ఇరు పార్టీ నాయకులు కేకును కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప.గో.జిల్లా టిడిపి అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ నిధుల కుంభకోణం జరిగిందని జగన్ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి చంద్రబాబును 54 రోజులు జైలులో పెట్టడం అన్యాయమని ఆధారాలు లేని ఆరోపణలు తగవని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి మెంటే పార్థసారథి మాట్లాడుతూ స్కిల్ స్కాం కేసులో నిధులను టిడిపి ఖాతాలకు మళ్లించినట్లు ఆధారాలు లేవని ఏపీ సిఐడి దర్యాప్తు లోపాలమయమని ఏపీ హైకోర్టు వెల్లడించడం ద్వారా జగన్ కక్షపూరితంగా చంద్రబాబుని కేసులో ఇరికించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జనసేన నాయకులు వానపల్లి సూరిబాబు ధారపరెడ్డి విక్రమ్ మాట్లాడుతూ చంద్రబాబు నీతి నిజాయితీల గురించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుసునని చంద్రబాబును రాజకీయ కక్షతో జైలులో పెట్టడాన్ని వ్యతిరేకించిన పవన్ వెనుక జనసైనికులు అందరం టిడిపికి మద్దతుగా నిలుస్తామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష



కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు భీమవరం మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రేపు వెంకన్న కౌరు పృథ్వీశంకర్ టిడిపి అంగన్వాడీ డ్వాక్రా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెండ్ర శ్రీనివాస్ టిడిపి మహిళా నాయకులు మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమాబేగం ఎండి షబీనా గంధం రాధా జనసేనపార్టీ నాయకులు సుంకర రవీంద్రనాథ్ ఠాగూర్ బండారు పద్మారావు జి.వి.ఐ.టి అప్పారావు తేజ ఎస్.ఎస్.గిరి ఉండవల్లి శ్రీను టిడిపి నాయకులు ఎద్దు ఏసుపాదం ఎండి నౌషాద్ మైలాబత్తుల ఐజాక్ బాబు గంటా త్రిమూర్తులు బొక్క సూరిబాబు అంగర వెంకటేశ్వరరావు బండి రాజేష్ తమ్మినేడి నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పసుపులేటికి పలువురు నివాళులు

చాట్రాయి, నవంబర్ 21, ప్రభాతవార్త : చాట్రాయి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పసుపులేటి తెలుగుదేశం నాయకులు నివాళులర్పించారు. పార్టీ ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు, మందపాటి బసవరెడ్డి, పలగాని దుర్గారావు, మాదాసు గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు



మండలం జనార్దనవరం గ్రామానికి కోటేశ్వరరావు మృతి చెందగా పలువురు నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావు, చంద్రకళ తో పాటుగా జనాద్రవరం అభిమానులు విరివిగా పాల్గొని నివాళు లర్పించారు. నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య కోటేశ్వరరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరూ సొంతిల్లు కలిగి ఉండాలి..

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం నవంబర్ 21 ప్రభాతవార్త : సమాజంలో ప్రతి ఒక్కరు సొంతిల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం బేతపూడి గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు మంగళవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఇంటి స్థలాల పట్టాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలను కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా ఇంటి నిర్మాణానికి లక్షా 80 వేల రూపాయల నిధులను ఉచితంగా ఇవ్వడంతో పాటుగా బ్యాంకులనుండి కూడా 35 వేల వరకు రుణాలను ఇప్పించడం జరుగుతుందని అన్నారు. అర్హులకు ఎప్పటికప్పుడు సంక్షేమ పథకాలను నిర్ణీత కాలంలో అందించే విధంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకోవడానికి లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదని వలంటీర్లే మీ ఇంటికి స్వయంగా వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తారని అన్నారు. భీమవరం నియోజకవర్గంలో సుమారుగా 12 వేల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. తొలివిడతగా ఎక్కువ శాతం మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేసుకుంటున్నారని అన్నారు. స్థలం పొందిన లబ్ధిదారులు త్వరితగతిన గృహ నిర్మాణాలు చేసుకుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, తాను ఎంతో సంతోషపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వై రవికుమార్, పార్టీ నాయకులు కడియం వెంకటేశ్వరరావు, కొట్టి కుటుంబరావు, బుంగ ప్రహ్లాదుడు తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ విద్యార్థులకు దోమకాటు వ్యాధులపై అవగాహనా కార్యక్రమం

అత్తిలి - నవంబర్ 21( ప్రభాత వార్త ):తణుకు మునిసిపాలిటీ పరిధిలోని పైడిపర్రు లోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కాలేజ్ స్టూడెంట్స్ హాస్టల్స్ 1, 2 లను సబ్ యూనిట్ ఆఫీసర్ జి. వెంకటేశ్వరరావు తనిఖీ చేసి కిటికీలకు మెషింగ్ ప్రూఫ్,ఓవర్ హెడ్ టాంక్ , ఇతర మస్కిటో బ్రీడింగ్ సోర్సెస్ ను పరిశీలించి,తగు సూచనల తో కూడిన పత్రాన్ని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కి అందచేశారు.అనంతరం స్టూడెంట్స్ కు దోమకాటు వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ హెల్త్ సెక్రెటరీ వి.బులి పండు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎ.రామకృష్ణ,సబ్ యూనిట్ హెల్త్ అసిస్టెంట్స్ ఎన్.తాతాజీ,ఎం. శ్రీనివాస్,ఆశా కార్యకర్త సి. హెచ్.జ్యోతి పాల్గొన్నారు.

## బిసి లకు చేసింది ఏమిలేదు : విడివాడ

అత్తిలి - నవంబర్ 21( ప్రభాత వార్త ):జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమన్ని తణుకు జనసేన ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు సజ్జపురం అపార్టుమెంట్ లలో నిర్వహించారు.అయనమాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధంతలు, ఆశయాలు మేరకు ప్రతి ఇంటిని కలవాలనే ఉద్దేశంతో ప్రజలను కలిసి జనసేన సిద్ధంతలు తెలియచేయటం జరిగిందన్నారు. అసలు బీసీ కులానికి మంత్రి ఏమి చేశారని ప్రశ్నించారు. తణుకులో అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని అన్నారు. సామాజిక బస్సు యాత్ర పేరు చెప్పి తణుకు మెయిన్ రోడ్డు మూసివేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. రానున్న రోజుల్లో ఉమ్మడి జనసేన - తెలుగుదేశం జెండాతణుకులో ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాసు, తణుకు మండల అధ్యక్షులు చిక్కల వేణు, ఇరగవరం మండల అధ్యక్షులు ఆకేటి కాశీ,తణుకు యూత్ అధ్యక్షులు గర్రె తులసి,పట్టణ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ, మండపాక వైస్ ప్రెసిడెంట్ వట్టికూటి నగేష్, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు కొమ్మిరెడ్డి సూరి కుమారి, తెలగరెడ్డి లక్ష్మి, కామవరపు రూప పాల్గొన్నారు.

# విద్యార్థులపై ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు.
## ఎస్ఐ వెంకటేశ్వరావు



గణపవరం ప్రభాతవార్త నవంబర్ 21: కాలేజీల్లో, హైస్కూల్లో తోటి విద్యార్థులపై ర్యాగింగ్ చేస్తే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తప్పవని గణపవరం ఎస్ ఐ వేముల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం గణపవరం చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ సెల్, లీగల్ సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 తెలుగు సోషల్ వర్క్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ విద్యార్థులకు ర్యాగింగ్ పై అవగాహన కలిగే విధంగా సెక్షన్స్, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ గురించి కేసెస్ గురించి, రాగింగ్ చేస్తే కలిగే దుష్పరిణామాలు గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించడం జరిగింది. ఈ సమావేశం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అధ్యక్షతన జరిగింది. చిత్రగ్రీవం పాఠ్యభాగ రచయిత దాసరి అమరేంద్ర విద్యార్థులతో ముచ్చటించారు. సుమారు 12 దేశాలు పర్యటించిన అనుభవం గురించి వివరించారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. మధు రాజు, డాక్టర్ జివి రావు, డాక్టర్ సిహెచ్ చైతన్య డాక్టర్. షేక్ పర్వీన్, డాక్టర్. జి వెంకటరమణ, ఎన్ వి ఎన్ బి శ్రీనివాసరావు, అధ్యాపకేతర బృందం ,విద్యార్థిని, విద్యార్థులు అందరు పాల్గొన్నారు.

# రైతులు రైతు నేస్తం పథకంలో 10 లక్షల రుణం పొందవచ్చు
## చైర్ పర్సన్ సత్యనారాయణ

గణపవరం ప్రభాతవార్త నవంబర్ 20: రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన రైతు నేస్తం రుణాలు సహకార సంఘాల ద్వారా ఎకరాకి 10 లక్షలు, ఒక రైతుకు 20 లక్షల వరకు రుణాలు పొందవచ్చునని, ది కాశిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ కోట సత్యనారాయణ అన్నారు. సహకార సంఘాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా 70వ అఖిలభారత సహకారం వారోత్సవాల్లో భాగంగా సోమవారం గణపవరం మండలం కాశిపాడు సహకార సంఘంలో రైతులకు సహకార రుణాల అందించే విషయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రైతులు మల్టీపర్పస్ (ఎంపీసీసి) రుణం ఎకరాకు పది లక్షలు, ఒక రైతుకి 40 లక్షల వరకు రుణం పొందవచ్చునని అన్నారు. ఈ రుణాన్ని తిరిగి 10 సంవత్సరాలలోపు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార యూనియన్ తరపున డిప్యూటీ రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ లక్ష్మీకాంతం, పర్సన్ ఇందుకూరి వెంకట నరసింహారాజు( ఐవీ రాజు) బొల్లం సూర్యకుమారి, సొసైటీ కార్యదర్శి (సీఈవో) ఇందుకూరి వెంకట రామకృష్ణంరాజు, సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల నడ్డి విరిచిన ప్రభుత్వం ఆరిమిల్లి విమర్శ



అత్తిలి – నవంబర్ 21( ప్రభాత వార్త ):అత్తిలి పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ 6 రోజు కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం–జనసేన చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని విధాలుగా వారికి అండగా ఉంటుందని తెలియజేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ ఇద్దరు కూడా ఇచ్చేటటువంటి హామీలు ఒక ప్రణాళిక ప్రకారం అమలు చేస్తారని అన్నారు. ఈ ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా నడ్డి విరిచిన పరిస్థితి ఈరోజు ఉందని అన్నారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రతి రైతును ఆదుకునే విధంగా అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అత్తిలి గ్రామం రాష్ట్ర మంత్రి స్వగ్రామమైనా గ్రామం ఏ విధంగా ఉండకూడదో ఆ విధంగా ఇక్కడ పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కరెంటు బిల్లులతో ఇబ్బంది పడుతున్నారని, కనీసం పారిశుధ్యం కూడా లేదని ప్రజలందరూ తెలియజేస్తున్నారని అన్నారు. దోమల సమస్య అధికంగా ఉండటం వల్ల అనేకమంది టైఫాయిడ్, డెంగ్యూ బారినపడి ప్లేట్లెట్స్ పడిపోయి హాస్పటల్ లో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఇక్కడ నిధులు మంజూరు చేసిన కాలేజీ నిధులను వెళ్లగొట్టి మళ్ళీ శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాలు అవుతుందని కనీసం ఒక్క ఇటుక కూడా వేయకుండా ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయని తెలియజేశారు. ఈ గ్రామం ఎప్పుడూ తెలుగుదేశం కు కంచుకోట అని రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన జెండా రెపరెపలాడుతుందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, మాజీ ఎఎంసి చైర్మన్ లు దాసం బాబ్జి, పొలిశెట్టి చంటి, మండల తెలుగు యువత అధ్యక్షులు పొలిశెట్టి చందు, నల్లి ప్రసాద్, చేకూరి రవి, కొల్లి సంతోషం, కొరిపల్లి సురేష్, అత్తిలి పట్టణ అధ్యక్షులు పుతినీడి శ్రీనివాస్, మెంతూ రాజ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కెరీయర్ గైడెన్స్ క్లాసులు

మండవల్లి నవంబర్ 21 (ప్రభాతవార్త) :మండలంలోని లోకుమూడి గరువు నందు గల ప్రభుత్వ హై స్కూల్ నందు 10వ తరగతి విద్యార్థులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కెరియర్ గైడ్ లైన్స్ క్లాసులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సుధా బత్తుల విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యంతో చదివితే విజయం మీ సొంతం అవుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొండ్రెడ్డి వెంకట సత్యనారాయణ, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సచివాలయ భవనాలు సత్వరమే పూర్తి చేయాలి
## సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేందర్

చాట్రాయి, నవంబరు 21, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో వివిధ గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న సచివాలయ, రైతు భరోసా కేంద్రాల భవనాలను సత్వరమే పూర్తి చేయాలని నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేందర్ చెప్పారు. మండలంలో పోలవరం, జనార్ధనవరం, ఆరుగొలనుపేట గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న భవనాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సర్పంచులను, మండల స్థాయి అధికారులతో మాట్లాడుతూ భవనాలు అసంపూర్తిగా ఉండటానికి వీలు లేదని గ్రాంటు తక్షణమే విడుదల అవుతుందని పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. జనవరి నాటికి అన్ని గ్రామాలలో సచివాలయ, రైతు భరోసా, మినీ హెల్త్ సెంటర్ భవనాలు పూర్తి కావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. నిధులు కొరత లేదని పనులు ప్రారంభిస్తే వెంట వెంటనే నిధులు అందజేయడం జరుగుతుందని తాను పూర్తి హామీ ఇస్తున్నానని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ కూడా ప్రతిరోజు ప్రోగ్రెస్ అడుగుతున్నారని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనిఆయన విజ్ఞప్తి చేశారు.

# పాలన చేతగాని ముఖ్యమంత్రిని సాగనంపండి

నరసింహారావుపాలెం(చాట్రాయి), నవంబర్ 21, ప్రభాతవార్త : పాలన చేతగాక ప్రజలపై అప్పులభారంమోపి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని రాష్ట్రం నుండే సాగనంపాలని మాజీ ఎమ్మెల్యే నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. చాట్రాయి మండలం నరసింహారావుపాలెం గ్రామంలో 4వ రోజు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల ఒక పక్క పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనివైకాపా పాలన అంతమైనప్పుడే రాష్ట్రానికి విముక్తి లభిస్తుందని ముద్దరబోయిన స్పష్టం చేశారు. రైతుల దుస్థితిపై అనేకసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని ప్రజలు చెబుతున్నారని, ప్రభుత్వ శాఖలు నిర్వీర్యం అయ్యాయని చెప్పడానికి ఇదే ఉదాహరణ అన్నారు. పక్కన ఉన్న రాష్ట్రాల వారు మన రోడ్లపై చలోక్తులు వేసే దుస్థితికి ఆంధ్రప్రదేశ్ ను తీసుకొచ్చారని రాష్ట్ర పరువును వీధిలో పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయలు నోబుల్ రెడ్డి, చీకటి చెన్నారావు, తల్లాడ శ్రీనివాసరావు, మండలపు జగదీష్, గారపాటి మారేష్టదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల దీక్షలు

చింతలపూడి ప్రభాతవార్త నవంబర్ 21: అంగన్వాడీ జేఏసీ పిలుపు మేరకు చింతలపూడి అంగన్వాడి ప్రాజెక్టు అంగన్వాడీ కార్మికులు రిలే దీక్షలు చేపట్టారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు వేతనం అధికంగా ఇస్తామని అంగన్వాడీలకు హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణలో 15 వేల పైగా తీసుకుంటుంటే ఆంధ్రాలో అంగన్వాడీలకు 11,500 మాత్రమే చెల్లిస్తున్నారు. హామీలు అడిగినందుకు అంగన్వాడీలను వేధింపులు గురి చేస్తున్నారని ఈ వేధింపులు అంగన్వాడీలకు కొత్త ఏమీ కాదని లోగడ అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్న అంగన్వాడీలు వారి విరోచితంగా పోరాడతారని నిరాహార దీక్షలు శిబిరం ప్రారంభిస్తూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్వీఎస్ నారాయణ అన్నారు. డిసెంబర్ 8 నుండి జరిగే రాష్ట్ర అంగన్వాడి సమస్యలపై సమ్మెను అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వర్ రావ్ అన్నారు. నాయకులు జానీ మాట్లాడుతూ అంగన్వాడి పోరాటాలకు పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ అంగన్వాడి నిరాహార దీక్షలకు ఆంధ్రప్రదేశ్ ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా నాయకులు ఎం. వరలక్ష్మీదేవి, కే. అనురాధ, మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సయ్యద్ జఫ్ఫుల్లా వీరి దీక్షలకు మద్దతు తెలియజేశారు. అంగన్వాడి యూనియన్ నాయకులు . సరోజిని, మాణిక్యం, బి జె ఎన్ . కుమారి, అంజమ్మ, మరియమ్మ, ఫణి వర్ధిని,. సరళ తదితరులు పాల్గొన్నారు.



## అర్హతవున్నా ప్రతీ కుటుంబానికి ఇంటి స్థలం అందాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబర్ 21 ప్రభాతవార్త :అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం మంజూరయ్యేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతితెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి జగనన్న కాలనీలకు అవసరమైన భూసేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అర్హత కలిగి స్థలం మంజూరు కానీ వారు ఒక్కరు కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. 90 రోజుల స్కీం కింద అర్హులైన వారి నుండి దరఖాస్తులను స్వీకరించి, అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. డివిజన్ల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. సిద్ధాంతం, పెనుగొండ, తణుకు ప్రాంతాలలో భూ సేకరణ పై ఆరా తీశారు. పెద్దలంక లేఅవుట్ కు ప్రత్యామ్నాయ స్థలాన్ని చూడాలని తెలిపారు. ఇప్పటికే కేటాయించిన లేఔట్ లకు వెళ్లడానికి అంగీకరించనివారి వివరాలను సేకరించాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ కె.కృష్ణవేణి, భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కె.చెన్నయ్య, హౌసింగ్ ఇంచార్జ్ పీడీ డా.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులు ఓటర్లు గా నమోదుకావాలి

.అత్తిలి – నవంబర్ 21( ప్రభాత వార్త ): కళాశాలలో చదివే విద్యార్థులు 18 సంవత్సరాలు నిండితే ఓటర్లు గా నమోదు కావాలని తణుకు తాసిల్దార్ పిఎన్ డి ప్రసాద్ కోరారు. తాసిల్దార్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో జరిగిన శ్వీప్ కార్యక్రమం పై కళాశాలల ప్రతినిధులతో అవగాహనా సమావేశం నిర్వహించారు. 22 ఉదయం ఎస్కెఎస్డీ కళాశాల , మధ్యాహ్నం పాలిటెక్నిక్ కళాశాల 23 న యర్రాయి చెరువు లో విద్యార్థులతో ర్యాలీ 24 మధ్యాహ్నం ఎస్డీ ఐఎం కళాశాల వద్ద ఓటర్ల అవగాహనా కార్యక్రమం , 25 న భారీ ర్యాలీ కార్యక్రమం జరుగుతుందనీ తెలిపారు. .

## వేల్పూరులో జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

అత్తిలి – నవంబర్ 21( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ కి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేల్పూరు గ్రామ సచివాలయం3 పరిధిలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బోడపాటి వీర్రాజు నేతృత్వంలో నిర్వహించారు. బోడపాటి వీర్రాజు జండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రతి గడపకు పథకాలను అందేలా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, ఎప్పటికి ఇలానే ఉండాలని ప్రజలు మళ్ళీ సిఎంగా జగన్ ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ కరిబండి రాజేష్, వేల్పూరు వైయస్సార్ సిపి గ్రామ అధ్యక్షులు నున్న దుర్గాప్రసాద్ , ఎంపీటీసీ శ్యామల , సొసైటీ అధ్యక్షులు పెనుమర్తి వెంకట రామన్న చౌదరి , ఒకటవ వార్డు మెంబర్ రెడ్డి సత్తిరావు , దేవస్థానం అధ్యక్షులు కొప్పినీడి ధన ప్రసాద్ ,గృహ సారధులు ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### చింతపాడు చేపల చెరువు బహిరంగ వేలం

మండవల్లి నవంబర్ 20 (ప్రభాతవార్త)మండలం లోని చింతపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణం లో ఉన్న ఎ. 2.34 సెంట్ల చేపల చెరువుకు 3 సంవత్సరాల కాల పరిమితి కి గాను బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ వెంకటరమణ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా పరిషత్ కార్యాలయం,మచిలీపట్టణం వారి ఉత్తరులను అనుసరించి ఈ నెల 24 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంంలకు చింతపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందన్నారు. సదరు వేలం పాట లో పాల్గొను వారు రూ .69,000 (అక్షరాలా. అరవై తొమ్మిది వేల రూపాయ్ని మాత్రము) ధరావతు చెల్లించి డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి కృష్ణా జిల్లా పరిషత్ పేరున డిమాండు డ్రాఫ్ట రూపములో చెల్లించి బహిరంగ వేలములో పాల్గొనాలన్నారు. వేలములో పాల్గొనే వారు జిల్లా పరిషత్ కృష్ణా, మచిలీపట్టణం వారి షరతులకు బద్ధులై ఉండాలన్నారు. ఆఫ్ సెట్ ధర.ఏడాదికి రూ. 1,15,000లుగా నిర్ణయించామన్నారు. వివరాలకు ఫోన్ నెం. 94414 88216 సంప్రదించాలన్నారు.

## పసుపులేటికి పలువురు నివాళులు

చాట్రాయి, నవంబర్ 21, ప్రభాతవార్త : చాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పసుపులేటి కోటేశ్వరరావు మృతి చెందగా పలువురు తెలుగుదేశం నాయకులు నివాళులర్పించారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావు, మందపాటి బసవరెడ్డి, పలగాని దుర్గారావు, మాదాసు చంద్రకళ తో పాటుగా జనార్ధవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొని నివాళులర్పించారు. నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య కోటేశ్వరరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రజా సేవే పరమావధిగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం : ఆళ్ళ నాని -వంగాయగూడెంలో 125వ రోజు గడప గడపకు

ప్రభాతవార్త–ఏలూరు : ప్రజా సేవే పరమావధిగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ఆళ్ల నాని పేర్కొన్నారు. 125వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం 18వ డివిజన్ పరిధిలో గల వంగాయగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్థానికులు ప్రస్తావించిన పలు సమస్యల పరిష్కారించాలని యంత్రాంగానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం 125 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 125 కేజీల భారీ కేకును కోశారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు ఆళ్ల నానికి జ్ఞాపికను అంద చేశారు. తొలుత వంగాయ గూడెం కూడలిలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్పొరేటర్ ఇనపనూరి కేదారేశ్వరి జగదీష్, మేరుగు నానిబాబు, మేరుగు సత్యనారాయణ, పాత పెద్దిరాజు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, నగర కమిషనర్ వెంకటకృష్ణ, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కుల గణన సర్వే అంశాలపై అధికారులు
### పూర్తి అవగాహన కలిగి ఉండాలి : కలెక్టర్ -జిల్లాలో 27 నుంచి కుల గణన సర్వే ప్రారంభం

ప్రభాతవార్త–ఏలూరు : కుల గణన సర్వే జిల్లాలో నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కుల గణన ఆవశ్యకత, సలహా, సూచన కోసం సమగ్ర, నిర్వహణపై జిల్లా, మండల స్థాయి కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వె .ప్రసన్న వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో నవంబర్ 27వ తేదీ నుంచి కుల గణన సర్వే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లా, మండలస్థాయి కమిటీలను నియమించామని పేర్కొన్నారు. స్వాతంత్రం అనంతరం 1951 నుండి జరిగిన ఏ జన గణనలోనూ, పూర్తిస్థాయిలో కుల గణన సర్వే చేయడం జరగలేదని తెలిపారు. కుల గణన చేపట్టి 92 సంవత్సరాల నిండాయని అన్నారు. కుల గణన చేయని కారణంగా జనాభా సాధారణ వృద్ధిరేటును ప్రాతిపాధికగా తీసుకుని వివిధ కులాల జనాభాను ప్రాతిపధికన లెక్కిస్తున్నారు చెప్పారు. జనాభా గణాలతో పాటు కుల గణన కూడా చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వం గుర్తించి కుల గణన సర్వే చేపట్టడానికి చర్యలు తీసుకున్నారని అన్నారు. సముచితమైన విధాన రూపకల్పన ద్వారా అట్టడుగుల వర్గాల అభివృద్ధి మరియు అభ్యున్నతి కార్యక్రమాల ద్వారా ఏ కుల సమూహాలు ప్రయోజనం పొందాయో అని తెలుసుకొని వాటిపై దృష్టి పెట్టడం కోసం చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ కుల గణన వల్ల సామాజిక విద్య మరియు ఆర్థిక స్థితి మ్యాప్ చేయడంలో సహాయపడుతుందని, సంక్షేమ చర్యల్లో పొరపాట్లను గుర్తించి వాటి కారణాలను విశ్లేషించి అవసరమైన పరిష్కార చర్యలను తీసుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కుల గణన కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబడిన గ్రామ సచివాలయాల వ్యవస్థను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. వాలంటీర్లు, గ్రామ సచివాలయాల సెక్రటరీల ద్వారా కుల గణన చేపట్టి వారం రోజులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ సర్వేకు సంబంధించిన జిల్లాస్థాయి కమిటీలో చైర్మన్ గా జిల్లా కలెక్టర్, వైస్ చైర్మన్ గా జిల్లా జాయింట్ కలెక్టర్, మెంబరు, కన్వీనర్ గా జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు, నోడల్ ఆఫీసరుగా ఛీఫ్ ప్లానింగ్ ఆఫీసరు, సభ్యులుగా జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనరు, జిల్లా ట్రైబుల్ ఆఫీసరు, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి, జిల్లా పరిషత్ సిఇఓ, ఎస్సీ కార్పోరేషన్ ఇడి, బిసి కార్పోరేషన్ ఇడి అధికారులు కమీటిలో ఉంటారని అలాగే మండలస్థాయి కమిటీ లో ఎంపీడీవో, తాహాశీల్దారు, మున్సిపల్ కమీషనరు, ఈవో పి ఆర్ డి, మండల ఇంజనీరు, యంఇఓ, ఐసిడిఎస్ సూపర్ వైజర్, పర్యవేక్షణ చేస్తూ ప్రతిరోజు నిర్వహిస్తున్న వివరాలను తెలియజేయాలని కమిటీలను ఆదేశించారు. ఈ శిక్షణా తరగతుల్లో కుల సర్వే పై పూర్తి అవగాహన పెంచుకొని మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే చేపట్టాలని, కులాలలో సబ్ కమ్యూనిటీలు కూడా ఉన్నాయని వాటిని గుర్తించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా కుల గణన సర్వే ప్రక్రియలో 18 సంవత్సరాలు పైబడి వారినుండి ఈ–కేవైసి తప్పక తీసుకోవాలని తెలిపారు. కుల గణన వల్ల కమ్యూనిటీ పరంగా సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల అవకాశం ఉంటుందని తెలిపారు. సర్వేలో సంచార జాతుల వారిని కూడా గుర్తించాలని తెలిపారు. ఈ సర్వేప్రక్రియ ఉదయం 6.30 గంటల నుంచి సాయంత్రం వరకుచేపట్టడం వల్ల ఎన్ఆర్ఇజిఎస్ పనులకు వెళ్లేవారి నుంచి సమాచారం సేకరించవచ్చని తెలిపారు. కుల గణన సర్వే ప్రభుత్వ పథకాలు లింకు చేయబడవని అలాగే సర్టిఫికెట్లు లింక్ చేయబడవని కలెక్టర్ స్పష్టంచేశారు. మండల స్థాయి కమిటీ సభ్యులు గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీలకు, వాలంటీర్లకు సర్వే ప్రక్రియపై శిక్షణ ఇవ్వాలని దీనిపై పర్యవేక్షణ చేపట్టి ఏరోజుకారోజు సర్వే ప్రక్రియ నివేదికను తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, కుల గణన సర్వేపై జిల్లా, మండల స్థాయి కమిటీ సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.



## చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పై కైకలూరులో టిడిపి నేతలు సంబరాలు

కైకలూరు నవంబర్ 20 (ప్రభాతవార్త) :మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి అక్రమ కేసుల్లో రెగ్యులర్ బెయిల్ వచ్చిన సందర్భంగా కైకలూరు రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పి జె ఎస్ మాల్యాద్రి షాప్ వద్ద బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేసి కైకలూరు టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు. అనంతరం సైకో పోవాలి– సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ సత్యం గెలిచిందని,అసత్యంపై యుద్ధం మొదలైందని మా నాయకుడు చంద్రబాబు కడిగిన ముత్యం అని తెలిపారు. చంద్రబాబు నీతి, నిజాయతీ, వ్యక్తిత్వం తలెత్తుకొని నిలబడ్డాయన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితంపై మచ్చ వేసేందుకు కుట్ర చేశారని తేలిపోయింది" అని వివరించారు. కైకలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జానీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి నేతలు చాబత్తిన విజయ్ ,తలారి రాజేష్, గంగుల ఏసు రాజు, ఈద వెంకటస్వామి, ఈశ్వర్, ఆసాని ఖాన్ ఉస్మాన్,మంచిగటి శ్రీనివాసరావు, గ్రంధి శ్రీనివాస్ రావు, కుర్మా నవీన్ బాబు, వేములపల్లి కారుణ్య, పామర్తి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వై.ఎన్. కళాశాలలో గ్రంధాలయ ఉత్సవాల ముగింపు వేడుకలు



ప్రభాతవార్త నరసాపురం :స్థానిక శ్రీ వై.ఎన్. కళాశాల యు.జి. గ్రంధాలయ విభాగం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరుపుచున్న గ్రంధాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను నేడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'నేటి తరమంతా మొబైల్స్ చూస్తూ సమయాన్ని గడుపుచున్నారని, అలా కాకుండా మీరు గ్రంధాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేసినట్లైతే మీకు జ్ఞాపక శక్తితో పాటు, వ్రాసే విధానము, అక్షర విధానం, ఒట్టు తప్పులు, స్పెల్లింగ్ మిస్టేక్స్ అనేవి అర్థమవుతాయి, కావున మీరంతా రోజులో కొంత సమయాన్ని గ్రంధాలయాలకు ఇచ్చినట్లైతే మీ భవిష్యత్తు మరింత బావుంటుందని ' అన్నారు. ప్రథమ బహుమతి సన్ ఫైన్ స్కూల్ నుండి బి. సంజయ్, ద్వితీయ బహుమతి మిషన్ హైస్కూల్ నుండి ఎన్.డి.అభిరామి, తృతీయ బహుమతి శ్రీ వశిష్ట స్కూల్ నుండి పి.తేజస్విని, కన్సోలేషన్ బహుమతి ఎస్.ఎస్.ఎస్.మున్సిపల్ హైస్కూల్ నుండి ఎ. భానుమతి కి అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు, జి.బి.మెంబర్ రెడ్డప్ప ధవేజీ, కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, తెలుగు విభాగాధిపతి వై. వేంకటేశ్వర రావు, సంస్కృత విభాధిపతిరాలు డా. కె.వి.ఆర్.బి.వరలక్ష్మి, లైబ్రెరియన్ కోటయ్య, విజయలక్ష్మి మరియు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి సమిష్టిగా కృషి చేయండి : ఎస్పీ ప్రశాంతి పిలుపు

ప్రభాతవార్త–ఏలూరు : రహదారి ప్రమాదాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో ఉద్యోగ నిర్వహణ చేయాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి హితవు పలికారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ను ద్వారా ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం మరియు నూజివీడు సబ్ డివిజన్ ల పరిధిలో ఉన్న డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలతో రహదారి ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ మితిమీరిన వేగం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అన విషయాన్ని గమనించాలని సూచించారు. అందువల్ల రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులకు అవగాహన కల్పించడమే కాకుండా అందుకు తగ్గట్టు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం ప్రధానంగా బ్లాక్ స్పాట్లను గుర్తించడమే కాకుండా ప్రమాద హెచ్చరిక బోర్డులు తప్పనిసరిగా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాదకర మలుపుల వద్ద వేగ నియంత్రణకు హెచ్చరిక బోర్డులతో రేడియం స్టిక్కర్లను సైతం ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రోడ్ సేఫ్టీ, నేషనల్ హైవే అథారిటీ, ఆర్అండ్ బి, మరియు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జాతీయ రహదారిపై (బ్లాక్ స్పాట్స్ వద్ద) రేడియం ప్రమాద హెచ్చరిక బోర్డులను మరియు రేడియం స్టిక్కర్ తో చేయించిన స్టాపర్లను ఏర్పాటు చేయించాలని సూచించారు. జిల్లాలో జాతీయ రహదారిపై ఎక్కడైతే బ్లాక్ స్పాట్ లను గుర్తించడంతో పాటు అప్రోచ్ రోడ్లపై ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ కూడా ప్రమాద హెచ్చరిక బోర్డులతో పాటు క్యాట్ ఐస్ కూడా ఏర్పాటు చేసి ప్రమాదాల సంఖ్య తగ్గించేందుకు ప్రతి ఒక్కరు నివారణ చర్యలు చేపట్టాలని ఎస్పీ ప్రశాంతి పోలీసు అధికారులను ఆదేశించారు. రహదారి ప్రమాదాల నివారణ కొరకు రాత్రి సమయాలలో వాహనదారులకు ఫేస్ వాష్ కార్యక్రమాలను నిర్వహించాలని, నిర్ణీత సమయాలలో హైవే రహదారి ప్రక్కన ఉన్న దాబా లను మూయించాలని ఆదేశించారు. రాత్రి సమయాలలో హైవేలు మరియు ఇతర మార్గాలలో వాహనాలు నిలపకుండగా హైవే మొబైల్స్ క్రమబద్ధీకరించాలని, తరచుగా అన్ని పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ ను నిర్వహించాలన్నారు. హైవేలపై ప్రయాణించే వాహనాలు ఎదురుగా ప్రయాణించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ బి.ఆది ప్రసాద్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, డిటిఆర్బి ఎస్కె. రాంబాబు పాల్గొన్నారు.



# నికారాగువా సుందరికి విశ్వకిరీటం



జీవితంలో ఒడిదొడుకులు సహజం ఎదురొడ్డి పాతవాలను అనుకూల దృక్పథంతో అడుగు ముందుకు వేయాలంటే మనసును అర్థం చేసుకోవడం ముఖ్యమంటోంది కొత్త విశ్వసుందరి షెనిస్ పలాసియోస్, ప్రపంచ వ్యాప్తంగా 90 దేశాలకు పైగా సుందరాంగిణుల్ని వెనక్కి నెట్టి తాజాగా ఈ ఏటి మిస్ యూనివర్స్‌గా అవతరించిందీ. నికరాగ్వా భామ. తద్వారా తన దేశానికి తొలి విశ్వ సుందరి కిరీటాన్ని అం. ఘనతనూ తన సొంతం చేసుకుంది. వృత్తిరీత్యా జర్నలిస్ట్ అయిన ఈ ముద్దుగుమ్మ అసలు అందాల పోటీలల వైపు ఎలా వచ్చిందో తెలుసుకుందాం రండి.

**మనసు సమస్య తెలుసుకొని...** షెన్నిస్ నికరాగ్వా రాజధాని మనగ్వాలో జన్మించింది. ఆమెకు చిన్న వయసు నుంచి అందాల పోటీల్లో పాల్గొనాలని కల కాలేజీలో ఉన్నప్పుడే క్యాంపస్‌లో నిర్వహించిన పలు అందాల పోటీల్లో పాల్గొని కిరీటాలు గెలుచుకుంది. 'సెంట్రల్ అమెరికన్ యూనివర్సిటీ'లో మాస్ కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ పూర్తిచేసిన షెన్నిస్. ఈ యూనివర్సిటీలో చదువుకునే సమయంలోనే ఉన్నట్లుండి తీవ్రమైన ఒత్తిడిలోకి వెళ్లపోయేది. దీన్నుంచి బయటపడేందుకు జీవనశైలిలో పలు మార్పులు చేర్పులు చేసుకున్న ఆమె. ఇలాంటి మానసిక వ్యాధులున్న వారిలో అవగాహన కల్పించాలనుకుంది. ఈ ఆలోచనతోనే ఒక ప్రాజెక్ట్‌ని ప్రారభించింది ఈ క్రమంలోనే మానసిక సమస్యలపై ఉన్న మూసధోరణుల్ని బద్దలుకొట్టి ప్రతి ఒక్కరినీ పాటిజిటివి దిశగా నడిపిస్తుంది షెన్నిస్.

**కిరీటాల వేట !** చదువు పూర్తయ్యాక జర్నలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించింది షెన్నిస్. అక్కడి ఓ స్థానిక మీడియా సంస్థలో ప్రొడ్యూసర్‌గా, ఎడిటర్‌గా పనిచేసింది. మోడలింగ్‌ను తన ప్రవృత్తిగా మార్చుకుంది. ఈ క్రమంలోనే పలు ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ బ్రాండ్లకు మోడలింగ్ చేసిన ఈ బ్యూటీ.. 2016లో మిస్ 'టీన్ నికరాగ్వా టైటిల్ గెలిచి.. అందాల కిరీటాల వేల ప్రారంభించింది. ఆ మరుసటి ఏడాది టీన్‌మిస్ యూనివర్స్ పోటీల్లో టాప్-10లో నిలిచిన షెన్నిస్. ఆపై మిస్ వరల్డ్ నికరాగ్వా-2020గా అవతరించింది. ఇక ఇదే పోటీల్లో ప్రపంచవేదికపై తన దేశం తరపున పాల్గొన్న ఆమె.. టాప్-40లో చోటుదరిక్కించుకుంది. ఈ ఏడాది జరిగిని ఇస్ నికరాగ్వా. 2023 పోటీల్లో కిరీటం నెగ్గిన ఈ ముద్దుగుమ్మ ఈ అందాల పోటీ వేదికపైన మానసిక ఆరోగ్యంపై అందరిలో అవగాహన పెంచే ప్రయత్నం చేసింది. సమాజ శ్రేయస్సు కోసం ఆమె చూపిన ఈ చొరవే విశ్వవేదికపై పోటీ పడేందుకు మార్గం సుగమనం చేసిదని చెప్పచ్చు.

**ఆ జవాబుకు ఫిదా !** ఇక తాజాగా సెంట్రల్ అమెరికాలో జరిగిన 'విశ్వ సుందరి' పోటీల్లో తన దేశం తరపున పాల్గొని ఈ ఏడాది కిరీటాన్ని ఎగరేసుకు పోయింది షెన్నిస్. తద్వారా తన దేశానికి తొలి విశ్వసుందరి కిరీటం అందించిన అరుదైన ఘనతను సొంతం చేసుకుందామె. ప్రపంచ వ్యాప్తంగా 90కి పైగా అందాల రాణులు ఈపోటీ నిలవగా.. వారందరినీ వెనక్కి నెట్టి కిరీటం తలపై అలకంరించుకుంది నికర్వా బ్యూటీ. అయితే ఈ విజయంతో తన అందం సౌందర్యమే కాదు ఫైనల్ రౌండ్‌లో తాను చెప్పిన సమాధానం కూడా కీలకంగా మారిందని చెప్పచ్చు. తుది రౌండ్లో న్యాయనిర్ణేతలు అడిగిన 'అవకాశమొస్తే ఏడాది పాటు ఎవరిలా ఉండడానికి ఇష్టపడతారు?' అన్న ప్రశ్నకు తనదైన రీతిలో సమాధానమిచ్చిందీ అందాల భామ. ఏడాది పాటు మరొకరిలా ఉండే అవకాశమొస్తే.. 18వ శతాబ్దానికి చెందిన బ్రిటిష్ తత్త్వవేత్త మేరీ వోల్‌స్టోన్‌క్రాఫ్ట్‌లా ఉండానలుకుంటా. తను మహిళల హక్కులు, వారి అభ్యున్నతి కోసం పోరాడిన స్త్రీవాది. మూసధోరణులు బద్దలుకొట్టి వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించేలా ఎంతోమంది మహిళలకు అవకాశాలు కల్పించారామె. స్త్రీలు తలచుకుంటే ఎక్కడైనా విధులు నిర్వర్తించగల సమర్థులు అని ఆమె నిరూపించారు. ఈ రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేయగలుగుతున్నారంటే ఆమె చూపిన మార్గం కూడా ఓ కారణమే! అందుకే నేనూ ఆమె బాటలో నడవాలనుకుంటున్నా. మహిళలకు అనుకూలమైన పరిస్థితులు కల్పించేలా నా వంతుగా కృషి చేయాలనుకుంన్నా.. అంటూ తన సమాధానంతో న్యాయనిర్ణేతల్నే కాదు.. అక్కడున్న వారందరినీ మెప్పించింది షెన్నిస్. తనను తాను బలమైన మహిళగా చెప్పుకునే ఈ ముద్దుగుమ్మకు సూర్యాస్తమయిమన్నా, తన కుటుంబం పెంపుడు జంతులన్నా ప్రాణమట! ఇక చదువుకునే రోజుల్లో వాలీబాల్ బాగా ఆడేదాన్నంటోన్న ఈ చక్కనమ్మ.. ఈ క్రీడలో పలుమార్లు తన జట్టునూ గెలిపించానంటోంది. ❑

# అరటికాయ మంచూరియా



కావలిసినవి :
అరటికాయలు-2 (మెత్తగా ఉడికించి, చల్లారాక తొక్క తీసి, గుజ్జులా చేసుకోవాలి)
మైదాపిండి - 4 టేబుల్ స్పూన్లు ,
కార్న్ పౌడర్-1 టేబుల్ స్పూన్,
గోధుమపిండి- 3 టేబుల్ స్పూన్
గోధుమపిండి- 3 టేబుల్ స్పూన్లు, అల్లం - వెల్లుల్లి పేస్ట్-అర టీ స్పూన్ కారం - 1 టి స్పూన్, జీలకర్ర- అర టీస్పూన్, ఉల్లిపాయ ముక్కలు-టేబుల్ స్పూన్ పచ్చిమర్చి -1, కొత్తిమీర తురుము, కరివేపాకు-కొద్ది కొద్దిగా, ఉల్లికాడ ముక్కలు- కొద్దిగా, టొమాటో సాస్- 3 లేదా 4 టేబుల్ స్పూన్లు, చిల్లీసాస్- 2 టీ స్పూన్లు, సోయా సాస్- 1 టీ స్పూన్, నూనె - సరిపడా, ఉప్పు-తగినంత

**తయారీ విధానం :** ముందుగా ఒక బౌల్ తీసుకుని.. అందులో అరటికాయ గుజ్జు, మైదాపిండి, కార్న్‌పౌడర్, గోధుమపిండి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, జీకర్రం, కారం వేసి బాగా కలపాలి. మరీ పొడిగా ఉంటే కాస్త నీళ్లు కలపొచ్చు. ఆ మిశ్రమాన్ని చిన్నిచిన్న ఉండలుగా చేసుకుని నూనెలో దోరగా వేయించుకోవాలి. తర్వాత మరో కళాయి తీసుకుని అందులో 1 టేబుల్ స్పూన్ నూనె వేసుకుని.. ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించుకోవాలి. అందులో చిల్లీసాస్, టొమాటోసాస్, సోయాసాస్, కొత్తిమీర తురుము, కరివేపాకు వేసి కలపాలి. ముందుగా వేయించుకున్న మంచూరియాలను అందులో వేసి నిమిషం పాటు ఉంచాలి. తర్వాత ఒక బౌల్‌లోకి తీసుకుని ఉల్లికాడ ముక్కలతో గార్నిష్ చేసుకుని, సర్వ్ చేసుకోవాలి. ❑

# నొప్పులు తగ్గించే చుక్కకూర !



పప్పులో వేసినా, పచ్చడి చేసినా చుక్కకూర రుచి పుల్లపుల్లగా భలే నోరూరిస్తుంది. పోషకలు పుష్కలంగా దొరికే ఆకుకూర ఇది. మరి దీన్ని తింటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసుకుందాం...

నెలసరి సమయంలో జీర్ణక్రియ మందకొడిగా ఉంటుంది. ఇలాంటప్పుడు చుక్కకూర తినడం మంచిది. ఇందులో ఉండే పీచు అరుగుదల బాగుండేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం, గ్యాస్ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. నెలసరి నొప్పుల నుంచీ ఉపశమనం లభిస్తుంది.

- చుక్కకూరలో ఉండే విటమిన్ సి వ్యాధినిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. తెల్ల రక్తకణాలు వృద్ధి చెందుతాయి. అలానే ఇందులోని విటమిన్ ఏ దృష్టి లోపాలు రాకుండా చూస్తుంది. పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది.
- ఈ ఆకుకూరలో ఉండే ఫెవనాయిడ్లు కొన్ని రకాల క్యాన్సర్ కారకాలను నిరోధిస్తాయి. యాంటీ కాన్సిడెంట్లు శరీరంలోని కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. అంతేకాదు. కలెస్ట్రాల్‌ని తగ్గించి, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తపోటుని తగ్గిస్తాయి. ❑

# తగ్గాలంటే నిలబడాలి



గంటల తరబడి కూర్చోవడం వల్ల శరీరంలో కెలోరీలు పొగవుతాయి. కేవలం నిల్చవడం ద్వారానే వాటిని కరిగించేయొచ్చు. ఎక్కువసేపు నిల బడితే ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరుగుతుంది. దీంతో గ్లూకోజ్ రక్తంలోనే ఉండి, కణాల ను చేరదు. తద్వారా చెడుకొలె స్టరాల్ తగ్గడంతో పాటు బరువుఅదుపులో ఉంటుందట. ఇంకా.. ఎక్కువ సేపు నిలబడటం దీర్ఘకాలిక వ్యాధులను దరిచేరనీయదు. ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరిచి మెటబాలిజం సరిగా జరిగేలా ప్రోత్సహిస్తుంది. ఈ భంగిమ శరీరం ఎప్పుడూ అప్రమత్తంగా ఉండేలా చేస్తుందట. ఫలితంగా కెలోరీలు ఎక్కువగా ఖర్చువుతాయట. అంతేకాదు మధుమేహం, గుండెనొప్పి వంటివాటినీ దూరంగా ఉంచుతుందని చెబుతున్నారు. వీలున్నప్పుడల్లా నిల్చోండి మరి. ❑

# గులాబీతో అందం

ఇంట్లో ఉండి అందాన్ని మెరుగుపరుచుకోవడానికి సులువుగా ఉపయోగించుకునే వాటిలో గులాబీలా ఉంటాయి. వాటిని ఎలా వాడుకోవాలి? వాటితో ప్రయోజనాలు ఏంటో తెలుసుకుంది.

- రసాయనాలు వాడని గులాబీ రేకల్ని గుప్పెడు తీసుకోవాలి. వాటిని మెత్తగా నూరి, చెంచా పంచదార, కాస్త తేనె, చెంచా పాలపొడి కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని మృదువుగా రుద్దితే.. మృతకణాలు తొలగిపోయి చర్మం మృదువుగా మారుతుంది.
- కొన్ని రోజా పూలరేకలు, గుప్పెడు తులసి ఆకుల్ని ఓ పెద్ద చెంబు నీళ్లలో వేసి మరిగించాలి. ఈ నీటితో ముఖం తరచూ కడుక్కుంటే ముఖంపై మెటిమలు తగ్గుతాయి.
- నాలుగైదు గులాబీల పూల రేకలు, పావు కప్పు పెసర సిండి, చెంచా వట్టవేళ్లపొడి, చెంచా పాలు తీసుకుని ముఖానికి పూత వేయాలి. ❑

# పవిత్ర మాసం

మన హిందూ సంస్కృతికి మరోపేరు పరమ పవిత్రమైన మాసం. ఈ కార్తీక మాసం. ఇది మహిళల పండుగ, శివ భక్తులు భక్తి శ్రద్ధలతో ఈ మాసంలో శివనామస్మరణతో శివారాధన చేస్తారు. శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ మాసంలో పరమ శివుణ్ణి పూజించడం ఆచారం. తెలుగు వారి పండుగ లలో కార్తీక మాసం ఒకటి 'ఓమ్ నమః శివాయ' అన్న శివనామం తో ప్రతీ శివాలయం అధ్యాత్మికతతో, శివరాధనతోనూ నిండిపోతుంది. ఈ మాసంలోనే మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. శుభ కార్యములు ఏవైనా జరగాలంటే ఈ కార్తీక మాసం మనకు శ్రీకారం అని మహిళలు గ్రహించాలి. పెళ్లిళ్ల ఈ మాసంలోనే అధిక సంఖ్యలో జరుగుతాయి. అన్ని విధాలా మంచిదని కార్తీక శుభ ఫలములు చెబుతున్నాయి. శ్రీ మహాలక్ష్మి దేవిని పూజించిన యెడల ఈ మాసంలో మహిళలకు శుభదా యకం కాలగలదని పురాణాలు చెబుతున్నాయి. అందుకే తెలుగు వారింట ప్రతీ ఇంట్లో స్త్రీలు లక్ష్మి దేవిని భక్తి ప్రపత్తులతో ఆరాధిస్తారు. పూజిస్తారు. ఈ కార్తీక మాసం పవిత్రమైనది. ఈ పూజలు చేస్తే శ్రీలక్ష్మి నివాసం ఉంటుందని మహిళల విశ్వాసం. సకల శుభములు కలగాలంటే కార్తీక మాసంలో శ్రీ లక్ష్మిదేవిని పూజించాలి. మనకు ప్రతి నిత్యం అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించిన తల్లి శ్రీలక్ష్మి దేవి కరుణా కటాక్షములు పొందాలంటే నియమనిష్టలతో అమ్మ వారిని పూజించాలి. ఎక్కడ లక్ష్మిదేవి నివసిస్తుందో అక్కడ సకల సంపదలు సమకూరుతాయి. స్త్రీ సౌభాగ్య వికాసంఈ కార్తీక మాసం అని అందరూ గ్రహించాలి. పసుపు, కుంకుమ లతో ప్రతి నిత్యం కళకళలాడాలి తెలుగింటి వాకిళ్ల, మహిళలు అపర భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి కొంగు బంగారం శ్రీ లక్ష్మీదేవి కరుణా కటాక్షం అదే ఈ కార్తీక మాసం శుభసందేశం. స్కాందపురాణంలో పరమ శివున్ని ఈ మాసంలో పూజించాలని కార్తీక మాసం శివ నామ స్మరణంతో ముక్తి ప్రదంకావాలని పండితులు కోరుతు న్నారు. అధ్మాత్మిక చింతన పరంగా అనేక పండుగలు ఈ మాసం నుండే ప్రారంభం అవుతాయి. మంగళ గౌరీ వ్రతం. శ్రీ వరలక్ష్మి వ్రతం అనం తరం ఈ మాసం లోనే మిగతా పండుగ లు, నోములు చేస్తారు. మహిళలు భక్తి శ్రద్ధలతో చేసుకునే పండుగ మాసం ఈ కార్తీక మాసం అని చెప్పాలి. దీపం యొక్క పరమార్థం కార్తీక మాసంలోనే మనకు ప్రభోదపడు తుంది. కార్తీక దీపాలు నదిలో వదలడం ఈ మాసం ప్రత్యేకత పరమ శివునికి ప్రీతికరం కార్తీకం. ❑

ఆధ్యాత్మికం

# కళ్లు కళకళలాడాలంటే..



సరిపడినంత నిద్ర లేకపోవడం, థైరాయిడ్, ఉప్పు అధికంగా ఉన్న ఆహారపదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, మొదలైన కారణాల వల్ల కళ్ల చుట్టూ వాపు, కళ్ల కింద నల్లటి వలయాలు, కళ్లు అలసి పోయినట్లుగా కనిపించడం.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, ఈ సమస్యలకు చెక్ పెడుతూ సోగ కళ్లను సొంతం చేసుకోవాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..


**కీరాదోసతో కూల్‌గా..** ముందుగా కీరాదోసను పలుచని చక్రాల్లా కోసుకొని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. తర్వాత వాటిని బయటకు తీసి కళ్ల మీద పెట్టుకొని పది నిమిషాలు రిలాక్స్ అయితే చాలు. కల్ల చుట్టూ ఉన్న వాపు తగ్గి మొము కాంతులీనుతుంది. కీరాదోసకు బదులుగా యాపిల్‌ను కూడా ఉపయోగించవచ్చు. ఫ్రిజ్‌లో భద్రపరచిన యాపిల్ తీసుకొని పలుచని ముక్కల్లా కోసి నేరు కళ్ల మీద పెట్టుకుంటే సరి. అందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాల కారణంగా కళ్ల చుట్టూ ఉన్న వాపు ఇట్టే తగ్గిపోతుంది.



**రోజ్‌వాటర్‌తో...** రోజ్‌వాటర్‌లో ముంచిన దూదిని కళ్లపై పెట్టుకొని పలుచని వస్త్రంతో కప్పేయాలి. ఈ విధంగా 15 నుంచి 20 నిమిషాలు చేసిన తర్వాత కళ్లను చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఫలితంగా వాపు తగ్గి, అలసిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి.

**బేబీ ఆయిల్‌తో...** గోరువెచ్చని నీటిలో కొన్ని చుక్కట బేబీ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో ముంచిన దూది కళ్లపై ఉంచి 14 నుంచి 20 నిమిషాల పాటు అలా పడుకొని విశ్రాంతి తీసుకోవాలి. బేబీ ఆయిల్‌లో ఉండే విటమిన్ 'ఇ' వల్ల ఉబ్బిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి.

**చల్లని స్పూన్‌తో...** ఒక స్టీల్ స్పూన్ తీసుకొని ఫ్రిజ్‌లో పెట్టి కాసేపు ఉంచాలి. తర్వాత దాన్ని ఫ్రిజ్ నుంచి బయటకు తీసి చల్లని నీళ్లతో కడగాలి. ఇప్పుడు దానిని కళ్ల మీద పెట్టుకోవడం



లేదా స్పూన్‌ని ఉపయోగించి కళ్ల చుట్టూ మృదువుగా మర్దన చేసుకోవడం వల్ల కంటి చుట్టూ ఉన్న వాపు తగ్గి కళ్లు ప్రకాశవంతంగా మారతాయి. ❑

# తొక్కే అని తీసి పారేస్తున్నారా ..

సాధారణ పండ్లు.. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు తోడ్పడతాయి. మరి వాటి తొక్కలో.. అంటే అవీ ఉపయోగపడతా యంటారు నిపుణులు. అయితే వాటిని ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రంగా కడిగాకే తీసుకోవడం మేలు. మరి అవేంటో చూద్దాం.


- ఆపిల్‌ను తొక్కతో పాటు తీసుకోవడం వల్ల ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. దీని తొక్కలో ఫ్లేవనాడ్లు ఎక్కువగా ఉండి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. వ్యాధి నిరోధక శక్తినీ పెంచుతాయి.
- పీచు ఎక్కువగా ఉండే అరటిపండు తొక్కలు జీర్ణ ప్రక్రియ సాఫీగా జరిగేలా చేస్తాయి. ఇందులోని విటమిన్ ఎ కంటి చూపుని మెరుగుపరుస్తుంది. వీటిని నేరుగా తినలేని వారు ఎండబెట్టి పొడి చేసి పాలల్లో కలిపి తాగొచ్చు.
- నిమ్మ, నారింజ తొక్కల్లో పోషకాలు పుష్కలం. ముఖ్యంగా ఇవి బరువు తగ్గిస్తాయి. ఒంట్లోని హానికరక టాక్సిన్లను బయటకు పంపిస్తాయి. వీటిని ఎండబెట్టి పొడి చేసి కాస్త ఉప్పు చేర్చి పళ్ల తోముకుంటే నోరు శుభ్రం అవుతుంది మలబద్ధకం, గుండె సంబంధిత వ్యాధులను నివారించడంలో తోడ్పడుతుంది.
- యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు దానిమ్మ తొక్కల మెండుగా ఉంటాయి. ఇవి చర్మ సమస్యల పరిష్కారానికి ఔషధలా పనిచేస్తాయి. వీటిని ఏ రూపంలో తీసుకున్నా బ్యాక్టీరియా, ఇతర ఇన్‌ఫెక్షన్లను ఆరికడతాయి. గుండె జబ్బులు, గొంతునొప్పిని నివారిస్తాయి. ❑



# స్నానాల గది శుభ్రంగా..

ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం ఒకెత్తయితే స్నానాలగదిని కడగడం మరో ఎత్తు. అయితే, ఆ పనిని భారంగా భావించకుండా సులువుగా పూర్తి చేసేందుకు కొన్ని చిట్కాలున్నాయి.

- స్నానాల గదిలో చేరిన మురికి, సబ్బు, షాంపూ తాలూకు వ్యర్థాలు టైల్స్, గోడల్ని అంటుకున్న మరకల్ని త్వరగా వదిలించాలి. లేదంటే మరింత బలంగా మారతాయి. క్రమంగా టైల్స్ పసుపు రంగులోకి మారతాయి. రోజూ అందరి స్నానాలూ పూర్తయ్యాక వెనిగర్ కలిపిన గోరు వెచ్చని నీళ్లతో ఓ సారి రుద్ది కడిగేయండి పాకుడు పట్టదు.
- వారానికోసారైనా బాత్రూమ్‌ని శుభ్రం చేయడానికి ముందు బ్లీచింగ్ చల్లాలి. లోపల ఉండే తేమ వాతావరణానికి సూక్ష్మక్రిములు అక్కడ నివాసం ఏర్పరుచుకుంటాయి. వీటిని బ్లీచింగ్ తొలగిస్తుంది.
- స్నానాలగదిలో వాడిన రాతి పలకల్ని బట్టి ఆటిని శుభ్రం చేసే క్లీనర్లను ఎంచుకోవడం మంచిది అయితే, వీటిల్లో కఠిన రసాయనాలు లేకుండా చూసుకోవాలి. తెలుపు రాతి పలకల్ని శుభ్రపరచడానికి క్లోరిన్ బ్లీచ్ రంగు రాతి పలకలకు క్లోరిన్ లేని బ్లీచ్ ఉపయోగించాలి లేదంటే అవి పాడైపోయే ప్రమాదం ఉంది.
- టైల్స్ రంగు మారినా, మరకలు వదలకపోయినా వెనిగర్, వంట సోడా, లిక్విడ్ సోప్ కలిపిన మిశ్రమాన్ని చల్లి కాసేపు వదిలిఏయండి. ఆపై బ్రష్‌తో రుద్దేస్తే సరి. గోడలకు కాస్త చిక్కగా తయారు చేసుకున్న ఈ పేస్ట్‌ని రాసి మురికిని వదిలిం చేయొచ్చు. ఇలా చేస్తే సూక్ష్మ క్రిములనూ వెళ్లగొట్టొచ్చు. ❑



# రోజూ కప్ప స్ట్రాబెర్రీలు తీసుకుంటే..



స్ట్రాబెర్రీ అంటే ఇష్టంగా తినే వాళ్లకు ఇది గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. శాస్త్రవేత్తలు తాజాగా జరిపిన అధ్యయనంలో రోజూ స్ట్రాబెర్రీలు కనీసం ఎనిమిది తింటే డిప్రెషన్, డిమెన్షియా దరిదాపుల్లోకి కూడా రాదని చెబుతున్నారు. అందుకు సంబంధించిన పరిశోధనలను సిన్సినాటి యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేలు నిర్వహించారు. వారి పరిశోధనల్లో బయటపడ్డ ఆసక్తికర విషయాలెంటంటే... సిన్సినాటి యూనివర్సిటీ పరిశోధకుల బృందం సుమారు 50 నుంచి 65ఏళ్ల ఉన్న వ్యక్తుల సమూహాలను రెండు గ్రూప్‌లుగా విడగొట్టారు. ఒక గ్రూప్ మొత్తానికి స్ట్రాబెర్రీలు ఇవ్వగా, ఇంకో గ్రూప్‌కి సాధారణమైన రోజూవారి పళ్లను ఇచ్చారు. అయితే స్ట్రాబెరీలు క్రకమతప్పకుండా తీసుకున్న గ్రూప్‌లో మెరుగైన జ్ఞాపకశక్తి, మానసిక స్థితి ఉన్నట్లు గుర్తించారు. అలాగే నిస్పృహ లక్షణాలను అధిగమించినట్లు తెలిపారు. మిగతా సమూహంలో మానసిక స్థితి చాలా ఆధ్వాన్నంగా ఉండటమే గాక డిప్రెషన్ లక్షణాలు ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. మెరుగైన ఫలితాలు కనిపించిన సముహంలో కేవలం ఐదుగురు పురుషరులు, సుమారు 25 మంది దాక మహిళలు ఉన్నారని. వారిందరూ మెరుగైన మానసిక స్థితి, మంచి జ్ఞాపకశక్తిని కలిగి ఉన్నారని అన్నారు. 12 వారాల పాటు ఎనిమిది చొప్పున స్ట్రా బెర్రీలు ఇస్తేనే ఇంత మెరుగైన ఫలితం కనిపించిందంటే ఓ కప్పు స్ట్రాబెర్రీలు రోజూ తీసుకుంటే ఇంకెంతో ఫలితం ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఈ డిమెన్షియా అనేది వ్యాధజ కాదు. ఇది ఒక రకమైన మానసిక చిత్త వైకల్యం. సింపుల్‌గా చెప్పాలంటే మెమరీ నష్టం అనొచ్చు. మెదు గుర్తుంచుకోగలా సామర్థ్యాన్ని కోల్పోవడం. దీనివల్ల దైనందిన జీవితం గందరగోళంగా మారిపోతుంది. ఇది పార్కిన్‌సన్, లాంటిదే కాని దీనికి చికిత్స లేదు. జస్ట్ మందులతో నిర్వయించగలడం. ❑

# మొటిమలకు మందు



- టీ ట్రీ నూనె మొటి మలకు మంచి మం దు. ఇది చర్మంలో త్వరగా ఇంకి పోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమయాల్లో మృధువగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది.
- తలలో చుండ్రు కూడా మొటి మలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి.
- మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గొటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండి పోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

## దక్షిణాఫ్రికా గడ్డపై

# అండర్ 19 వరల్డ్ కప్

### జనవరి 14 నుండి ఫిబ్రవరి 15 వరకూ మ్యాచ్‌లు

### శ్రీలంక జట్టుపై సస్పెన్షన్‌ను ఎత్తివేయవద్దు

### అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది జరగాల్సిన అండర్-19 వరల్డ్ కప్ వేదికను దక్షిణాఫ్రికా గడ్డపై నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిర్ణయించింది. ఈ మ్యాచ్‌లో జనవరి 14 నుండి ఫిబ్రవరి 15 వరకూ జరుగనున్నాయి. అదే సమయంలో దక్షిణాఫ్రికా టీ-20 లీగ్ రెండో సీజన్ కూడా ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో క్రికెట్ కౌన్సిల్ శ్రీలంక క్రికెట్ బోర్డుకు షాక్ ఇస్తూ అండర్-19 వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను దక్షిణాఫ్రికాకు తరలిసిస్తున్నట్లు ప్రకటించింది. శ్రీలంక క్రికెట్ బోర్డులో అంతర్గత కుమ్ములాటల నేపథ్యంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు మంగళవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అహ్మదాబాద్‌లో సమావేశమైంది. 2024 అండర్-19 ప్రపంచ కప్ నిర్వహణ, దానికి సంబంధించిన ఏర్పాట్లపై ఈ సమావేశంలో చర్చించింది. ఓమన్, యునైటెడ్ ఎమిరేట్ అరబ్‌లో టోర్నీ జరపాలనే ప్రస్తావన వచ్చినప్పటికీ మంచి స్టేడియాలు, ఇతర సౌకర్యాలు ఉన్న దక్షిణాఫ్రికా వైపునకు అందరూ మొగ్గు చూపారు. కాగా శ్రీలంక క్రికెట్ బోర్డులో నెలకొన్న విబేధాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడవుతోంది. అంతేకాకుండా ఈ నెల 10న లంక క్రికెట్ బోర్డును రద్దు చేయడం సబబే అని మరోసారి తేల్చిచెప్పింది. శ్రీలంక క్రికెట్ బోర్డుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయవద్దని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సభ్యులందరూ ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇక శ్రీలంకలో క్రికెట్ సాధారణంగానే ఉంటుందని లంక క్రికెట్ బోర్డ్ మాజీ అధ్యక్షుడు షమ్మీ సిల్వా ఓ ప్రకటనలో తెలిపాడు. కాగా సొంతగడ్డపై జరిగిన ఆసియా కప్ 2023లో నిరాశపరచిన శ్రీలంక, ఇక వరల్డ్ కప్‌లోనూ తేలిపోయింది. హ్యాట్రిక్ ఓటములతో శ్రీలంక జట్టు పసికూనను తలపించింది. రెగ్యులర్ కెప్టెన్ దసున్ శనక గాయంతో టోర్నీ నుండి వైదొలిగాక, కుశాల్ మెండిస్ పగ్గాలు అందుకొని వరుసగా రెండు విజయాలు అందించాడు. కానీ మళ్లీ వరుస ఓటములతో సెమీస్ రేసులో శ్రీలంక వెనుకబడింది. పైగా భారత్ చేతిలో 302 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం లంక అభిమానుల ఆగ్రహానికి కారణమైంది. దాంతో ఆ దేశ క్రీడా మంత్రి లంక క్రికెట్ బోర్డును రద్దు చేశాడు. మంత్రి నిర్ణయాన్ని సవాల్ చేసిన షమ్మీ ఏకంగా బోర్డునే రద్దుచేయాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ను కోరాడు. ఈ నేపథ్యంలో క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో అండర్ వరల్డ్ కప్ 19 టోర్నీ వేదికను శ్రీలంక నుండి మార్చడమే కాకుండా, క్రికెట్ జట్టుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయవద్దని తీర్మానం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## వచ్చే నెల 2 నుండి ప్రొ కబడ్డీ మ్యాచ్‌లు

### మొత్తం 12 జట్ల మధ్య 132 మ్యాచ్‌లు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ప్రొ కబడ్డీ లీగ్ 10వ సీజన్ మరో రెండు వారాల్లో ప్రారంభం కానుంది. ఈ టోర్నీ డిసెంబరు 2 నుండి ప్రారంభం కానుంది. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్ గుజరాత్ జెయింట్స్, తెలుగు టైటాన్స్ మధ్య జరగనుంది. అహ్మదాబాద్‌లోని అరేనా బై ట్రాన్స్‌స్టాడియాలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్‌లో లీగ్ దశలో మొత్తం 12 జట్ల మధ్య 132 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రొ కబడ్డీ సీజన్ 10 డిసెంబరు 2 నుండి మొదలై 2024 ఫిబ్రవరి 21 వరకూ కొనసాగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ 12 నగరాల్లో జరుగుతాయి. అన్ని జట్లు ఒక్కో నగరంలో 6 రోజుల పాటు ఆరు మ్యాచ్‌లు ఆడనున్నాయి.

ఆ తర్వాత మరో నగరానికి షిఫ్ట్ అవుతాయి. కాగా సీజన్ ప్రారంభం 6 రోజులూ అహ్మదాబాద్‌లో మ్యాచ్ జట్లు తలపడతాయి. తదుపరి బెంగుళూరు, పూణే, చెన్నై, నోయిడా, ముంబై, జైపూర్, హైదరాబాద్, పాట్నా, ఢిల్లీ, కోల్‌కతా, పంచకులలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఇక ఈ సీజనుకు సంబంధించిన షెడ్యూల్ త్వరలో విడుదల కానుంది. అయితే ఈ సారి ఒక రోజులో రెండు మ్యాచ్‌లకు మించి జరగవు.

రెండు మ్యాచ్‌లు జరగాల్సిన రోజు మొదటి మ్యాచ్ రాత్రి 8 గంటలకు, రెండో మ్యాచ్ రాత్రి 9 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రతి ఆరు రోజుల తర్వాత ఒక రోజు విశ్రాంతి ఉంటుంది. అదే సమయంలో అన్ని జట్లు ఒక నగరం నుండి మరొక నగరానికి మారతాయి. కబడ్డీ ప్రేమికులు ప్రొ కబడ్డీ మ్యాచ్‌లను ఆయా నగరాల్లోని స్టేడియంలకు వెళ్లి వీక్షించడమే కాకుండా టీవీల్లో ప్రత్యక్షంగా ప్రసారమయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## పాక్ బౌలింగ్ కోచ్‌లుగా ఉమర్, అజ్మల్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో బాబర్ అజాం సేన దారుణ వైఫల్యంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చర్యలు చేపట్టింది. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తప్పుకోడం, మరో ఏడు నెలల్లోటీ 20 వరల్డ్ కప్ ఉన్నందున అతడి స్థానంలో తమ దేశానికే చెందిన ఉమర్ గుల్, సయీద్ అజ్మల్‌ను కోచ్‌లుగా నియమించింది. ఈ మేరకు మంగళవారం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బౌలింగ్ కోచ్‌ల నియామక వివరాలను ఒక ప్రకటనలో తెలిపింది.

గుల్ ఫాస్ట్ బౌలింగ్ యూనిట్‌కు, అజ్మల్ స్పిన్ యూనిట్‌కు కోచింగ్ ఇవ్వనున్నాడు. పాకిస్థాన్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనతో వీళ్లకు తొలి పరీక్ష ఎదురవ్వనుంది. డిసెంబరు తొలి వారంలో షాన్ మసూద్ సారథ్యంలోని పాక్ బృందం ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. ఈ టూర్ కోసం 18 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. అక్కడ ఒక వామప్ మ్యాచ్‌తో కలిపి పాక్ మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. కాగా ఉమర్ గుల్ గతంలో కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది.

అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్, ఆ తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్ సిరీస్‌కు గుల్ కోచ్‌గా ఉన్నాడు. గుల్ తన 13 ఏండ్ల కెరీర్‌లో మూడు ఫార్మాట్లలో 427 వికెట్లు పడగొట్టాడు. మాజీ వరల్డ్ నంబర్ బౌలర్ అయిన అజ్మల్ పాక్ తరపున 35 టెస్టులు, 113 వన్డేలు, 64 టీ20లు ఆడాడు. మొత్తంగా 447 వికెట్లు తీశాడు. అజ్మల్ కూడా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టుకు కోచ్‌గా సేవలందించాడు.

## చైనా మాస్టర్స్ 16వ ఎడిషన్ ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** చైనా మాస్టర్స్ 16వ ఎడిషన్ పోటీలు మొదలయ్యాయి. జపాన్ ఓపెన్ సూపర్ 500 రెండో రౌండ్‌లో ఓడిన ప్రణయ్ మంగళవారం ప్రారంభమైన ఈ చైనా మాస్టర్స్ ఈవెంట్‌లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

వచ్చే 2024 ఏప్రిల్ 28 నాటికి టాప్ 16లో చోటు సంపాదించి ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలని పోరాడుతున్న లక్ష్యసేన్, కిదాంబి శ్రీకాంత్‌లు కూడా బరిలోకి దిగుతున్నారు. ఇక ఈ టోర్నమెంట్‌లో వివిధ దేశాలకు చెందిన మొత్తం 64 మంది సింగిల్స్ ప్లేయర్లు తో పాటు, 96 డబుల్స్ జట్లు పోటీ పడుతున్నాయి. భారతదేశం నుండి 5 గురు సింగిల్స్ ప్లేయర్లు, 2 డబుల్ జట్లు ఎంపికయ్యాయి. భారత్ తరపున సింగిల్స్ షట్లర్లలో ఆకర్షి కశ్యప్, లక్ష్య సేన్, కిదాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్, ప్రియాంషు రజావత్ ఉన్నారు.

అయితే మహిళ సింగిల్స్‌లో భారత్ నుండి చైనా మాస్టర్స్‌లో పోటీపడుతున్న ఏకైక భారతీయురాలు ఆకర్షి కశ్యప్ కావడం విశేషం. అదేవిధంగా మెన్స్ డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి, అలాగే మహిళల డబుల్స్‌లో రుతపమ, శ్వేతపర్ణ పాండస్‌లు భారత్ డబుల్స్ జోడీలుగా ఆడనున్నారు.

## టి20 భారత్ జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్

### ఆస్ట్రేలియా జట్టు సారథిగా మాథ్యూ వేడ్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** భారత్, ఆస్ట్రేలియా మధ్య ఈ నెల 23 నుండి ఐదు రోజుల పాటు జరుగనున్న నాల్గవ టీ20 స్క్వాడ్ 2023 ఇంటర్నేషనల్ సిరీస్ జరగనుంది. దీనికి సంబంధించి భారత్ జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్‌ను నియమిస్తూ బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) నిర్ణయించింది. అలాగే రుతురాజ్ గైక్వాడ్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. అంతేకాకుండా ఇటీవల వరల్డ్ కప్ స్క్వాడ్ నుండి సూర్యకుమార్‌తో పాటు, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాన్ కిషన్‌ను తీసుకుంది. వరల్డ్ కప్ ట్రోర్నీలో ఆడిన శ్రేయస్ అయ్యర్‌కు మూడు మ్యాచ్‌ల వరకూ విశ్రాంతినిచ్చింది. డిసెంబరు 3వ తేదీన రాయ్‌పుర్‌లో జరిగే మ్యాచల్‌లో వైస్ కెప్టెన్‌గా అయ్యర్ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ సిరీస్ మ్యాచ్‌ల్లో భారత్ ఆటగాళ్ల జుట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్, యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేష్ శర్మ (డబ్ల్యుకె), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శివమ్ దూబే, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, అవేష్ ఖాన్, ముఖేష్ కుమార్ ఉన్నట్లు భారత్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. అలాగే టీ 20 సిరీస్‌లో పాల్గొనే ఆసిస్ జట్టును కూడా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో 15 మందిని ఎంపిక చేసింది. కెప్టెన్‌గా కీపర్ మాథ్యూ వేడ్‌ను నియమించగా, జట్టులో డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మ్యాక్స్‌వెల్, స్టోయినిస్, జంపాలు ఉన్నారు. వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు, మిచెల్ మార్ష్, కెమెరూన్ గ్రీన్, హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్‌కు బోర్డు విశ్రాంతినిచ్చింది. మొత్తంగా ఆస్ట్రేలియా జట్టులో మాథ్యూ వేడ్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినీస్, జాష్ ఇంగ్లీస్, జాసన్ బెరన్‌డార్ఫ్, టిమ్ డేవిడ్, సిన్ అబాట్, తన్వీర్ సంఘా, స్పెన్సర్ జాన్సన్, నాథన్ ఎల్లీస్ ఉన్నారు.





## భారత్ క్రికెటర్ సిరాజ్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి ఓదార్పు


### గెలుపు ఓటములు సహజమన్న నిర్మలా సీతారామన్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ టైటిల్‌ను దక్కించుకోలేకపోయిన భారత్ జట్టు ఆటగాళ్ల తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ముఖ్యంగా హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్ భారత్ ఓటమిని తట్టుకోలేక మ్యాచ్ జరిగిన అహ్మదాబాద్ గ్రౌండ్‌లోనే చిన్న పిల్లాడిలా ఏడ్చాడు. కప్ చేజార్చుకున్న అనంతరం భారత్ జట్టు స్టార్ క్రికెటర్లు తమ ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో సిరాజ్ హైదరాబాద్ చేరుకునే సమయంలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలిశారు. ఈ సందర్భంగా సిరాజ్‌కు ధైర్యాన్ని చెప్పే ప్రయత్నం చేశారు. మ్యాచ్‌ల్లో గెలుపు ఓటములు సహజమని ఓదార్చారు. టోర్నీలో అద్భుతమైన ప్రదర్శన కనపబరిచిన భారత్ జట్టును సీతారామన్ అభినందించారు. కాగా ప్రపంచ కప్ 2023 ఎడిషన్‌లో భారత్‌కు ప్రారంభ ఫాస్ట్ బౌలర్లలో సిరాజ్ ఒకడు. వరల్డ్ క్రికెట్ టోర్నీలో సిరాజ్ ఆడిన 11 మ్యాచ్‌లలో 33.50 సగటుతో 14 వికెట్లు పడగొట్టాడు. శ్రీలంకపై 16 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి వరల్డ్ కప్‌లో తన అత్యుత్త బౌలింగ్ గణాంకాలు నమోదు చేశాడు. జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ షమీలతో కలిసి సమర్థవంతంగా ప్రత్యర్థి జట్లను ఎదుర్కొన్నాడు. మ్యాచ్ రోజున పరాజయం చెందిన వెంటనే అక్కడే ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం డ్రెసింగ్ రూమ్‌కు వెళ్లి ఆటగాళ్లకు ధైర్యం చెప్పారు.

## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలు సూచీలకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 275.62 పాయింట్లు పెరిగి 65,930.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89.40 పాయింట్లు పెరిగి 19,783.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.35 వద్ద నిలిచింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, మారుతి సుజుకి, ఎల్అండ్‌టి, ఎస్‌బిఐ, టిసిఎస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డిసిఎక్స్ సిస్టమ్స్ షేరు ఇంట్రాడేలో 14 శాతానికి పైగా పెరిగి రూ.364.40 వద్ద సరికొత్త గరిష్టానికి చేరింది. చివరికి 12.48 శాతం పెరిగి రూ.361.35 వద్ద నిలిచింది. రూ.500 కోట్ల సమీకరణకు ఇటీవల కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. అప్పటి నుంచి స్టాక్ ర్యాలీ అవుతూ వస్తోంది. గత వారం రోజుల్లో కంపెనీ షేరు 27 శాతం పెరిగింది. టైటాన్ కంపెనీ షేరు మంగళవారం సరికొత్త గరిష్టానికి చేరింది. మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ కేపిటలైజేషన్‌ను అందుకున్న రెండో టాటా గ్రూప్ కంపెనీగా నిలిచింది. చివరికి ఈ షేరు 1.27 శాతం పెరిగి రూ.3,380 వద్ద ముగిసింది.



## రూపీ చెల్లింపులపై రష్యా కీలక వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ, నవంబరు 21:** అంతర్జాతీయ విపణిలో డాలర్‌కు ప్రత్యామ్నాయంగా భారత్ రూపాయిని నిలపాలని మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా వివిధ దేశాలతో లోకల్ కరెన్సీ ద్వారా బిజినెస్ చేసేందుకు చకచకా పావులు కదుపుతోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం చైనాతో ఏర్పడిన ప్రతిష్టంభన దీనికి మరింత ఆజ్యం పోశాయి. భారత్‌తో ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నట్లు రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. అయితే చెల్లింపు సమస్యలు వాణిజ్యానికి ఆటంకం కలిగిస్తున్నాయన్నారు. ఈ ఇబ్బందిని అధిగమించేందుకు బ్యాంకులు మరియు ఎగుమతి దారుల నుంచి అదనపు ప్రయత్నాలు అవసరమని భావిస్తున్నట్లు చెప్పారు. వోస్ట్రో ట్రేడ్ సెటిల్‌మెంట్ మెకానిజం సరిగా పనిచేయలేదని పేర్కొన్నారు. ఎంసిసిఐ నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్ సందర్భంగా ఓ ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానం ఇచ్చారు. పేమెంట్స్ విధానాల్లో ఇబ్బందుల పరిష్కారానికి ఫైన్-ట్యూనింగ్ అవసరమని అంగీకరించారు. బ్యాంకులు కూడా ఇందుకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, చెల్లింపు విధానం క్రమబద్ధీకరించబడిన తర్వాత వాణిజ్య వృద్ధి ఊహించిన మేర ఆశాజనకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఎస్‌ఎంఇ రంగంలో మరింత సహకారం కోసం చూస్తున్నట్లు చెప్పారు. ఇంధనం, రక్షణ, అంతరిక్షం. లాజిస్టిక్స్, విద్య, రైల్వేలు, మరియు ఆతిథ్య రంగాలపై ఆసక్తిని కనబరిచారు. 2023లో ద్వైపాక్షిక వాణిజ్యం 49బిలియన్‌డాలర్లకు చేరగా, ఇండియాకు రష్యా నాలుగవ అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది.




## అనిల్ అంబానీ వ్యాపారాలతో ఎల్ఐసి, ఇపిఎఫ్ఒకు భారీ నష్టం

**ముంబై, నవంబరు 21:** అంబానీ సోదరుల్లో ఒకరైన అనిల్ వ్యాపారాలు ఒకదాని తర్వాత మరొకటి దివాలా తీసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆయనకు సంబంధించిన మరొక కంపెనీ చేతులు మారుతోంది. దివాలా పరిష్కార ప్రక్రియ కింద ఇది జరిగింది. అనిల్ అంబానీకి చెందిన ఫైనాన్స్ కంపెనీ రిలయన్స్ కేపిటల్. దీనిని హిందుజా గ్రూప్ దివాలా ప్రక్రియలో బిడ్డింగ్ ద్వారా దక్కించుకుంది. దీనికి తాజాగా రిజర్వ్ బ్యాంకు నుంచి అవసరమైన అనుమతి కూడా లభించిన విషయం విదితమే. ఈక్రమంలో రిలయన్స్ కేపిటల్ బోర్డులో హిందుజా గ్రూప్‌కు చెందిన ఐదుగురు ప్రతినిధులను డైరెక్టర్లుగా చేర్చే ప్రణాళికను సెంట్రల్ బ్యాంకు ఆమోదించింది. ఏప్రిల్‌లో జరిగిన రెండో రౌండ వేలంలో రిలయన్స్ కేపిటల్‌ను కొనుగోలు చేసేందుకు హిందుజా గ్రూప్ అత్యధికంగా రూ.9,650 కోట్లకు బిడ్ దాఖలు చేసి విజయవంతమైంది. ఈ లెక్కన దాదాపు రుణదాతలు రూ.10వేల కోట్ల వరకు తిరిగి పొందేందుకు వీలు ఉంటుందని తెలుస్తోంది. అయితే కంపెనీకి గతంలో రుణాలు ఇచ్చిన బ్యాంకులు మిగిలిన మొత్తాన్ని నష్టపోవాల్సిందే. ఈ జాబితాలో దేశీయ అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసితో పాటు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఇపిఎఫ్ఒ కూడా ఉన్నాయి. వాస్తవాలను పరిశీలిస్తే, రిలయన్స్ కేపిటల్‌కు రుణాలు అందించిన బ్యాంకులు, ఇతర రుణదాతలు వారు ఇచ్చిన మొత్తం సొమ్ములో కేవలం 43శాతం మాత్రమే తిరిగి పొందే అవకాశం ఉందని వెల్లడైంది. ప్రస్తుతం కంపెనీ వద్ద కేవలం రూ.400 కోట్ల నగదు నిల్వలు మాత్రమే ఉన్నాయి. సెప్టెంబరు 2021లో రిలయన్స్ కేపిటల్ తన వాటాదారులకు కంపెనీకి రూ.40 వేల కోట్ల కంటే ఎక్కువ రుణాన్ని కలిగి ఉన్నట్లు వెల్లడించింది. రూ.23,666 కోట్ల ఆర్థిక రుణదాతల క్లెయిమ్‌లను అడ్మినిస్ట్రేటర్ ధృవీకరించారు. ఈ క్రమంలో ఎల్ఐసి అప్పు రూ.3,400 కోట్లు, ఇపిఎఫ్ఒ అప్పు రూ.2,500 కోట్లుగా ఉన్నాయి. వీటిలో ఎల్ఐసికి రూ.1,460 కోట్లు, ఇపిఎఫ్ఒకు రూ.1,075 కోట్లు తిరిగి రావొచ్చని అంచనా.



## పిఎస్‌యు బ్యాంకులకు ఆర్థిక శాఖ అలెర్ట్

**వాషింగ్టన్, నవంబరు 21:** అమెరికా, చైనా వంటి అగ్రదేశాల బ్యాంకింగ్ రంగం అతలాకుతలం అయిన వేళ, భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ మెరుగ్గా రాణించింది. అయితే అడపాదడపా సంభవించే కొన్ని అనూహ్య పరిణామాలు, బ్యాంకుల పట్ల సామాన్యులకు ఉన్న నమ్మకం పోయేలా చేస్తున్నాయి. ఇటువంటి సంఘటనే ఒకటి ఇటీవల యూకో బ్యాంకు ద్వారా అనుభవం అయింది. కోల్‌కతా బేస్డ్ యూకో బ్యాంకులో ఇటీవల ఓ భారీ పొరపాటు దొర్లింది. దాదాపు 820 కోట్ల విలువైన తప్పిదమిది. ఐఎంపిఎస్ ద్వారా అనేక మంది ఖాతాదారుల అకౌంట్లకు అనుకోకుండా నగదు జమైంది. వెంటనే స్పందించిన బ్యాంకు యాజమాన్యం ఎఫ్ఐఆర్ దాఖలు చేసి రాష్ట్ర పోలీసులను అప్రమత్తం చేసింది. దీనితో పాటు సిబిఐ దర్యాప్తును కూడా కోరింది. తప్పుగా జమ అయిన మొత్తంలో దాదాపు 649 కోట్లను బ్యాంకు విజయవంతంగా తిరిగి తెచ్చుకోగలిగింది. మిగిలిన 171 కోట్లను రికవరీ చేయాల్సి ఉంది. దీంతో ఐఎంపిఎస్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసేందుకు చర్యలు చేపట్టింది. అయితే నెఫ్ట్ సహా ఇతర లావాదేవీలు సాధారణంగానే పనిచేస్తున్నట్లు ప్రకటించింది. ఇది మానవ తప్పిదం లేదా సైబర్ దాడి వల్ల జరిగి ఉండవచ్చని అందరూ భావిస్తున్నారు.



## ఆమ్‌వే ఇండియాపై ఇడి దాడులు

**ముంబై, నవంబరు 21:** దేశంలో డైరెక్ట్ సెల్లింగ్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది ఆమ్‌వే ఇండియా సంస్థ. అయితే ఈ కంపెనీ ప్రస్తుతం చట్టపరమైన సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ఆమ్‌వేపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు తీసుకుంది. ఏకంగా రూ.4,050 కోట్ల మనీలాండరింగ్ కేసులో కంపెనీపై హైదరాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో ఫిర్యాదు దాఖలైంది. కంపెనీ డైరెక్టర్లపై నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ప్రస్తుతం ఇడి దర్యాప్తును వేగవంతం చేసింది. ఆమ్‌వే ఇండియా మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ను అక్రమంగా ప్రచారం చేసిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపిస్తోంది. ఇదొక పిరమిడ్ స్కీమ్ అని విచారణలో తేలింది. దీనిలో ఉన్నత శ్రేణిలో ఉన్నవారు ఎంతో లబ్ధి పొందుతున్నారని ఇడి గుర్తించింది. వివిధ వస్తువుల విక్రయాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, దీని కోసం అధిక కమిషన్లను ఎరగా చూపుతున్నారని చాలా ఫిర్యాదులు వచ్చాయి. సభ్యులు పెరిగే కొద్ది పొందే కమిషన్ పెరుగుతుంది. ఈ స్కీమ్ ద్వాఆర ఆమ్‌వే అక్రమంగా రూ.4,050.21 కోట్లు ఆర్జించినట్లు విచారణలో తేలింది. పైగా స్కీమ్ ద్వారా వచ్చిన మొత్తంలో సగానికిపైగా అంటే రూ.2,859 కోట్లను విదేశాల్లో ఉన్న ఇన్వెస్టర్లకు పంచిపెట్టినట్లు ఇడి గుర్తించింది. దీంతో కంపెనీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రాడార్ పరిధిలోకి వచ్చింది. దీంతో కంపెనీకి చెందిన రూ.757.77 కోట్ల ఆస్తులను ఇడి అటాచ్ చేసింది. దీనిపై స్పందించిన కంపెనీ కేసు 2011లోనిదని, దర్యాప్తు అధికారులకు తాము పూర్తిగా సహకరిస్తున్నట్లు పేర్కొంది. దాదాపు 25యేళ్ల కిందట భారతదేశంలో కంపెనీ తన వ్యాపారాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 2,500 మంది ఉద్యోగులు, 5.5 లక్షల మందికిపైగా పంపిణీదారులను కలిగి ఉంది.



## బైజూస్‌కు ఇడి నోటీసులు!

**ముంబై, నవంబరు 21:** ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. విదేశీ మారక నిబంధనలు ఉల్లంఘించి రూ.9000 కోట్లు విదేశాలకు తరలించినట్లు నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ వార్తలను బైజూస్ ఖండించింది. మీడియాలో వస్తున్న కథనాలను తోసిపుచ్చుతున్నట్లు ఆ సంస్థ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఫెమా నిబంధనలు ఉల్లంఘనపై ఇడి నుంచి తమకు ఎలాంటి సమాచారం రాలేదని తెలిపారు. ఒక కథనం ప్రకారం, 2011 నుంచి 2023 మధ్య విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రూపంలో రూ.28వేల కోట్లు బైజూస్ అందుకున్నట్లు ఇడి వర్గాలు తెలిపినట్లు పేర్కొంది. ఇదే కాలంలో విదేశీ పెట్టుబడులు రపంలో ఇతర దేశాలకు రూ.9,.754 కోట్లను బైజూస్ తరలించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఫెమా నిబంధనల ఉల్లంఘన కింద ఈ యేడాది ఏప్రిల్‌లో బెంగళూరులోని బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్, బైజూస్ మాతృ సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన మూడు ప్రదేశాల్లో సోదాలు జరిగాయి. దీంతో రవీంద్రన్‌కు, థింక్ అండ్ లెర్న్‌కు ఇడి నోటీసులు జారీ కావడం విశేషం. థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్‌ను రవీంద్రన్, ఆయన భార్య దివ్య గోకుల్‌నాథ్ 2011లో ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి శిక్షణ ఇచ్చేందుకు ఆన్‌లైన్ లెర్నింగ్ ప్రోగ్రాములను అందించేవారు. 2015లో బైజూస్ లెర్నింగ్ యాప్‌ను ప్రారంభించారు. 2018 నాటికే 1.5 కోట్ల యూజర్లను సంపాదించుకున్న ఈ యాప్, కొవిడ్ సమయంలో మరింత పాపులర్ అయింది. డిజిటల్ ఆన్‌లైన్ క్లాసులకు అడ్డాగా మారింది. అయితే కొవిడ్ తగ్గుముఖం పట్టిన అనంతరం ఆన్‌లైన్ విద్యకు డిమాండ్ తగ్గడం, భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపు, ఆర్థిక కష్టాలు, కోర్టు కేసులు వంటి ఒడుదుడుకులను బైజూస్ ఎదుర్కొంటోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.